జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 22 ఫిబ్రవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 348 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

ఫాల్గుణ మాసం, తిథి: శుక్ల పక్ష పంచమి - ఫిబ్రవరి 21 సా. 01:01 నుండి ఫిబ్రవరి 22 ఉ. 11:10, శుక్ల పక్ష షష్టి - ఫిబ్రవరి 22 ఉ. 11:10 నుండి ఫిబ్రవరి 23 ఉ. 09:09

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com

## ఆరు రాష్ట్రాల్లో పూర్తయిన సర్ ప్రక్రియ

**గుజరాత్‌లో 68 లక్షల 12 వేల 711 ఓట్ల తొలగింపు**
**వివరాలు వెల్లడించిన కేంద్ర ఎన్నికల సంఘం**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి21(ప్రజాజ్యోతి): ఆరు రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర

మిగతా1 2లో..

## రియల్ ప్రాజెక్టు ప్రకటనల్లో రెరా రిజిస్ట్రేన్ తప్పనిసరి

**నిబంధనలు ఉల్లంఘించిన అమేయ, వర్టెక్స్, గోద్రేజ్ ప్రాజెక్టులు**
**ఆయా సంస్థలకు షోకాజ్ నోటీసులు జారీ**

హైదరాబాద్,ఫిబ్రవరి21(ప్రజాజ్యోతి): ఇల్లు/ప్లాట్/యూనిట్ అమ్మకాలపై తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ రిజిస్ట్రేషన్

మిగతా 2లో..

## అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు

- సుంకాలు వెంటనే అమల్లోకి..
- సుప్రీం తీర్పు తర్వాత ట్రంప్ ప్రకటన
- సుప్రీం తీర్పుపై ట్రంప్ తీవ్ర నిరాశ
- వాణిజ్య దిగ్బంధం విధిస్తానని హెచ్చరిక



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి): ప్రపంచ దేశాలపై అమెరికా విధించిన సుంకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత అధ్యక్షుడు ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సుంకాలు వెంటనే అమల్లోకి వస్తాయని ప్రకటించారు. ఈ సుంకాలు వెంటనే అమల్లోకి వచ్చేలా ఒక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అయితే ఈ సుంకాలు ఫిబ్రవరి 24 నుంచి అమల్లోకి వస్తాయని

మిగతా 12లో..

## 1,100 ఫైల్స్ దగ్ధం ..

**డేటా రికవరీ చేయడం కష్టం**
**కేసుల దర్యాప్తులో ఎఫ్ఎస్ఎల్ ఎంతో ముఖ్యం**
**నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్ ఘటనపై ప్రత్యేక బృందం**

ములుగు, ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి): నాంపల్లి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో ఇటీవల జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ ఘటనలో మొత్తం 1,100 ఫైల్స్ దగ్ధం అయినట్లు నాగ్‌పూర్ నుంచి వచ్చిన స్పెషల్ టీం గుర్తించింది. ఈ దగ్ధమైన ఫైల్స్‌లోని డేటా రికవరీ కోసం ఆ బృందం ఎంతో తీవ్రంగా ప్రయత్నించింది.

మిగతా 12లో..





"నేను పీసీసీ అధ్యక్షుడిని అయ్యే నాటికి పార్టీ పరిస్థితి క్లిష్టంగా ఉండేది. పార్టీలోనూ కొందరి నుంచి వ్యతిరేకత ఎదుర్కొన్నాను. నేతలందరినీ కలిసి నా ఆలోచనలు చెప్పి అందరినీ ఒప్పించాను. అందరం కృషి చేయడంతో పార్టీ ఓటింగ్ 2.5 శాతం నుంచి 40 శాతానికి చేరింది. డీసీసీ అధ్యక్షులుగా బాగా పని చేసిన వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చాం. పార్టీ కోసం కృషి చేసిన మరో 60 మందికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చాం. ఎమ్మెల్యే టికెట్లు పొందలేని వారికి ఎమ్మెల్సీలు ఇచ్చాం. పార్టీలో అందరి పని తీరు మీద నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది. మెరిట్ ఉన్న వారికి పార్టీలో కచ్చితంగా న్యాయం జరుగుతుంది." - రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

# మెరిట్ ఉన్నవారికే పార్టీలో గుర్తింపు

- పైరవీల కోసం తిరిగితే చులకన అవుతారు
- పార్టీని కనుమరుగు చేయాలనే కుట్ర
- అవకాశాలను అందిపుచ్చుకుని సాగాలి
- డీసీసీ అధ్యక్ష పదవి ఎదిగేందుకు తొలిమెట్టు
- కాంగ్రెస్‌లో కష్టపడితేనే పదవులు వరిస్తాయి
- ఎవ్వరికైనా మెరిట్ లిస్ట్ ప్రకారమే అవకాశం
- భిన్నాభిప్రాయాలు పార్టీ కార్యకర్తల స్థయిర్యాన్ని దెబ్బతీస్తాయి
- డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

వికారాబాద్,ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి): భారతదేశ ఆత్మ గ్రామాల్లోనే ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. గాంధీ సిద్ధాంతాలను విశ్వసించే పార్టీ కాంగ్రెస్ అని ఆయన గుర్తుచేశారు. రిజర్వేషన్లను రద్దు చేయాలనే కుట్ర జరుగుతోందని విమర్శించారు.రెండు తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం వికారాబాద్ జిల్లా అనంతగిరిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఈ శిక్షణ డీసీసీ అధ్యక్షులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. వారి అవకాశాలను మెరుగు పరుచుకునేందుకు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పార్టీ విధానాలు, ప్రజల సమస్యలపై చర్చించేందుకు ఈ తరగతులు సహాయపడతాయని సీఎం అన్నారు. గాంధీజీపై లాఠీలు ఎత్తడానికి బ్రిటిషర్లు బయపడ్డారని, దేశభక్తులమని అనుకునే కొందరు తూటాలతో గాంధీని చంపారని విమర్శించారు. పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయని, గాంధీ ఆలోచనలపై కూడా భిన్నాభిప్రాయాలు చెప్పినవారు ఉన్నారని తెలిపారు. 'భిన్నాభిప్రాయాలు చెప్పిన వారిని తరిమేస్తే మనకే నష్టం.. అందరూ కలిసి పనిచేస్తే అనుకున్నది సాధించవచ్చు' అని రేవంత్ అన్నారు. పార్టీలో ఏ లిస్టులకు చోటు లేదు.. కేవలం మెరిట్ లిస్టు ప్రకారమే అవకాశాలు వస్తాయి. డీసీసీ పదవి ఎంతో విలువైనది.. వచ్చిన అవకాశం దుర్వినియోగం చేసుకోవద్దు. డీసీసీ నుంచి పీసీసీ కావొచ్చు. ఎమ్మెల్యే కావొచ్చు.. ఎంపీ కావొచ్చు.. సీఎం కావొచ్చని రేవంత్ రెడ్డి అన్నారు.రెండున్నర శాతం ఓట్ల నుంచి 40 శాతం వరకు కాంగ్రెస్ పార్టీని తీసుకొచ్చామన్నారు. డిజిటల్ మెంబర్‌షిప్‌పై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్‌లో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే స్వేచ్ఛ ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

మిగతా 2లో..

## దిల్లీ ఉగ్రకుట్రకు లష్కరే ప్లాన్

**ఆలయాలే లక్ష్యంగా దాడికి స్కెచ్**
**నిఘా వర్గాల హెచ్చరికలు జారీ**
**ఇతర నగరాల్లోనూ పేలుళ్లకు కుట్ర**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి): దేశ రాజధాని దిల్లీలో మరోసారి పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ లష్కరే తయిబా(రామ) కుట్ర పన్నింది. ఈ మేరకు నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీంతో దిల్లీ పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. దిల్లీలోని ఎర్రకోట, చాందినీ చౌక్ ప్రాంతాల్లోని

మిగతా 2లో..

## నెలాఖరు వరకు తెలంగాణలో పత్తి కొనుగోళ్లు

- ప్రభుత్వం విజ్ఞప్తితో సీసీఐ నిర్ణయం
- కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిలు వెంటనే స్పందించారు
- పత్తి కొనుగోళ్లు ఈ నెలాఖరు వరకు కొనసాగుతాయి
- పత్తి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

12 లో

## గ్రామీణ ప్రాంతాల్లో గడచిన 12 ఏండ్లల్లో ఒక్క ఇల్లు కూడా లేదు

**కనీసం ఈ ఏడాదిలోనైనా 3 లక్షల ఇండ్లు మంజూరు చేయండి**
**పేదల సొంతింటి కల నెరవేర్చడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సంకల్పం**
**కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు మంత్రి పొంగులేటి విజ్ఞప్తి**



హైదరాబాద్,ఫిబ్రవరి21(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రాంత ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా 2014-23 వరకు దాదాపు పది సంవత్సరాలలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో పేదల ఇండ్ల నిర్మాణం జరగలేదు. దీంతో ఇండ్ల నిర్మాణానికి ప్రజల నుంచి భారీ ఎత్తున డిమాండ్ ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన ఇండ్లను మంజూరు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పేదల సంక్షేమాన్ని విస్మరించిన ఆనాటి ప్రభుత్వం పది సంవత్సరాలల్లో కేంద్రం నుండి ఒక ఇల్లు కూడా తీసుకోలేదు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు గ్రామీణ ప్రాంతాలకు ఇండ్లు మంజూరు చేయాలని

మిగతా 2లో..

## విద్యార్థులకు పోలీస్ శాఖ ఇంటర్న్‌షిప్

హైదరాబాద్, ఫిబ్రవరి21(ప్రజాజ్యోతి): హైదరాబాద్ సిటీ పోలీసులు వినూత్న నిర్ణయం తీసుకున్నారు. డేటా అనాలసిస్, రీసెర్చ్ ప్రాజెక్టులు, ఆధునిక పోలీసింగ్‌లో విద్యార్థులను భాగస్వాములను చేయాలన్న లక్ష్యంతో.. 25 ఏళ్లలోపు డిగ్రీ, పీజీ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం నిర్వహించనున్నారు. ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన వారికి అధికారిక

మిగతా 2లో..

## కామారెడ్డి ఎమ్మెల్యే ఆఫీస్ ముట్టడి

**కాంగ్రెస్ కార్యకర్తల దాడితో ఉద్రిక్తత**

**పరస్పరం దాడి చేసుకున్న బిజెపి, కాంగ్రెస్ కార్యకర్తలు**
**పోలీసులు రంగంలోకి దిగడంతో అదుపులోకి పరిస్థితి**



కామారెడ్డి,ఫిబ్రవరి21(ప్రజాజ్యోతి): కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి క్యాంప్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు గీరెడ్డి మహేందర్‌రెడ్డి ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి వచ్చారు. ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. దీంతో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో మహేందర్‌రెడ్డి కారును భాజపా కార్యకర్తలు ధ్వంసం చేశారు. అడ్డుకునే ప్రయత్నం చేసిన పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో

మిగతా 2లో..

## అవినీతి నిరూపిస్తే వెంటనే రాజీనామా

- ప్రజలకు ఎవరేంటో తెలుసు
- తనపై దాడి చేసేందుకు షబ్బీర్ కుట్ర
- ఇక ప్రజల్లో ఉంటే తేల్చుకుంటా
- తనకేదైనా జరిగితే సిఎం రేవంత్‌దే బాధ్యత
- కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి హెచ్చరిక

కామారెడ్డి, ఫిబ్రవరి21(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీపై కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను

మిగతా 2లో..

# సంపాదకీయం

## నయా నియంతృత్వంలో ట్రంప్

ట్రంప్ కారణంగా ప్రపంచ దేశాలకు పీడతప్పడం లేదు. సుంకాలపై అమెరికా సుప్రంకోర్టు చెంప ఛెళ్లు మనిపించినా తగ్గేది లేదంటున్న ట్రంప్‌తో చిక్కులు, ముప్పు తప్పేలా లేదు. ఎందుకంటే ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయని, సుప్రీం తీర్పును అధ్యయనం చేస్తున్నామని ప్రకటించారు. ఇది ఓ రకంగా అమెరికా పౌరులకే కాకుండా, ప్రపంచ పౌరులకు కూడా అశనిపాతం లాంటిది. ఇంకా చెప్పాలంటే ప్రపంచానికి ట్రంప్ ఇప్పుడు గుదిబండగా మారారు. ఆయన యుద్ధ పిపాస కూడా ప్రపంచ దేశాలకు శాపంగా మారుతోంది. అధికారం లేకున్నా.. అత్యవసర చట్టం కింద అడ్డగోలు సుంకాలు విధిస్తామంటే కుదరదని.. అది రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. సుంకాలు విధించే అధికారం కాంగ్రెస్‌కే ఉంది తప్ప.. రాజ్యాంగ నిర్మాతలు ఆ హక్కును కార్యనిర్వాహక శాఖకు అప్పగించలేదని స్పష్టం చేసింది. ట్రంప్ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని కోర్టు చెబితే.. సర్వోన్నత న్యాయస్థానం తీర్పు అమెరికా ప్రయోజనాలకే విరుద్ధంగా ఉందంటూ ట్రంప్ మండిపడ్డారు! విదేశీ శక్తుల ప్రభావానికి లోనయ్యారంటూ జడ్జీలపైనే ఆరోపణలు చేశారు. వారు అమెరికాకే అవమానకరమని దుయ్యబట్టారు. సుంకాలపై తగ్గేదేలేదని..వాటి స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాలను అమలుచేస్తామని తేల్చిచెప్పారు. వేరే చట్టాల కింద..అన్ని దేశాలపైనా 10శాతం ప్రత్యామ్నాయ సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించారు. అంటే కోర్టులన్నా ట్రంప్ లెక్కచేయడం లేదని అర్థం చేసుకోవాలి. ఇది ఓ రకంగా చెప్పాంటే నాజీలను మించిన నియంతృత్వ ధోరణిలో ట్రంప్ ఉన్నారు. నాజీనేత హిట్లర్‌ను మించిన నియంతగా ఇప్పుడు ట్రంప్ అవతరించాడు. ముక్కుపిండి సుంకాలు విధించడం, యుద్ధాలతో బెదరించడం అలావాటు చేసుకున్న ఆధునిక నియంతలా ట్రంప్ మారాడు. ఇది ప్రపంచానికి ఓ హెచ్చరిక కావాలి. 'విమోచన దినం' పేరుతో గత ఏడాది ఏప్రిల్ 2వ తేదీన.. అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం కింద పలు దేశాలపై ఆయన విధించిన భారీ టారిఫ్‌లను కొట్టేస్తూ శుక్రవారం తీర్పు నిచ్చింది. ఆ చట్టం కింద ఇతర దేశాలతో వాణిజ్యాన్ని నియంత్రించే హక్కు మాత్రమే ఉంటుంది తప్ప సుంకాలు విధించే హక్కు ఉండదని తేల్చిచెప్పింది. తన అధికార పరిధిపై ట్రంప్ చేసిన అత్యంత వివాదాస్పద వాదనలను తోసిపుచ్చింది. అమెరికా రాజ్యాంగం ప్రకారం పన్నులు విధించే అధికారం కాంగ్రెస్‌కే ఉంటుందని.. టారిఫ్‌లు కూడా పన్నుల్లో భాగమేనని మెజారిటీ జడ్జిలు స్పష్టం చేశారు. అయితనా జడ్జిల తీర్పును తప్పు పట్టారు. ఇది న్యాయవ్యవస్థ ఉనికికి కూడా సవాల్ లాంటిదే. సుప్రీం తీర్పును కూడా సవాల్ చేసే స్థితికి ఇప్పుడు ట్రంప్ ఎదిగారంటే ఏమవుతుందో అన్న భయం అమెరికన్ల లోనే ఎక్కువగా ఉంది. టారిఫ్‌ల రూపంలో తాము కట్టిన సొమ్మును తిరిగి చెల్లించాలంటూ అతి పెద్ద వేర్‌హౌస్ చైన్ కాస్ట్‌కో సహా పలు కంపెనీలు ఇప్పటికే దిగువ కోర్టులకు క్యూ కట్టిన నేపథ్యంలో.. ఆ పక్రియ సంక్లిష్టంగా ఉండొచ్చని న్యాయమూర్తి బ్రెట్ క్యావనో అభిప్రాయపడ్డారు. అంతేకాదు.. ఆయన తన తీర్పులో భారత్‌పై విధించిన 25శాతం అదనపు సుంకాల గురించి కూడా ప్రస్తావించారు. చైనా, యూకే, జపాన్, ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడానికి అధ్యక్షుడు ఈ సుంకాలను ఒక సాధనంగా ఉపయోగించుకున్నారు. రష్యా నుంచి చమురు కొంటున్న భారత్‌పై అదనంగా 25శాతం సుంకాలను విధించారు. రష్యా చమురు కొనబోమని భారత్ హామీ ఇవ్వడంతో ఆ సుంకాలను తొలగించారని క్యావనో గుర్తుచేశారు. ఇక.. ఈ తీర్పుతో అమెరికా స్టాక్ మార్కెట్ సూచీల్లో పెరుగుదల కనిపించింది. అంటే ఓ రకంగా మార్కెట్లు కూడా సుంకాల బారిన పడి విలవిల్లాడుతున్నాయని గుర్తించాలి. ట్రంప్ విధించిన టారిఫలతో అమెరికా ప్రభుత్వం గత ఏడాది ఏప్రిల్ నుంచి డిసెంబరు 14 దాకా 3,01,000 మందికిపైగా దిగుమతిదారుల నుంచి 133 బిలియన్ డాలర్లు అంటే రూ.12 లక్షల కోట్లు వసూలు చేసింది. ఆ తర్వాత నుంచి ఇప్పటిదాకా వసూలైన మొత్తం కూడా కలిపితే అది 175 బిలియన్ డాలర్ల రూ.16 లక్షలకోట్లకు పైగానే ఉంటుందని అంచనా. ఇవి ఓ దేశ బడ్జెట్‌కన్నా ఎక్కువే. ట్రంప్ ప్రారంభించిన ఈ వాణిజ్య యుద్ధం.. అమెరికా వాణిజ్య భాగస్వాములతో సంబంధాలను దెబ్బతీయడమే కాక, ఆర్థిక మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తీవ్ర అనిశ్చితికి కారణమైంది. ట్రంప్ టారిఫ్ విధానాలు చట్ట విరుద్ధమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పిన్లట్లైందని కెనడా అభిప్రాయపడింది. తీర్పు ప్రభావాన్ని అధ్యయనం చేస్తున్నామని యూరోపియన్ యూనియన్ తెలిపింది. పరిస్థితులు ఎలా ఉన్నా అమెరికాతో తమ ప్రత్యేక వ్యాపార, వాణిజ్య సంబంధాలు కొనసాగుతాయని బ్రిటన్ తెలిపింది. అమెరికాతో కలిసి పనిచేస్తామంది. ట్రంప్ టారిఫ్‌ల వల్ల నష్టపోయిన వ్యాపారసంస్థలు, డెమొక్రాట్ల పాలనలో ఉన్న 12 అమెరికా రాష్ట్రాలు కోర్టును ఆశ్రయించాయి. ట్రంప్ తన అధికార పరిధిని మించి ఈ చట్టాన్ని వాడారని, పన్నులు వేసే అధికారం అధ్యక్షుడికి లేదని దిగువ కోర్టు తీర్పు ఇచ్చింది. ట్రంప్ సర్కారు ఆ తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. సుప్రీం కూడా ఆ తీర్పును సమర్థించింది. ఈ తీర్పును వెలువరించిన ధర్మాసనంలో.. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు నియమించిన ముగ్గురు కన్జర్వేటివ్ జడ్జీలు ఉన్నారు. దీంతో తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వస్తుందని చాలా మంది భావించారు. ట్రంప్ కూడా.. ఇది అమెరికా చరిత్రలోనే అత్యంత ముఖ్యమైన కేసుల్లో ఒకటని.. ఒకవేళ తీర్పు వ్యతిరేకంగా వస్తే అది దేశ ఆర్థిక వ్యవస్థకు గట్టి దెబ్బ అవుతుందని హెచ్చరించారు. అయితే ఈ దశలో ట్రంప్ మొండివైఖరి కారణంగా అమెరికా పెత్తనం చెలాయించాలన్న పట్టుదల కనిపిస్తోంది. ప్రపంచ దేశాలు ఏమైనా తనకు అక్కర్లేదన్న ధోరణి కనిపిస్తోంది.

# మెరిట్ ఉన్నవారికే పార్టీలో గుర్తింపు




మొదటిపేజీ తరువాయి..

చేసినవాళ్లమవుతామన్నారు. ఎన్నికలకు సమగ్ర సన్నద్ధత, ప్రజలతో అనుసంధానమే లక్ష్యంగా తెలంగాణ, ఏపీకి చెందిన డీసీసీ అధ్యక్షులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మోతీలాల్ నెహ్రూ దేశం కోసం రూ.వేల కోట్ల ఆస్తులను త్యాగం చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ దేశం కోసం ఎన్నో ఏళ్లు జైలులో ఉన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేసి ప్రజల మధ్య రోజుల తరబడి ఉన్నారు. పార్టీలో అందరి పనితీరు మీద నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది. మెరిట్ ఉన్నవారికి పార్టీలో కచ్చితంగా న్యాయం జరుగుతుందన్నారు. పార్టీ బాధ్యతలు తీసుకున్న వారిని వెతికి మరీ పదవులు ఇచ్చామని సీఎం చెప్పుకొచ్చారు. నాయకుల ప్రతీ కదలికను గమనిస్తూనే ఉంటామని.. మెరిట్ కోటా తప్ప కాంగ్రెస్‌లో ఏ కోటా లేదని స్పష్టం చేశారు. మెరిట్ కోటాలో పాస్ అయితేనే పదవులు వస్తాయని చెప్పారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవి చాలా విలువైనదని.. ఈ పదవిని దుర్వినియోగం చేస్తే దేవుడు కూడా కాపాడలేడన్నారు. 'డీసీసీ అధ్యక్ష పదవి మీ ఉన్నతికి తొలిమెట్టు' అని పేర్కొన్నారు. అవినీతి ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనాయకులను అవమానపరచాలని బీజేపీ కుట్ర చేస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీకి ఉండడానికి సొంత ఇల్లు కూడా లేదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలపై సీఎం రేవంత్ రెడ్డి పొగడ్తల వర్షం కురిపించారు. రాజకీయ వారసత్వం నుంచి షర్మిల వచ్చినా ఆమె అవకాశాలను తీసుకోలేదన్నారు. ముళ్లబాటలో కూడా ఏపీలో కాంగ్రెస్ కోసం షర్మిల కష్టపడుతున్నారని తెలిపారు. ప్రజల దగ్గరికి వెళ్ళి రాజకీయాల్లో రాణించాలని షర్మిల చేస్తున్న కృషిని ఆదర్శంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కాగా, డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమానికి తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హాజరయ్యారు. అలాగే, రెండు రాష్ట్రాల నుంచి సుమారు 70 మంది డీసీసీ అధ్యక్షులు ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు

## గ్రామీణ ప్రాంతాల్లో గడచిన 12 ఏండ్లలో

# ఒక్క ఇల్లు కూడా లేదు

మొదటిపేజీ తరువాయి..

గడిచిన రెండు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వానికి పదేపదే విజ్ఞప్తి చేస్తూనే ఉన్నాం. కానీ కేంద్రం నుంచి సానుకూల స్పందన రావడం లేదు. కనీసం ఈ ఆర్థిక సంవత్సరంలోనైనా గ్రామీణ ప్రాంతాలకు 3 లక్షల ఇండ్లు మంజురు చేయాలని కేంద్రాన్ని కోరారు. కేంద్ర వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంగా శనివారం హైదరాబాద్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయనతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గృహ నిర్మాణానికి సంబంధించి పలు అంశాలను ప్రస్తావించారు. ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో గృహ నిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. పది సంవత్సరాలలో సంవత్సరానికి కనీసం పదివేల ఇండ్లను కూడా నిర్మించలేదు. పైగా కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక ఇల్లు కూడా తీసుకోలేదు. ఈ పరిస్థితుల నేపథ్యంలో రెండేళ్ల క్రితం రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన మా ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. వచ్చే మూడు సంవత్సరాలలో రాష్ట్రం లో అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే ఈ ఏడాది దాదాపు నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజురు చేయడం జరిగింది.

కేంద్ర ప్రభుత్వం చేయూతనిస్తే ఈ కార్యక్రమం మరింత వేగవంతం అవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం గతంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ 1.0లో భాగస్వామ్యం కాలేదు. అయితే 2023 తరువాత మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం 2.0 లో రాష్ట్రం అధికారికంగా చేరింది. 2024 ఆగస్టులో కేంద్ర మంత్రివర్గం 2.0కు ఆమోదం తెలిపి, ఆవాస్-?2018 సర్వే నవీకరణ తర్వాత సాచురేషన్ పద్ధతిలో గృహాల మంజూరు చేయాలని నిర్ణయించినప్పటికీ, పాత డేటా ఆధారంగా 2024-25 మరియు 2025-26 సంవత్సరాలకు ఇతర రాష్ట్రాలకు 1.19 కోట్ల గృహాలను కేటాయించింది. తెలంగాణ రాష్ట్రం ఖఓఉజ 1.0 లో భాగస్వామ్యం కాకపోవడంతో 2018 పెండింగ్ డాటా లేదు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికీ విస్తృత సర్వే నిర్వహించి అర్హులైన లబ్దిదారుల డేటాబేస్‌ను సిద్ధం చేసుకుంది. అయినప్పటికీ, కేంద్ర మార్గదర్శకాల ప్రకారం ఆవాస్?2024 మొబైల్ యాప్ ద్వారా మరోసారి సర్వే నిర్వహించి మొత్తం 11.57 లక్షల అర్హులైన గ్రామీణ కుటుంబాలను గుర్తించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో గత 12 ఏళ్లలో ఏర్పడిన పెండింగ్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలోని పరిస్థితులను అర్థం చేసుకొని ఈ ఆర్థిక సంవత్సరములో 3 లక్షలు, వచ్చే ఏడాది మరో రెండు లక్షల ఇండ్లను మజూరు చేయాలని' మంత్రి పొంగులేటి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కి విజ్ఞప్తి చేశారు. పేద కుటుంబాలకు సురక్షితమైన, గౌరవప్రదమైన నివాసాన్ని కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, పేదలకు సొంతింటి కల నెరవేర్చడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సంకల్పమని, ఈ లక్ష్య సాధనలో కేంద్రం సానుకూలంగా స్పందిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## కామారెడ్డి ఎమ్మెల్యే

# ఆఫీస్ ముట్టడి



మొదటిపేజీ తరువాయి..

కామారెడ్డి జిల్లా కేంద్రంలో హైటెన్షన్ నెలకొంది. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి మధ్య మాటల యుద్ధం ఉద్రిక్తతలకు దారితీసింది. కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి కాంగ్రెస్ నేత గిరిరెడ్డి మహేందర్ రెడ్డి ప్రయత్నించడంతో ఉద్రిక్తత ఏర్పడింది. ప్రభుత్వ, అరోరా కాలేజీ భూములను వెంకట రమణారెడ్డి కబ్జా చేశారని షబ్బీర్ ఇటీవల ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. దీనికి స్పందించిన వెంకట రమణారెడ్డి.. ప్రభుత్వ కాలేజీ భూములు, శిశుమందిర్ పాఠశాల, అరోరా కాలేజీ విషయంలో కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలపై తాను చర్చకు సిద్ధమని తెలిపారు. కాంగ్రెస్ ప్రజలకు నిజాలు తెలియాల్సిన అవసరం ఉందని.. సాక్ష్యాధారాలతో చర్చకు రావాలని ఎమ్మెల్యే సవాలు విసిరారు. ఈ నేపథ్యంలో శిశు మందిర్ వేదికపై బహిరంగ చర్చకు రెండు పార్టీలు సిద్ధమయ్యాయి. ఇరు పార్టీల నేతల సవాళ్లతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి క్యాంప్ ఆఫీసు వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. క్యాంప్ ఆఫీసు నుంచి బయటకు రాకుండా ఎమ్మెల్యేను హౌస్ అరెస్టు చేశారు. మరోవైపు సవాలును స్వీకరించిన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. మాజీ సర్పంచ్ గిరిరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి ప్రయత్నించారు. ఈ విషయం తెలిసిన బీజేపీ కార్యకర్తలు అక్కడకు చేరుకుని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలను అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. పరిస్థితి ముదరడంతో మహేందర్ రెడ్డి కారుపై బీజేపీ కార్యకర్తలు దాడి చేసి అద్దాలు ధ్వంసం చేశారు. కారును బోల్తా పడేశారు. దీంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇరు పార్టీల నేతలను చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. పరిస్థితి అదుపు తప్పడంతో కాంగ్రెస్ నేత మహేందర్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## అవినీతి నిరూపిస్తే వెంటనే రాజీనామా

మొదటిపేజీ తరువాయి..

అవినీతిలో కింగ్ అన్నారని.. తనపై ఏ ఒక్క అవినీతి బయటపడినా స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. కామారెడ్డిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. సీఎం రేవంత్ రెడ్డి ఓడిపోయిన కామారెడ్డిలో షబ్బీర్ అలీ అన్నీ తానే అంటున్నారని చెప్పుకొచ్చారు. తనను కాంగ్రెస్ నుంచి కౌన్సిలర్, జడ్పీటీసీ చేశామని అన్నారని.. ఆయన కామారెడ్డికి చేసిందేమీ లేదని విమర్శించారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇచ్చిన అవకాశంతో తాను కాంగ్రెస్ నుంచి గతంలో గెలిచానని ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి ప్రస్తావించారు. 'వైఎస్ రాజశేఖర్ రెడ్డి నా రాజకీయ గురువు. నువ్వు మా తండ్రి వద్ద చేతులు కట్టుకుని నిలబడ్డావ్. నువ్వు కట్టిన ఐదు అంతస్తుల భవనానికి మున్సిపల్ అనుమతి లేదు. ఈ నియోజకవర్గం నీ సొంతం కాదు. నీవల్లే నేను కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చాను. అసెంబ్లీలో హుందాగా ఉండాలని మాట్లాడిన నన్ను ఇలా చీప్‌గా మాట్లాడేలా చేశారు. నాపై నిందలేస్తే ఎలా ఉంటుందో ఈ రోజు చూశారు. ఇది ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది. నాపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఎస్పీకి ఫిర్యాదు చేశా. మా వాళ్లు ఎవరూ రావద్దని నేను చెబితే మీరు వేలాదిగా తరలిరావాలని మెసేజ్‌లు పెట్టారు. రేపటి నుంచి గ్రామాలకు వస్తా, ఎవరు అడ్డుకుంటారో చూస్తా. బాన్సువాడలో గొడవ జరిగితే మేం మాట్లాడి సద్దుమణిగేలా చేశాం' అని ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి తెలిపారు. 263 ఎకరాల ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఎలాంటి అక్రమాలు లేవు. నేను ఒక్క గజం అమ్మినా నిరూపించాలని వెంకటరమణా రెడ్డి సవాల్ విసిరారు. 'దొంగలెవరో ప్రజలకు తెలుసు. నాకేం జరిగినా సీఎం రేవంత్ రెడ్డిదే బాధ్యత. రేపటి నుంచి యుద్ధమే. ఇది సీఎంకు, నాకూ మధ్య యుద్ధం. కలెక్టర్ వద్ద కూర్చుందాం. కాలేజీ కమిటీ పేరిట ఎఫ్‌డీలు ఉన్నాయి. అరోరా ఇంజినీరింగ్ కాలేజీలో జరిగిన అక్రమాలపై పోరాడాం. తెలంగాణ యూనివర్సిటీని కామారెడ్డిలో పెట్టమని కోరాం. అప్పుడు మంత్రిగా ఉన్న షబ్బీర్ అలీ ఏం చేశారు. తప్పుడు మాటలు మాట్లాడితే ఊరుకోం. సోమవారం కలెక్టర్ వద్దకు వెళ్దాం. నాపై ఒక్క తప్పు తేలినా కాళ్లు పట్టుకుంటా, పదవి వదులుకుంటా. రమ్మంటే సీఎంఓకు వస్తా' అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వ కాలేజీ భూముల్లో ఒక్క ఇంచు తేడా వచ్చిన రాజీనామా చేస్తానన్నారు కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి. దొంగ ఎవరో దొర ఎవరో ప్రజలకు తెలుసన్నారు. ఇన్ని రోజులు ప్రశాంతంగా ఉన్న కామారెడ్డిని రణరంగంగా మార్చారని ఫైర్ అయ్యారు. తనను చంపుతామని బెదిరించారని..ఇవాళ ఆ పనిచేశారని ఆరోపించారు. తాను పిలిస్తే వేలమంది రోడ్లమీదకు వచ్చేవాళ్లు.. అపుడు పరిస్థితి ఎలా ఉండేదని ప్రశ్నించారు వెంకటరమణా రెడ్డి. తాను తప్పు చేసినట్టు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పారు. రేపటి నుంచి గ్రామాల్లో తిరుగుతా. ఇక యుద్ధ వాతారణమేనని ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి హెచ్చరించారు. తనపై ఏం జరిగినా ప్రభుత్వానిది, సీఎందే బాధ్యత అనిచెప్పారు. ఇవాళ కారు బోల్తా పడింది రేపు మీ ప్రభుత్వం కూడా బోల్తా పడుతుందన్నారు. తమ కుటుంబంపై వచ్చిన ఆరోపణల విషయంలో తన నిజాయితీ నిరూపించుకునేదాక ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఇప్పటి వరకు కామారెడ్డిలో ఏది జరిగిన భరించా ఇక నుంచి భరించే ప్రసక్తే లేదన్నారు.

# దిల్లీ ఉగ్రకుట్రకు లష్కరే ప్లాన్

మొదటిపేజీ తరువాయి..

ప్రముఖ దేవాలయాలే లక్ష్యంగా ఎల్‌ఈటీ దాడులకు కుట్ర పన్నినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. చాందినీ చౌక్ ప్రాంతంలోని ఒక దేవాలయంపై ఐఈడీతో దాడి చేసేందుకు ఉగ్రవాదులు వ్యూహం పన్నుతున్నట్లు నిఘా వర్గాలు హెచ్చరించాయి.

ఫిబ్రవరి 6న పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లోని ఒక మసీదులో జరిగిన పేలుడుకు ప్రతీకారంగా, భారత్‌లోని ప్రముఖ ధార్మిక స్థలాలపై దాడులు చేయాలని లష్కరే ప్లాన్ చేస్తోందని నిఘా వర్గాలు చెబుతున్నాయి. కేవలం దిల్లీలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలు కూడా ఉగ్రవాదుల హిట్ లిస్టులో ఉన్నట్లు తెలుస్తోంది. గత ఏడాది నవంబర్ 10న ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడులో 12 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఆ ఘటనపై దర్యాప్తు ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో మరోసారి ఎర్రకోట పరిసర ప్రాంతాలపై ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాల నుంచి హెచ్చరికలు రావడం దేశ రాజధానిలో కలకలం రేపుతోంది.

## రియల్ ప్రాజెక్టు ప్రకటనల్లో రెరా రిజిస్ట్రేన్ తప్పనిసరి

మొదటిపేజీ తరువాయి..

లేకుండా కొనుగోలుదారులను ఆకర్షించేందుకు ముందస్తు ప్రకటనలు ఇచ్చి మోసం చేయద్దని ప్రమోటర్లు/డెవలపర్లు, ఏజెంట్లు మరియు ప్రచార మాధ్యమాలను తెలంగాణ రెరా అథారిటీ గట్టిగా హెచ్చరించింది.రెరా చట్టం ప్రకారం, 500 చదరపు మీటర్లు దాటితే మరియు8 కంటే ఎక్కువ యూనిట్లు కలిగి ఉన్న ప్రతి ప్రాజెక్టును ముందుగా తెలంగాణ రెరాలో రిజిస్టర్ చేయాలని, రెరా అథారిటీ ప్రాజెక్టు వివరాలను పరిశీలించి, రిజిస్ట్రేషన్ నంబరును మంజూరు చేసిన తర్వాతే ఆ నంబరు ద్వారా అమ్మకాలపై ప్రకటనలు చేయాలని మోటర్లు/డెవలపర్లు, ఏజెంట్లు మరియు ప్రచార మాధ్యమాలను సూచించింది. ఇందులో భాగంగా ఇటీవల రిజిస్ట్రేషన్ నంబరు పొందుపరచనిచట్టవిరుద్ధమైన ప్రకటనలు రెరా దృష్టికి రావడంతో ఆయా ప్రాజెక్టు సంస్థలకు రెరా అథారిటీ షోకాజ్ నోటీసులను జారీ చేసింది. గోద్రెజ్ ప్రాపర్టీస్, నవనామి ఎలివేట్ ప్రాజెక్టు, వర్టెక్స్ విరాట్ ప్రాజెక్టు, స్వర్గసీమ అమేయ ప్రాజెక్టు, తిరుమల హిల్స్ మొదలగు రియల్ ఎస్టేట్ కన్ స్ట్రక్షన్ కంపెనీలు ఇందులో ఉన్నాయి. కొన్ని కన్ స్ట్రక్షన్ కంపెనీలు రెరా రిజిస్ట్రేషన్ నంబరును పొందుపరిచినప్పటికీ, ఆ ప్రకటన రెరా నిబంధనల మేరకు లేనట్టు గా అథారిటీ గుర్తించింది. స్వర్గసీమ కన్ స్ట్రక్షన్ వారి అమేయ ప్రాజెక్టు ప్రకటనలో అక్షరాల సైజు, ప్రాజెక్టు పూర్తిపేరు, లేఅవుట్ గా రిజిస్టర్ చేసి, ప్రకటన మాత్రం పూర్తి రెసిడెన్షియల్ ప్రాజెక్టుగా చూపిస్తూ కొనుగోలుదారులను తప్పు దోవ పట్టించడం లాంటి ఉల్లంఘనలను గమనించిన రెరా, ఆ సంస్థకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

## ఆరు రాష్ట్రాల్లో పూర్తయిన సర్ ప్రక్రియ

మొదటిపేజీ తరువాయి..

సవరణ పూర్తయింది. ఆ వివరాలను ఎన్నికల కమిషన్ శనివారంనాడు విడుదల చేసింది. రివిజన్ పక్రియలో భాగంగా ఆయా రాష్ట్రాల్లో పెద్ద సంఖ్యలో అనర్హత కలిగిన ఓటర్లను జాబితా నుంచి తొలగించింది. తాజాగా విడుదల చేసిన జాబితాలో అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల కంటే గుజరాత్‌లో అత్యధికంగా ఓటర్ల తొలగింపు చోటుచేసుకుంది. రికార్డు స్థాయిలో 68 లక్షల 12 వేల 711 మందిని జాబితా నుంచి తొలగించింది. ఎస్ఐఆర్ పక్రియకు ముందు 5,08,43,436 మంది ఓటర్లు ఉండగా అది ప్రస్తుతం 4,40,30,725కు తగ్గింది. మధ్యప్రదేశ్‌లో 34,25,078 మందిని ఓటర్ల



జాబితా నుంచి తొలగించింది. దీంతో ఓటర్ల సంఖ్య 5,74,06,143 నుంచి 5,39,81,065కు తగ్గింది. తర రాష్ట్రాల్లోన్రూ గణనీయంగా ఓటర్ల జాబితాలో సవరణలు చేటుచేసుకున్నాయి. రాజస్థాన్‌లో ఓటర్ల సంఖ్య 5,46,56,215 నుంచి 5,15,19,929 మందికి తగ్గింది. ఛత్తీస్‌గఢ్‌లో 2,12,30,737 నుంచి 1,87,30,914కు, కేరళలో 2,78,50,855 నుంచి 2,69,53,644కు తగ్గింది. గోవాలో ఓటర్ల సంఖ్య 11,85,034 నుంచి 10,57,566కు తగ్గింది. కేంద్ర పాలిత ప్రాంతాలైన అండమాన్ నికోబార్ ఐలాండ్స్‌లో 52,364 మందిని జాబితా నుంచి తొలగించారు. దీంతో ఓటర్ల సంఖ్య 3,10,404 నుంచి 2,58,040కి తగ్గింది. పుదుచ్చేరిలో ఓటర్ల సంఖ్య 10,21,578 నుంచి 9,44,211 మందికి, లక్షద్వీప్‌లో 57,813 నుంచి 57,607కు తగ్గింది. ఓటర్ల మరణం, శాశ్వతంగా నివాసస్థలాల మార్పు, పలుచోట్ల రిజిస్టర్ చేయించుకోవడం, ఇతర అనర్హత కారణాల వల్ల ఓటర్ల తొలగింపు జరిగిందని, కొత్త ఓటర్లకు జాబితాలో చోటు కల్పించామని ఈసీ తెలిపింది. ఎన్నికల జాబితా అప్‌డేట్ అనేది నిరంతర పక్రియ అని, అర్హత కలిగిన పౌరులు అప్లయ్ చేసుకోవడం, ఎంట్రీల కరెక్షన్ వంటివి చేసుకోవచ్చని పేర్కొంది.

## విద్యార్థులకు పోలీస్ శాఖ ఇంటర్న్‌షిప్

మొదటిపేజీ తరువాయి..

ధ్రువపత్రాలు ఇవ్వనున్నారు. ఎస్ఎమ్ఐటీ సెల్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించ బోతున్నట్లు చెప్పారు. ఆసక్తిగల విద్యార్థులు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని సూచించారు.

## ఖానాపూర్‌లో వాసవి మాత నవమ వార్షికోత్సవం

### – అధ్యక్షులు మహాజన్ జలంధర్ గుప్తా

**ఖానాపూర్ ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ లోని ఉత్తర వాహిని గౌతమి నది తీరం పట్టణంలోని విద్యానగర్లో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శ్రీ నగరేశ్వర స్వామి సమేత సత్యనారాయణ స్వామి ఆలయ 9వ నవమ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘ ఆలయ కమిటీ అధ్యక్షులు మహాజన్ జలంధర్ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు ఈ ప్రాంత ఆర్యవైశ్య సంఘ భక్తాదులచే ఆలయాన్ని నిర్మించి అమ్మవారిని ప్రతిష్టింపజేసి 9 సంవత్సరాలుగా ప్రత్యేక వార్షికోత్సవాలు నిర్వహిస్తున్న తరుణంలో ఈ ఏడు కూడా ఫిబ్రవరి 23,24 తేదీల్లో ఘనంగా శాస్త్రయుక్తంగా మహా చండి ఉపాసకులు బ్రహ్మశ్రీ పాలెం మనోహర శర్మ ఆశీర్వచనం చే వేద పండితులు నిమ్మగడ్డ సందీప్ శర్మ, సరస్వతి అన్వేషాచార్యుల ఆధ్వర్యంలో 23 సోమవారం ఉదయం 5 గంటలకు అమ్మవారి ప్రభాత సేవతోపాటు,మూలవిరాట్ కు పంచామృత అభిషేకం అలంకరణ మహా సంకల్పం విశేష గణపతి స్వస్తి పుణ్యం పంచ గమ్య మేలనము రక్షాబంధన ధారణ యాగశాల ప్రవేశం సర్వతోభద్ర నవగ్రహ వాస్తు క్షేత్రపాలక యోగిని మండలారాధనలు. అగ్ని ప్రతిష్ట స్థాపిత దేవత హోమాలు పంచసూక్త రుద్రహోమాలు బలి ప్రధాన మహా పూర్ణాహుతి కుంభాభిషేకాలు జరుగుతాయని అన్నారు ఆలయ అర్చకులు సరస్వతి అభిషేక్ శర్మ ప్రత్యేక పూజలు తీర్థ ప్రసాద వితరణ గావిస్తారని అన్నారు సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అవ్వాలన్నారు సాయంత్రం అమ్మవారి ఊరేగింపు పట్టణంలో జరుగుతుందని ఆర్యవైశ్య సంఘ భక్త జనశీతో పాటు పట్టణ వాసులు పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకొని కృతజ్ఞులు కావాలని కోరారు 24 మంగళవారం ఉదయం 10 గంటలకు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాల్లో పాల్గొని సత్యనారాయణ స్వామి తీర్థప్రసాదాలతో పాటు వాసవి మాత జీవ చరిత్ర పారాయణం తదితర కార్యక్రమాలను చూసి అమ్మ కృపకు పాత్రుల అవ్వాలని అధ్యక్షులు మహాజన్ జలంధర్ గుప్తా కార్యదర్శి రామలక్ష్మినారాయణ కోశాధికారి కూరగాయల విలాస్ లు కోరుతున్నారు

## పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాదించాలి



**నేరడిగొండ ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి) :** నేరడిగొండ మండల పరిధిలోని కుమారి జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థుల కోసం నిర్వహించిన ప్రేరణ కార్యక్రమంలో, చేయూత ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. యన్.టి. రమణ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ఉత్తేజభరితమైన సందేశం అందించారు. "పదవ తరగతి పరీక్షలు మీ జీవితంలో ఒక ముఖ్యమైన మలుపు. భయపడకుండా, ధైర్యంగా, నమ్మకంతో ముందుకు సాగాలి. విజయం సాధించేది కష్టపడి చదివిన వారే. ప్రతిరోజూ ప్రణాళికతో చదివితే ఉత్తీర్ణత మాత్రమే కాదు, ఉత్తమ మార్కులు కూడా సాధించగలరు" అని అన్నారు.

**కొన్ని ముఖ్యమైన సూచనలు ఇచ్చారు :** ప్రతి రోజు టైమ్ టేబుల్ ప్రకారం చదవాలి. పాత ప్రశ్నాపత్రాలు ప్రాక్టీస్ చేయాలి. గురువుల సూచనలు తప్పకుండా పాటించాలి. మొబైల్, టీవీకి దూరంగా ఉండాలి. ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సరైన నిద్ర తీసుకోవాలి "మీ విజయం మీ కుటుంబానికి గర్వకారణం అవుతుంది. మీరు మంచి ఫలితాలు సాధిస్తే మీ గ్రామం, తల్లి తండ్రి ఉపాధ్యాలు గర్వపడుతారు " అని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం లో ప్రదానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి, ఉపధ్యాయ సిబ్బంది లింగం, సైలెందర్, గంగసింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సీసీఐ పత్తి కొనుగోళ్ల గడువు నెలాఖరు వరకు పొడిగింపు

### – ఎంపీ గడ్డం వంశీకృష్ణ – ఎం పి జోక్యంతో రైతులకు ఊరట



**మంచిర్యాల, 21, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఆధ్వర్యంలో జరుగుతున్న పత్తి కొనుగోళ్లు ఫిబ్రవరి 20వ తేదీతో ముగుస్తాయని సమాచారం రావడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. ముఖ్యంగా మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్, కొటపల్లి ప్రాంతాల్లో ఇప్పటికే పత్తి అమ్మకానికి సిద్ధంగా ఉన్న రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఏర్పడింది. ఈ విష యాన్ని గమనించిన పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ వెంటనే స్పందించారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని సీసీఐ చైర్మన్ కమ్ మేనేజింగ్ డైరెక్టర్‌తో నేరుగా మాట్లాడి, ప్రస్తుత పరిస్థితిని వివరించి పత్తి ప్రొక్యూర్మెంట్ గడువును పొడిగించాలని శనివారం విజ్ఞప్తి చేశారు. ఎంపీ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన సీసీఐ అధికారులు, శనివారం నుంచి నుంచి మరో 7 రోజులు అంటే ఫిబ్రవరి నెల చివరి వరకు పత్తి కొనుగోళ్లకు గడువు పొడిగిస్తున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి అధికారిక ధృవీకరణ కూడా అందినట్లు తెలిపారు. ఈ నిర్ణయంతో రైతులకు అదనంగా ఒక వారం సమయం లభించి, పత్తి విక్రయాల్లో ఎదురైన అనిశ్చితికి ముగింపు లభించింది. రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, వారి సమస్యల పరిష్కారానికి ఎంపీ ఎప్పటికప్పుడు కృషి చేస్తారని తెలిపారు. ఇంకా ఏవైనా సమస్యలు లేదా ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని రైతులను ఎంపీ కోరారు.

# పాత ఎల్లాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం



### సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి



**ఖానాపూర్ ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలకు ఉచిత వైద్య పరీక్షలతో పాటు ఉచిత మందుల క్యాంపు ఏర్పాటు చేసినట్లు ఆ గ్రామ సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

శనివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు వైద్య శిబిరం నిర్వహించి పలువురుకు వైద్య సేవలతో పాటు మందులు పంపిణీ చేశామన్నారు. ప్రజల ఆరోగ్య దృష్ట్యా గత నెలల్లో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి అన్ని రకాల పరీక్షలు నిర్వహించి 13 రకాల ప్రత్యేక డాక్టర్లతో సేవలందించమన్నారు. అలాగే రానున్న రోజుల్లో ఇలాంటి వ్యాధులు ప్రబలకుండా గ్రామస్తుల ఆరోగ్య పరిరక్షణ కోసం క్యాంపులు ఎప్పటికప్పుడు నిర్వహించడానికి పూనుకున్నామని సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి అన్నారు గ్రామ పంచాయతీ పాలకవర్గంతో పాటు గ్రామ యూత్ సభ్యుల సహకారం పూర్తిస్థాయిలో అందజేస్తున్నారని ఉచిత క్యాంపు నిర్వహణకు నిర్మల్‌కు చెందిన కోణార్క్ ఎన్.బి.ఆర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ డాక్టర్లకి యజమాన్యానికి ఈ సందర్భంగా సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# డయల్ 100 కార్యక్రమంపై అవగాహన

### – సిఐ రమేష్ – ఎస్సై ఇమ్రాన్ ఖాన్





**నేరడిగొండ ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి) :** నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామంలో గ్రామ ప్రజలతో సమావేశమై డయల్ 100 కార్యక్రమంపై అవగాహన కల్పించారు. సిఐ రమేష్ – ఎస్సై ఇమ్రాన్ ఖాన్ మాట్లాడుతూ.. ముఖ్యంగా యువత మత్తు గంజాయి మద్యపానం సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల జరుగుతున్న అనర్థాలపై అవగాహన కల్పించారు. యువత మత్తుకు బానిస కావడం వల్ల భవిష్యత్తులో జరగబోయే పరిణామాల గురించి తెలియజేశారు. ముఖ్యంగా సైబర్ నేరగాళ్ల విషయంలో మీకు వస్తున్నటువంటి ఫోన్ కాల్స్ ద్వారా మోసపోతున్నటు వంటి విషయాలను తెలియజేశారు. ఫేక్ కాల్స్ వస్తే ఎవరికి కూడా మెసేజ్, ఓటీపీలు చెప్పవద్దని ఒకవేళ చెప్పినచో బ్యాంకు ఖాతాలో నుంచి డబ్బులు కాజేస్తారని ఒకవేళ అలాంటి కాల్స్ వస్తే పోలీసులను ఆశ్రయించాలని తెలిపారు. ఒకవేళ యువకులు లైసెన్స్ లేకుండా హెల్మెట్ ధరించకుండా బైకులు నడిపినచో ఇతరత్రా వాహనాలు నడిపినచో వారిపై చట్టపరమైన చర్య తీసుకొని పోలీసులు కేసులు నమోదు చేయబడును అని తెలియజేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి, లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి, మాట్లాడుతూ..ఎస్సై– సీఐ గ్రామానికి వచ్చి ఇలాంటి అవగాహన సదస్సులు గ్రామాల్లో పెట్టడం వల్ల ముఖ్యంగా యువకులకు చాలా ఉపయోగపడుతుందని దీనివల్ల యువకులలో చైతన్యం వస్తుందని అదేవిధంగా సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం చాలా సంతోషమని తెలియజేశారు. అనంతరం సర్పంచ్ – ఉప సర్పంచ్, గ్రామ (మిత్రబృందం) యువకులతో కలిసి సిఐ రమేష్ – ఎస్సై ఇమ్రాన్ ఖాన్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇందులో గ్రామ యువకులు పెద్దలు చిన్నలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీసీఐ పత్తి కొనుగోలు గడువును పెంచాలి



### బిఆర్ఎస్ నాయకులు సబ్లె సంతోష్

**నేరడిగొండ ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి) :** ఈరోజు నేరడిగొండలో విలేకరుల సమావేశంలో సబ్లె సంతోష్ సింగ్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు ఆదిలాబాద్ జిల్లాలో సాగు చేసే ప్రధాన వాణిజ్య మెట్టపంటైన పత్తి మొదట్లో భారీ వర్షాలకు కాయలు కాయకుండా పత్తి దిగుబడి రాక ఇబ్బందులు పడిన సందర్భంలో అక్టోబర్ చివర్న కురిసిన వర్షాలకు నల్లరేగడి భూముల్లో సాగుచేసిన పత్తి పంట డిసెంబర్ చివరి నుంచి కాసిన పత్తి నుంచి అంతో ఇంతో చేతికొస్తున్న పత్తి ఈనెల 20వ తేదీ వరకు సీసీఐ కొనుగోళ్ల ప్రక్రియ బంద్ చేస్తామని ప్రకటించడంతో పత్తి రైతుల పరిస్థితి మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా మారింది.ఇది ప్రైవేటు వ్యాపారస్తులకు వరంగా మారుతుంది. వెనుక నుంచి కాసిన పత్తి పంట ఇప్పుడిప్పుడే చేతికి రావడంతో ఎంతో కొంత ఆశలవుతుందనుకున్నా పత్తి పంట కొనుగోలు ప్రక్రియ బందు చేస్తామనడంతో రైతులకు నష్టం జరుగుతోంది. దీనికి తోడు వెనకనుంచి కాసిన పత్తికి గులాబీ రంగు పురుగు తోడవడంతో కొడి పత్తి చేతికొస్తుంది.పెట్టిన పెట్టుబడి చేతికి రాక వ్యవసాయం గిట్టుబాటు కాక ఈ ఏడు లబోదిబోమంటున్నారైతంగానికి అంతో ఇంతో చేతికొస్తున్న పత్తిని అమ్ముకుందామంటే సిసిఐ తన కొనుగోళ్ల ప్రక్రియను నిలిపివేయడం రైతాంగాన్ని నష్టపరిచే చర్యనని తెలియపరుస్తున్నాం. ఈ విషయాన్ని గమనించి సంబంధిత వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో వారి పరిస్థితి గమనించి కొడి పత్తి ఉంటే కొద్దిగా ధర తగ్గించైనా సరే మార్చి 15 వరకు కొనుగోలు ప్రక్రియ కొనసాగిస్తే రైతులను ఆదుకున్నట్టు అవుతుంది. ఈ విషయంలో చట్టసభల ప్రతినిధులు కలెక్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సీసీఐ కొనుగోళ్ల ప్రక్రియను పొడిగించాలని నేరడిగొండ మండల కేంద్రంలో కూడా పత్తి కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# "నా ఓటుకు విలువేది?" - క్యాతనపల్లిలో ఓటర్ల ఆవేదన




**రామకృష్ణాపూర్,ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) :** క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల అనంతరం స్థానిక రాజకీయ వాతావరణం మరింత ఉద్రిక్తంగా మారింది. ఎన్నికల సమయంలో ఉత్సాహంగా ఓటు వేసిన ఓటర్లు ఇప్పుడు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. "నా ఓటుకు విలువేది?' అంటూ ఒక ఓటరు చేసిన వ్యాఖ్య ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ప్రజాస్వామ్యంలో అత్యంత పవిత్రమైన ఓటు హక్కు విలువ కోల్పోతుందనే భావన ప్రజల్లో వ్యక్తమవుతోంది.

**ఇరు పార్టీల మధ్య నలిగిపోతున్న ప్రజాభిప్రాయం :** ఎన్నికల ముందు అభ్యర్థులు ఇంటింటికి తిరిగి అభివృద్ధి హామీలు ఇచ్చి మద్దతు కోరగా, ఫలితాల తర్వాత మాత్రం రాజకీయ లెక్కలు, పదవుల కసరత్తులు ప్రధానంగా మారాయని ఓటర్లు అంటున్నారు. ఇరు ప్రధాన పార్టీల మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతుండగా, అసలు ప్రజా సమస్యలు పక్కన పడుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఓటర్లు తమ అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించినప్పటికీ, ఆ తీర్పును గౌరవించకుండా అధికార పార్టీ వ్యవహరిస్తోందనే ఆరోపణలు ఉన్నాయి. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులకు పూర్తి అవకాశాలు ఇవ్వకుండా రాజకీయ ఒత్తిళ్లు తెచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**"ఓటు వేసిన తర్వాత మా పాత్ర ముగిసిపోతుందా?" :** ఎన్నికల రోజున మాత్రమే మా విలువ ఉందా? తరువాత మా అభిప్రాయం పట్టించుకోరా? ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఓటు వేస్తే, రాజకీయ పార్టీల మధ్య పోరాటంలో ఆ ఆశలు తుంచిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు, తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలు వంటి అంశాలు పరిష్కారం కావాల్సి ఉండగా, రాజకీయ వివాదాలే ప్రధానాంశాలుగా మారడం ప్రజల్లో నిరాశ కలిగిస్తోంది.

**ప్రజాస్వామ్య విలువలు నిలబడాలంటే...:** ప్రజా స్వామ్యంలో ప్రజల తీర్పే శాసనం. ప్రజలు ఇచ్చిన ఓటు ఫలితాన్ని గౌరవిం చడం ప్రతి పార్టీ బాధ్యత. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల విశ్వాసాన్ని కాపాడుకోవడం ముఖ్యమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

**క్యాతనపల్లిలో వినిపిస్తున్న ఈ ఆవేదన ఒక్క ఓటరికి మాత్రమే చెందినది కాదు :** ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంచిన ప్రతి పౌరుడి మనసులో మోగుతున్న ప్రశ్న. "నా ఓటుకు విలువేది?" అనే ప్రశ్నకు సమాధానం రాజకీయ నాయకుల చేతుల్లోనే ఉంది. ప్రజల తీర్పును గౌరవించి, అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తేనే ప్రజాస్వామ్యం బలపడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# సింగరేణి విజిలెన్స్, బొగ్గు రవాణాలో బి. వెంకన్న, ఐఆర్టిఎస్ మార్క్



**మంచిర్యాల, 21, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ వంటి విస్తారమైన పారిశ్రామిక సంస్థలో పరిపాలన అనేది అనేక విభాగాల సమన్వయంతో నడిచే సమగ్ర ప్రక్రియ. గనులలో ప్రారంభమయ్యే ఉత్పత్తి ప్రక్రియ నుంచి ఆ బొగ్గు వినియోగదారుని చేరే వరకు ప్రతి దశలో పారదర్శకత, సమర్థత, క్రమశిక్షణ, సమయపాలన కీలకమైన అంశాలు. ఈ నేపథ్యంలో సివిల్స్ సర్వెంట్ అధికారి బి. వెంకన్న, ఐ ఆర్ టి ఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్)అండ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన అతి తక్కువ కాలంలోనే సంస్థ వ్యవస్థపై తన ప్రత్యేకమైన పనితీరును స్పష్టంగా చూపిస్తున్నారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే కార్యాలయ సమీక్షలతో పాటు క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడానికి ప్రాధాన్యత ఇచ్చారు. సింగరేణి సంస్థ పరిధిలోని అన్ని ఏరియాలను పలుమార్లు సందర్శించి ఉపరితల గనులు మరియు భూగర్భ గనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. గని కార్యకలాపాల పురోగతి, ఉత్పత్తి విధానాలు, యంత్రాల వినియోగ సామర్థ్యం, భద్రతా ప్రమాణాల అమలు, కార్మికుల పని పరిస్థితులు వంటి అంశాలపై సమగ్రంగా అవగాహన సాధించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్లను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలు అందిస్తున్నారు. ప్రతి ఏరియాలో మొదటి పర్యటనలో గుర్తించిన అంశాలపై తరువాతి పర్యటనల్లో పురోగతిని సమీక్షించడం ఆయన పనితీరులోని ప్రత్యేకత. ఇది కేవలం పరిశీలనతో ముగిసే ప్రక్రియ కాకుండా, నిరంతర అనుసరణతో కూడిన పరిపాలనా విధానాన్ని ప్రతిబింబిస్తోంది. గని ప్రాంతాల్లో అధికారులతో చర్చలు జరిపి పనితీరు మెరుగుదల దిశగా ఆలోచనలు పంచుకుంటున్నారు. క్షేత్రస్థాయి సిబ్బందితో కూడా మాట్లాడి వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకోవడం ద్వారా పరిపాలనలో పరస్పర విశ్వాసాన్ని పెంపొందిస్తున్నారు. బొగ్గు రవాణా వ్యవస్థపై ఆయన చూపుతున్న శ్రద్ధ సంస్థ పనితీరులో స్పష్టంగా కనిపిస్తుంది. ఉత్పత్తి ఎంత ముఖ్యమో, ఆ ఉత్పత్తి సమయానికి సరైన గమ్యస్థానానికి చేరడం అంతకంటే ముఖ్యమనే దృష్టితో ప్రతి ఏరియాలో డిస్పాచ్ కేంద్రాలు, రైలు సైడింగులు, ట్రక్ లోడింగ్ పాయింట్లు, రవాణా మార్గాలు, ఈ-డిస్పాచ్ విధానాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. రవాణా ప్రక్రియలో సమయపాలన, పారదర్శకత, విభాగాల మధ్య సమన్వయం వంటి అంశాలపై సమీక్షలు నిర్వహిస్తూ, అవసరమైన మార్గదర్శకాలు ఇస్తున్నారు. రైల్వే సేవల్లో అనుభవం కలిగిన ఐ ఆర్ టి ఎస్ అధికారి కావడంతో లాజిస్టిక్స్ వ్యవస్థపై ఆయనకు ఉన్న అవగాహన సంస్థ కార్యకలాపాలకు ఉపయోగపడుతోంది. ఈ ఏడాది నిర్వహించిన విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా సింగరేణి వ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టడం విశేషం. ఇతర సంస్థల నుండి ఉన్నతాధికారులను అతిథులుగా ఆహ్వానించి, విజిలెన్స్ ప్రాముఖ్యతపై సదస్సులు, చర్చా కార్యక్రమాలు నిర్వహించారు. ఉద్యోగుల్లో నైతిక విలువలు, పారదర్శక విధానాల అవగాహన పెంపు, బాధ్యతాయుత సేవా ధోరణి వంటి అంశాలపై మార్గదర్శకాలు అందించారు. ఈ కార్యక్రమాలు కేవలం ఆచార పరిమితంగా కాకుండా, సంస్థలో విజిలెన్స్ సంస్కృతి మరింత బలపడే దిశగా నిర్వహించబడినవిగా నిలిచాయి. చీఫ్ విజిలెన్స్ అధికారిగా ఆయన వ్యవస్థలో నిబంధనల అమలు, అంతర్గత పర్యవేక్షణ, ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలపై క్రమబద్ధమైన సమీక్షలు నిర్వహిస్తున్నారు. విజిలెన్స్‌ను కేవలం శిక్షాత్మక ప్రక్రియగా కాకుండా, విధానాలు సక్రమంగా అమలవుతున్నాయో లేదో నిరంతరం పరిశీలించే బాధ్యతగా భావిస్తున్నారు. దీనివల్ల సంస్థలో బాధ్యతాయుత వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకుంటున్నారు. పై అధికారులకు గౌరవం ఇస్తూ, వారి మార్గదర్శకత్వంలో పనిచేస్తూనే తోటి అధికారులతో సమన్వయంతో ముందుకు సాగుతున్న తీరు ఆయన పరిపాలనా శైలిలో స్పష్టంగా కనిపిస్తోంది. నిర్ణయాల అమలులో పరస్పర సహకారం, విభాగాల మధ్య సమన్వయం, క్షేత్రస్థాయి అధికారులతో నిరంతర సంబంధం కొనసాగించడం ద్వారా సమగ్ర పరిపాలనకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ విధానం సంస్థలో సానుకూల వాతావరణాన్ని తీసుకువస్తోంది. సింగరేణి వంటి మహత్తర సంస్థలో అతి తక్కువ సమయంలోనే అన్ని ఏరియాలను సందర్శించి, గని కార్యకలాపాలు మరియు బొగ్గు రవాణా విధానంపై సమగ్ర అవగాహన సాధించడం ఆయన పనితనానికి నిదర్శనం. విజిలెన్స్ మరియు రవాణా రంగాలలో తన ప్రత్యేక ముద్రను చూపిస్తూ, పరస్పర సమన్వయంతో సంస్థ అభివృద్ధిలో తన పాత్రను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు బి. వెంకన్న.

## భూ సర్వేకు రైతులు సహకరించాలి

### గ్రామసభలో తాసిల్దార్ సుజాత రెడ్డి వెల్లడి



**ఖానాపూర్ ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూభారతిలో భూముల సర్వేలకు రైతులు సహకరించాలని ఖానాపూర్ తాసిల్దార్ సుజాత రెడ్డి అన్నారు శనివారం మండలంలోని బావా పూర్ గ్రామంలో గ్రామ సభలో రైతులకు భూ సర్వేలపట్ల అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సర్వేయర్ కిషన్ ఆర్ఐ సత్యనారాయణ సర్పంచ్ భాసా మంగమ్మ ఎడి నర్సింలు తో పాటు రైతులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న భూములు అన్నింటినీ తిరిగి సర్వేలు చేసేందుకు ప్రజలు రైతులు సహకరించాలని ప్రక్క ప్రక్క హద్దుల్లో గల రైతులకు వివాదాలు లేకుండా సరిహద్దులను ఏర్పాటు. గతంలో వచ్చిన హద్దుల అనేక ఫిర్యాదుల మేరకు ఈ కార్యక్రమం ప్రభుత్వం ప్రజా పాలన భాగంగా చేపట్టిందని దీనికి అందరూ సహకరిస్తేనే సామరస్యపూర్వకంగా భూముల సమస్య తీరిపోతుందని తాసిల్దార్ సుజాత రెడ్డి కోరారు.

## మ్యాపింగ్ లేని భూములకు రీ సర్వే




**లక్ష్మణ చాంద, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మ్యాపింగ్ లేని భూములకు భూభారతి రీ సర్వే ద్వారా లక్ష్మణ చాంద మండలంలోని మొదటగా మల్లాపూర్ గ్రామ పంచాయతీని ఎంపిక చేసిందని శనివారం రోజున తహసిల్దార్ సరిత గ్రామ సభలో రైతులతో మాట్లాడారు. కావున రైతులు భూముల రీ మ్యాపింగ్ కోసం దరఖాస్తులు చేసు కొని ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గ్రామ సర్పంచ్ ఉడుత స్వప్న, ఉప సర్పంచ్ ముత్యం, ఆర్ ఐ నరేందర్, సర్వేయర్ రమ్య, జిపిఓ రవి మనోహర్, గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## 13వ వార్డు కౌన్సిలర్ గుండా స్నేహ అనర్హత వేటు

### – పార్టీ ఆదేశాల ఉల్లంఘనపై కఠిన చర్య – తెలంగాణ పురపాలక చట్టం--2019 ప్రకారం పదవి నుంచి తొలగింపు



**ఆసిఫాబాద్, టౌన్ ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ పురపాలక సంఘం చైర్‌పర్సన్ మరియు వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల సందర్భంగా పార్టీ విప్‌ను ధిక్కరించి ఓటింగ్ చేసిన ఘటనపై 13వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి గుండా స్నేహపై కఠిన చర్యలు తీసుకున్నారు. తెలంగాణ పురపాలక చట్టం--2019 ప్రకారం ఎన్నికల కోసం నియమించబడిన ప్రత్యేక అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీవో), ఆసిఫాబాద్, ఈ విషయంపై ఆమెకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. అనంతరం ఆమె సమర్పించిన వివరణను పరిశీలించిన అధికారులు, పార్టీ విప్ ధిక్కరణ జరిగినట్టు నిర్ధారించారు. దీనిపై సంబంధిత చట్ట నిబంధనల ప్రకారం శ్రీమతి గుండా స్నేహను కౌన్సిలర్ పదవికి అనర్హురాలిగా ప్రకటిస్తూ 13వ వార్డు సభ్యత్వం నుండి తొలగించినట్లు అధికారిక ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ పరిణామంతో పురపాలక సంఘం రాజకీయ వర్గాల్లో చర్చలు జోరందుకున్నాయి. పార్టీ ఆదేశాలను అతిక్రమించిన ప్రజాప్రతినిధులపై చట్టపరమైన చర్యలు తప్పవని అధికార వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ఇదిలా ఉండగా, ఈ నిర్ణయంపై ఆమె తదుపరి న్యాయ పరమైన చర్యలకు సిద్ధమవుతున్నారనే సమాచారం ఉంది.

## 51 డివిజన్ కార్పొరేటర్ నీలి శ్రీనివాస్ (కాంగ్రెస్)కు ఘన సన్మానం



**మంచిర్యాల, 21, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి):** మంచిర్యాల పట్టణంలోని హైటెక్ సిటీలో గల అవర్ డ్రీమ్ ప్రాజెక్టు కార్యాలయంలో 51వ డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా ఎన్నికైన నీలి శ్రీనివాస్ ను మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గతంలో నీలి శ్రీనివాస్ సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు బీసీ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అతన్ని గుర్తించి కార్పొరేటర్‌గా అవకాశం ఇవ్వడం బీసీలుగా హర్షిస్తున్నామన్నారు.అలాగే రాబోయే రోజుల్లో నీలి శ్రీనివాస్ బీసీలకు వెన్నుదన్నుగా ఉంటూ రిజర్వేషన్ల సాధన ఉద్యమంలో తన వంతు పాత్రను పోషించాలని ఆకాంక్షిస్తున్నామని, అలాగే మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి రాజకీయాల్లో రాణించాలని కోరుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్,వేముల అశోక్,రామగిరి రాజన్నచారి, కీర్తి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## వైకల్యం విజయానికి అడ్డంకి కాదు

- దివ్యాంగుల పట్ల బాధ్యతాయుతంగా ఉండాలి

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి): దివ్యాంగులుగా జన్మించడం తప్పు కాదని, అలాంటి వారిని ప్రేమించలేని వ్యక్తులే అసలైన వికలాంగులని తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ దివ్యాంగుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి వారికి చేయూతనివ్వాలని ఆయన సూచించారు. వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఉన్న 30 మంది దివ్యాంగులకు స్కూటీల పంపిణీ కార్యక్రమం శనివారం పాత



మార్కెట్ యార్డ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ హాజరై లబ్ధిదారులకు స్కూటీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వైకల్యంతో ఎన్నో అవరోధాలు, కష్టాలు ఎదుర్కొంటూ జీవితాన్ని జయిస్తూ సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్న దివ్యాంగులకు మనమూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. దివ్యాంగులు వికలత్వ భావనతో ఉండకూడదని, ఆత్మస్థైర్యం, పట్టుదల, ప్రతిభతో వివిధ రంగాల్లో రాణించాలని సూచించారు. "దివ్యాంగుల్లో అమోఘ శక్తి దాగి ఉంటుందని, ఆ శక్తిని గుర్తించి ప్రోత్సహిస్తే వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు. "వైకల్యం విజయానికి అడ్డంకి కాదు. ప్రతిభ, ఆత్మవిశ్వాసం మనలను ముందుకు నడిపిస్తాయి" అని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ప్రెసిడెంట్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, పట్టణ కౌన్సిలర్లు, దివ్యాంగుల శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కుమారస్వామి అలంపూర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

గద్వాల ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఈ నెల 23న కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్ డి కుమారస్వామి అలంపూర్ ఆలయాలను సందర్శించనున్న నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.అలంపూర్ హెలిప్యాడ్ నుంచి అలంపూర్ ఆలయాల



వరకు వెళ్లే రహదారిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు.ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు,తీగలను వెంటనే సరిచేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అలంపూర్ పట్టణ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పురపాలక సంఘం అధికారులకు తెలిపారు.ప్రోటోకాల్ ప్రకారం అతిథి మర్యాదలు నిర్వహించడంతో పాటు, అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ,కేంద్ర మంత్రి పర్యటన సందర్భంగా శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.పోలీసుల గౌరవ వందనం సహా తమ శాఖ నుంచి చేయాల్సిన అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు,డీఎస్పీ మొగిలయ్య,ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస రెడ్డి మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 21 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని అయ్యప్ప కొండ, పద్మావతి కాలనీలో శనివారం శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవలాల్ మహరాజ్ 287వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్‌నగర్ కార్పొరేషన్ మేయర్ జి. మమత శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్ మరేపల్లి సురేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు సేవాలాల్ మహారాజ్ గిరిజన, బంజారా సమాజానికి ఆదర్శప్రాయుడిగా నిలిచారని కొనియాడారు. సమాజంలో నైతిక విలువలు, సేవాభావం, ఐక్యత, సామరస్యం, ధర్మబద్ధత వంటి



సద్గుణాలను పెంపొందించడంలో ఆయన చేసిన సేవలు స్మరణీయమని పేర్కొన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కార్పొరేటర్లు సువర్ణ కిషన్ నాయక్, దేప్లీ మేగ్యా నాయక్, సీబీ శ్రీపూజితతో పాటు కె. శేఖర్ నాయక్, ఆర్. శేఖర్ నాయక్, అంతిరాం నాయక్, ప్రతాప్, తిరుపతి నాయక్, రఘురామిరెడ్డి, ఆనంద్ కుమార్, అనిల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాష్ట్రాన్ని నంబర్‌వన్‌గా నిలపడం సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం

- వనపర్తిలో ఘనంగా సి.ఎం. కప్ రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా టోర్నమెంట్ ప్రారంభం

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రాన్ని క్రీడల్లో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలపడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో 'సి.ఎం. కప్ జోగులాంబ గద్వాల, కామారెడ్డి, కరీంనగర్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, మహబూబాబాద్, ఖమ్మం, మంచిర్యాల, ములుగు, మేడ్చల్, నిజామాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, వరంగల్ జిల్లాలతో పాటు ఆతిథ్య వనపర్తి జిల్లాల జట్లు పాల్గొన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 200 విద్యాభ్యాసం చేసి, ఇక్కడే క్రీడల్లో పాల్గొన్నారని గుర్తుచేశారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, గ్రామీణ, పట్టణ ప్రాంతాల క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడమే సి.ఎం. కప్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. సెపక్ తక్రా ఆసక్తికరమైన క్రీడ అని, ఇందులో ప్రతిభ









2వ ఎడిషన్ రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా టోర్నమెంట్' శనివారం అట్టహాసంగా ప్రారంభమైంది. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీల ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు జ్యోతి ప్రజ్వలన చేసి రాష్ట్ర క్రీడా పతాకాలను ఆవిష్కరించారు. టోర్నమెంట్ ప్రారంభానికి ముందు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్ ఆకట్టుకుంది. ఈ పోటీలలో హన్మకొండ, హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి, మందికి పైగా మహిళా, పురుష క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకోనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజా ప్రభుత్వ హయాంలో తొలిసారిగా క్రీడలకు బడ్జెట్‌లో రూ.700 కోట్లు కేటాయించడం సీఎం క్రీడా ప్రాధాన్యతకు నిదర్శనమన్నారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులను గుర్తించి అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థులు తమకు నచ్చిన క్రీడలో నైపుణ్యం సాధించి ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి వనపర్తిలోనే కనబరిచి రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రారంభమైన సెపక్ తక్రా మ్యాచ్‌ను ముఖ్య అతిథులు తిలకించారు. ఈ సందర్భంగా అతిథులను శాలువాతో సత్కరించారు. అంతర్జాతీయ స్థాయిలో రాణించిన హరిప్రసాద్ అనే యువ క్రీడాకారుడిని కూడా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, సెపక్ తక్రా రాష్ట్ర అసోసియేషన్ ప్రతినిధులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి మున్సిపల్‌లో బీజేపీదే నైతిక విజయం: డి. నారాయణ

- కాంగ్రెస్ డబ్బు పంపిణీతో ఫలితాలు ప్రభావితం చేశారనీ ఆరోపణ

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి): అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు 31 వార్డులకే పరిమితమయ్యాయని, బీజేపీ మాత్రం అన్ని 33 వార్డుల్లో పోటీ చేసిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి నారాయణ తెలిపారు. వనపర్తి పట్టణంలోని బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో జిల్లా అధ్యక్షులు డి. నారాయణ మాట్లాడారు. ఇటీవల జరిగిన వనపర్తి మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ఓటర్లు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను 33 వార్డుల్లో ఆశీర్వదించి కమలం గుర్తుపై ఓటు వేసినందుకు జిల్లా పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు 31 వార్డులకే పరిమితమయ్యాయని, బీజేపీ మాత్రం అన్ని 33 వార్డుల్లో పోటీ చేసిందని తెలిపారు. 17వ వార్డులో డి. నిర్మల నారాయణ 260 ఓట్ల మెజారిటీతో, 26వ వార్డులో ఎం. విజయసాగర్ 34 ఓట్ల తేడాతో గెలుపొందారని వెల్లడించారు. పదో తేదీ సాయంత్రం వరకు బీజేపీ అభ్యర్థులు దాదాపు 12 వార్డుల్లో గెలుపొందనున్నారని ఇంటెలిజెన్స్ సమాచారం వచ్చిందని, దీనితో కాంగ్రెస్ పార్టీ తెల్లవారుజామున 3 గంటల నుంచి 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేసి భారీగా డబ్బు పంపిణీ చేసిందని ఆరోపించారు. ఓటుకు రూ.4,000 నుంచి రూ.8,000 వరకు పంపిణీ చేశారని పేర్కొన్నారు. గెలవకపోతే అభివృద్ధి పనులు నిలిపివేస్తామని, సంక్షేమ పథకాలు ఆపేస్తామని ఓటర్లను బెదిరించారని



విమర్శించారు. అయితే కాంగ్రెస్ ఎక్కువ వార్డులు గెలిచినా బీజేపీదే నైతిక విజయం అని డి. నారాయణ స్పష్టం చేశారు. 4, 13, 24, 28, 29, 32 వార్డుల్లో స్వల్ప తేడాతో బీజేపీ అభ్యర్థులు ఓడిపోయారని తెలిపారు. ఓటమికి అధైర్యపడకుండా కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు అయ్యే వరకు ప్రజల పక్షాన నిరంతరం పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అసమ్మతి కౌన్సిలర్లు బీజేపీ వైపు రావాలనుకుంటే పార్టీ తలుపులు తెరిచి ఉన్నాయని తెలిపారు. రాబోయే రెండు నెలల్లో వనపర్తి పట్టణం, నియోజకవర్గంలో భారీగా చేరికలు ఉంటాయని, 2029 శాసనసభ ఎన్నికల్లో బీజేపీ విజయం లక్ష్యంగా కృషి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, 26వ వార్డు కౌన్సిలర్ ఎం. విజయ సాగర్, ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఆగపోగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో గుంట నక్క రాజకీయాలు..

- కాంగ్రెస్‌లో నిత్య నిరాశవాది
- గతంలో కల్లు వ్యాపారం కోసం బిఆర్ఎస్ తో చీకటి ఒప్పందాలు
- అగ్రవర్ణాలకు అమ్ముడుపోయిన వ్యక్తులు నాపై మాట్లాడటం హాస్యాస్పదం
- శ్రీనివాస్ గౌడ్, బి కృష్ణపై చీర్ల విజయ చందర్ ఘాటు దాడి

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్‌లో ఉంటూ సీనియర్ నాయకుడిని అంటూ చెప్పుకునే శ్రీనివాస్ గౌడ్ గుంట నక్కలా వ్యవహరిస్తున్నారని, అధినాయకుల మెప్పు కోసం తనపై అవాకులు చవాకులు చేస్తే రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెబుతామని చీర్ల విజయచందర్ ఘాటుగా హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, బి. కృష్ణ, వైస్ చైర్మన్ మధు గౌడ్, కదిరే రాములు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఇకపై ఇలాంటి ఆరోపణలను సహించబోమని స్పష్టం చేశారు. 2014లో వనపర్తిలో కాంగ్రెస్–బీజేపీ మధ్య జరిగిన అపవిత్ర ఒప్పందాలను తాను వ్యతిరేకించానని, బీసీ అభ్యర్థి కి మద్దతు తెలుపుతూ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ కు మద్దతు చేయడం జరిగిందని పేర్కొన్నారు. వ్యక్తిగత స్వలాభం కోసం రహస్య ఒప్పందాలు చేసుకున్న తీరు నచ్చకే తాను ఎదిరించానని, అందుకే అధిష్టానం తనను సస్పెండ్ చేయలేదని, పార్టీకీ చేసిన సేవలను గుర్తించి మరోసారి పార్టీ టికెట్ ఇచ్చి పార్టీ అధ్యక్ష పదవి కట్టబెటారనీ తెలిపారు. శ్రీనివాస్ గౌడ్ కల్తీ కల్లు వ్యాపారం కోసం పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. గతంలో బిఆర్ఎస్‌తో చీకటి ఒప్పందాలు చేసుకుని హైదరాబాద్‌లో ఆ పార్టీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన ఘనత కూడా ఆయనకేనని విమర్శించారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి గ్రాఫ్ తగ్గిందని విషం చిమ్మిన వారు, ఇప్పుడు నకిలీ ప్రేమ చూపుతున్నారని ఎద్దేవా చేశారు. ఎన్ని పదవులు ఉంటే అన్నీ తనకే కావాలనుకునే అవకాశవాది శ్రీనివాస్ గౌడ్ అని దుయ్యబట్టారు. అధికారం లేని సమయంలో నిబద్ధతతో నిరంతరం పార్టీకి పనిచేసిన



సీనియర్ నాయకులు ఎటుపోవాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుడు బ్రహ్మంపై రౌడీయిజం ప్రదర్శించారని, అయిన బ్రహ్మం పార్టీ కోసం నోరు మెదపలేదని, ముందొకటి వెనకోటి మాట్లాడే శ్రీనివాస్ గౌడ్ నీచ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. బీజేపీని నాశనం చేసి, స్వలాభం కోసం పార్టీని భ్రష్టుపట్టించిన బి.కృష్ణ ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరి అదే ధోరణి కొనసాగిస్తున్నారని ఆరోపించారు. 2014 చైర్మన్ ఎన్నికలో చైర్మన్ అభ్యర్థిగా ఉన్న నువ్వు లోకనాథ్ రెడ్డి కీ 1 కోటి రూపాయలకు అమ్ముడుపోయింది నిజం కాదా..? అని ప్రశ్నించారు. నువ్వ నా గురించి మాట్లాడేదనీ నువ్వు బి కృష్ణ వి కాదనీ బ్రోకర్ కృష్ణవి అని, గతంలో బీజేపీ కార్యాలయం కోసం రూ.30 లక్షల విలువైన స్థలాన్ని కొనుగోలు చేసి రూ.80 లక్షలకు బీజేపీ పార్టీకి అమ్మిన బ్రోకర్ కృష్ణేనని ఆరోపించారు. ఇది గ్రహించిన బీజేపీ అధిష్టానం నిన్ను సస్పెండ్ చేసే ఆలోచనలో ఉన్నపుడు గతి లేక కాంగ్రెస్ పార్టీ లో చేరవనీ, నువ్వ నన్ను విమర్శించేదనీ అని ఘాటుగా బదులిచ్చారు. కల్తీ కల్లు తయారు చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్న మధు గౌడ్ కూడా తనపై మాట్లాడటం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. అధికారం లేని సమయంలో కదిరే రాములు ఏనాడు కాంగ్రెస్ పార్టీ కోసం చురుకుగా పనిచేయలేదని, గతంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డిని వ్యతిరేకించిన వ్యక్తి ఇప్పుడు బీరాలు పలుకుతున్నాడని విమర్శించారు. మరోసారి తనపై అనవసర వ్యాఖ్యలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తాను ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీకి నిబద్ధతతో పనిచేశానని, పదవులు లేదా డబ్బు కోసం ఎప్పుడూ పాకులాడలేదని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు రవి సాగర్, కృష్ణబాబు, మతీన్, రాజు, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాస్ఫూర్తితో సీఎం కప్-2025 ఆరంభం!

- మహబూబ్‌నగర్ వేదికగా రాష్ట్ర స్థాయి పోటీలు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 21 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లా క్రీడా మైదానంలోని ఇండోర్ స్టేడియంలో 2వ ఎడిషన్ రాష్ట్ర స్థాయి సీఎం కప్–2025 (బాక్సింగ్, నెట్‌బాల్) పోటీలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన క్రీడాకారులు పోటీల్లో పాల్గొని క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రభుత్వ సలహాదారు (క్రీడలు) జితేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపి మిథున్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, క్రీడలు కేవలం



శారీరక దృఢత్వానికే పరిమితం కావని, మానసిక స్థైర్యం, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సమయపాలన, సహనశక్తి వంటి విలువలను పెంపొందించే సాధనమని పేర్కొన్నారు. సీఎం కప్–2025 రాష్ట్ర స్థాయి పోటీలు యువ క్రీడాకారులకు తమ ప్రతిభను చాటుకునే గొప్ప వేదికగా నిలుస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అపారమైన ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం అందిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహబూబ్‌నగర్ జిల్లా పేరును గర్వంగా నిలబెట్టగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్ల రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ధనుంజయ్ గౌడ్, బొంబాయి నర్సింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, గోపాల్ యాదవ్, చిన్న వీరయ్య, డీవైఎస్ఓ శ్రీనివాస్, క్రీడా అధికారులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకుల భవన నిర్మాణం మార్చి 15లోపు పూర్తి చేయాలి

- మిగిలిన పనులు వెంటనే ముగించాలి : అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 21 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ పట్టణంలోని బోయపల్లి ప్రాంతంలో రూ.20 కోట్ల అంచనాతో నిర్మాణంలో ఉన్న మైనారిటీ గురుకుల పాఠశాల భవన పనులను వేగవంతం చేసి, మిగిలిన పనులను మార్చి 15 నాటికి పూర్తి



చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశించారు. శనివారం ఆయన నిర్మాణ స్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. అకడమిక్ బ్లాక్, డార్మిటరీ, డైనింగ్ కమ్ కిచెన్ మరియు ప్రిన్సిపాల్ క్వార్టర్ నిర్మాణ పనులు పూర్తయినప్పటికీ, డార్మిటరీలో ఇంకా కొన్ని పనులు మిగిలి ఉన్నాయని గమనించారు. విద్యార్థుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని పనుల్లో ఎటువంటి ఆలస్యం లేకుండా నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులతో పాటు కాంట్రాక్ట్ ఏజెన్సీ ప్రతినిధులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పాఠశాల ప్రారంభానికి ముందే అన్ని సౌకర్యాలు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## బాలభవన్ పరిశుభ్రతపై అదనపు కలెక్టర్ ఆదేశాలు

- చెత్త తొలగింపు, వస్తువుల సంరక్షణపై స్పష్టమైన సూచనలు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 21 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ పట్టణంలోని బాలభవన్‌ను రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ శనివారం పరిశీలించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్‌తో కలిసి ఆయన అక్కడి పరిస్థితులను సమీక్షించారు. బాలభవన్ ప్రాంగణంలో వృథాగా పెరిగిన మొక్కలు, పేరుకుపోయిన



చెత్తను వెంటనే తొలగించాలని మహబూబ్‌నగర్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచి, పిల్లలకు అనుకూల వాతావరణం కల్పించాలని సూచించారు. అలాగే బాలభవన్‌కు చెందిన సామగ్రి దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పిల్లల అభివృద్ధికి ఉపయోగపడే ఈ కేంద్రం సక్రమంగా పనిచేయాలంటే పరిశుభ్రతతో పాటు వస్తువుల సంరక్షణ కూడా ముఖ్యమని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

## గ్రూప్-2లో విజయం సాధించిన జి.శేఖర్ డిప్యూటీ తహసిల్దార్‌గా బాధ్యతల స్వీకారం

ఇటిక్యాల ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి): వనపర్తి జిల్లా,గోపాల్‌పేట మండలం,లక్షింపల్లి గ్రామానికి చెందిన జి.శేఖర్ గ్రూప్–2 పరీక్షలో విజయం సాధించి డిప్యూటీ తహసిల్దార్‌గా ఎంపికయ్యారు.సెప్టెంబర్ 2025లో ఫైనల్ సెలెక్షన్ పొందిన ఆయన,అక్టోబర్ 18, 2025న సీఎం.రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పోస్టింగ్ లెటర్‌ను స్వీకరించారు.అక్టోబర్ 24, 2025న జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మొదటిసారి బాధ్యతలు చేపట్టిన జి.శేఖర్,ఒక నెల పాటు సెక్షన్‌లో పనిచేశారు.అనంతరం ల్యాండ్ సర్వే విభాగంలో ఒక నెల సేవలందించారు.ఉండవెల్లి మండలంలో జీపీఓగా ఒక నెల పాటు విధులు నిర్వర్తించారు.తరువాత ఆర్ఐ ట్రైనింగ్‌లో భాగంగా ఎర్రబెల్లి మండలం లో రెండు వారాలు,మల్దకల్ మండలంలో మరో రెండు వారాలు పనిచేశారు. 09-02-2026న ఇటిక్యాల మండలంలో డిప్యూటీ తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు.ఫిబ్రవరి 21, శనివారం షాబాద్ గ్రామంలో జీపీఓ నరసింహులతో కలిసి కుటుంబ సభ్యుల ధృవపత్రాలు,ఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మార్వో కార్యాలయంలో నూతన డిప్యూటీ తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రజలకు త్వరితగతిన,పారదర్శకంగా సేవలు అందించేందుకు కృషి చేస్తానని జి.శేఖర్ తెలిపారు.భూ సమస్యలు,ఆదాయ ధృవపత్రాలు,పాస్‌బుక్‌లు మరియు ఇతర రెవెన్యూ సంబంధిత సేవలను సమర్థవంతంగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు.



## అగ్ని పర్వతాన్ని తలపించిన బారి అగ్ని ప్రమాదం



ఐజ (ప్రజా జ్యోతి) 21 ఫిబ్రవరి :అలంపూర్ అయిజ పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి కి సంబంధించిన కొన్ని కోట్ల రూపాయల విలువైన పరమేశ్వర్ డ్రిప్ ఫ్యాక్టరీ పూర్తిగా మంటల తాకిడికి దగ్ధమైంది.ఈ దుర్ఘటన తెలుసుకున్న ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు అయిజ మండల బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వావిలాల రంగారెడ్డి అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్ తక్షణం స్థలానికి చేరుకున్నారు.



బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ప్రతాప్ రెడ్డిని,కుటుంబ సభ్యులను పరామర్శించి, మంటల్లో దగ్ధమైన ఫ్యాక్టరీని స్వయంగా పరిశీలించారు.ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ..కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు కష్టపడి నిర్మించిన ఈ ఫ్యాక్టరీ మంటలకు బలైపోవడం అతి బాధాకరం.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా అలంపూర్ నియోజకవర్గంలో అగ్నిమాపక ఫైర్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని అధికారులను కోరుతున్నాము.

# యూరియా యాప్‌తో రైతులను ఇబ్బందులు పెడుతున్న ప్రభుత్వం

- ఇలాగే కొనసాగితే ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని ప్రభుత్వానికి డిమాండ్
- తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి రాములు



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి) :** యూరియా యాప్ తో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఒక ప్రకటన ద్వారా తెలంగాణ రైతు సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి రాములు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా వలన రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. కేంద్రాల అధికారులు సమయం కేటాయించి బుకింగ్ చేస్తున్నారని ఆ సమయంలో ఓటీపీలు పంపి సబ్మిట్ చేసే సమయానికి నిలువలు సున్న చూపుతున్నారని నిమిషాల సమయంలోనే యూరియా నీలువలు ఖాళీ అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు సెల్ ఫోన్ పట్టుకొని యాప్ అర్థం కాక దిక్కులు చూస్తున్నారని గత ఖరీఫ్ లో కూడా వీడియో కోసం నాన్న అవస్థలు పడ్డారని ఇప్పుడు యాప్ పెడితే ఇబ్బందులు తగ్గుతాయని రబి సీజన్లో కూడా రైతులు యూరియా కోసం అవస్థలు పడుతున్నారని కొంతమంది రైతులకు స్మార్ట్ ఫోను లేక ఉన్నవారికి అర్థం చేసుకోక నిరక్షరాశులయిన రైతుల యూరియా విధానాన్ని కష్టాలు పడుతున్నారని అందువల్ల రైతులకు సరిపడా యూరియా పిఏసి ఎస్ కేంద్రాల్లో అందుబాటులో ఉంచి వారి ఇబ్బందులను తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ వ్యవస్థ ఇలాగే కొనసాగితే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకలు చేస్తామని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము.

# శ్రీ భద్రకాళీ దేవాలయంలో ఆర్‌టీఐ కమిషనర్ ప్రత్యేక పూజలు






**హనుమకొండ ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవాలయంను ఈ రోజు ఉదయం తెలంగాణ రాష్ట్ర ఆర్‌టీఐ కమిషనర్ శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆదిశంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించుకుని అనంతరం గర్భగుడిలో ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజా కార్యక్రమం అనంతరం ఆలయ స్నపన మండపంలో అర్చకులు, వేదపండితులు మహాదాశీర్వచనం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు. అని రామల సునీతకార్యనిర్వహణ ఆధికారి, సహాయ కమిషనర్ తెలియచేశారు.

# యూరియా యాప్‌తో రైతులకు అగ్ని పరీక్ష

- యూరియా యాప్ వైఫల్యంపై బిజెపి మండల ఎస్సీ మోర్చా ఆగ్రహం



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) :** యూరియా సరఫరాలో పాదదర్శకత పేరుతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ రైతులకు వరంగా కాక భారంగా మారిందని బిజెపి మండల ఎస్సీ మోర్చా చదిరం రాకేష్ తీవ్రంగా మండిపడ్డారు మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆదేశాల మేరకు జరిగిన విలేకరుల సమావేశంలో రాకేష్ మాట్లాడుతూ, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు హింగే శ్రీకాంత్ చేసిన వాక్యాలను ఖండిస్తూ, యాప్ అమలులో ఉన్న లోపాలను దాచిపెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేస్తున్నప్పటికీ సరఫరా ఆలస్యం అవుతుందని కొందరు రైతులు పలుమార్లు రైతు వేదికల చుట్టూ తిరగాల్సి వస్తుందని తెలిపారు. యాప్ ప్రచారం గట్టిగా చేస్తున్నారు కానీ రైతులకు యూరియా మాత్రం దొరకడం లేదు"అని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో నెట్వర్క్ సమస్యలు సర్వర్ డౌన్ అవ్వడం ఓటిపి రాకపోవడం వంటి కారణాలతో రైతులు రోజులు తరబడి తిరుగుతున్నారని ఆరోపించారు. పంటల కీలక దశలో యూరియా కోసం రైతులు రైతు వేదికల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న దృశ్యాలు ఆందోళనకరమని పేర్కొన్నారు. పంటలేమో ఎండిపోతున్నాయి యాప్ మాత్రం తిరుగుతోంది"మండలంలోని ఒక చిన్న రైతు ఆవేదన వ్యక్తం చేస్తూ మూడుసార్లు యాప్ లో నమోదు చేసాం ప్రతి సారి ఏదో లోపం చూపిస్తుంది పంటకు ఇప్పుడే ఎరువు అవసరం ఆలస్యం అయితే నష్టం మాది"అని వాపోయాడు మరో వృద్ధ రైతు మాట్లాడుతూ, మాకు స్మార్ట్ ఫోన్ లేదు పిల్లలపై ఆధారపడాల్సి వస్తోంది యాప్ లేకుండా యూరియా ఇవ్వమంటే ఇవ్వడం లేదు"అని తెలిపారు. బిజెపి మండల ఎస్సీ మోర్చా చదిరం రాకేష్ మాట్లాడుతూ, ఎస్సీ ఎస్టీ మరియు చిన్న రైతులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం నేల మీద పరిస్థితులు తెలుసుకోకుండా డిజిటల్ గణంకాలతో మాయ చేస్తోందని ఆరోపించారు. కొరత లేదంటే క్యూలు ఎందుకు..?"రాష్ట్రంలో యూరియా కొరత లేదని చెబుతున్నారు అయితే రైతు వేదికల వద్ద కనిపిస్తున్న క్యూలు ఏంటి..? సర్వర్ సమస్యలే అయితే వెంటనే పరిష్కారం ఎందుకు చూపడం లేదు..? అని ప్రశ్నించారు. బ్లాక్ మార్కెటింగ్ అరికట్టాల నే పేరుతో రైతులపై అదనపు భారం మోపడం సరికాదని యాప్ లో లోపాలు సరి చేసే వరకు యాప్ లైన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేదంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

# కాకతీయ వన విహార్‌ను సందర్శించిన అల్టి ట్యాడ్ విద్యార్థులు





**ఎల్కతుర్తి ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండలంలోని అల్టి ట్యాడ్ హై స్కూల్ విద్యార్థులు కాకతీయ వనవిహార్ ను విద్యా విహారంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు విద్యార్థులకు అటవుల ప్రాముఖ్యత అటవీ సంపద ప్రయోజనాలు మరియు సంరక్షణ అవసరం పై విస్తృతంగా అవగాహన కల్పించారు. సుమారు 89 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న కాకతీయ వనవిహార్ లో అనేక రకాల ఔషధ మొక్కలు విభిన్న జాతుల చెట్లు మరియు విశాలమైన లోటస్ పాండ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ప్రకృతి మధ్యలో విద్యార్థులు సంచరిస్తూ వృక్షజాలం పక్షిజాలం జీవ వైవిధ్యం గురించి తెలుసుకున్నారు. పిల్లల కోసం ఏర్పాటుచేసిన ఆట వస్తువులు వారికి ఆనందాన్ని కలిగించాయి. సెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, అ టవులు భూమికి ఊపిరితిత్తులవంటివని అవి ఆక్సిజన్‌ను గ్రహించడం ద్వారా గాలి కాలుష్యాన్ని తగ్గిస్తాయని వివరించారు. అ టవులు వర్షాపాతం సమతుల్యతకు దోహదపడటమే కాకుండా భూక్షయాన్ని అరికట్టి నేల సారాన్ని కాపాడుతాయని తెలిపారు. అడవులు తగ్గిపోవడం వల్లే వన్యప్రాణులు నివాసాలను కోల్పోయి గ్రామాల వైపు వస్తున్నాయని కనుమరుగవుతున్న జంతు జాతులను రక్షించడం మనందరి బాధ్యత అని చెప్పారు. ప్రతి ఒక్కరూ చెట్లు నాటడం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం నేటి వనరులను సంరక్షించడం ద్వారా అ టవులను కాపాడాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ పుస్కూరి కార్తీక్ రావు మాట్లాడుతూ, చిన్ననాటి నుంచే పిల్లల్లో పర్యావరణం పై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అటవుల వల్ల మనకు వర్షాలు ఔషధ సంపద కలప పండ్లు తేనె వంటి అనేక సహజ వనరులు లభిస్తాయని తెలిపారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలను ఫారెస్ట్ డిపార్ట్మెంట్ మరింతగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ప్రకృతి పరిరక్షణ పై చైతన్యం పొందారు. అ టవుల ప్రాధాన్యం గాలి కాలుష్య నియంత్రణ వర్షపాతం సమతుల్యత జీవ వైవిధ్య పరిరక్షణ భూక్షయం నివారణ వన్యప్రాణుల రక్షణ వంటి అంశాల్లో కీలకమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు, పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, ఉపాధ్యాయులు మమత, స్వప్న, కావ్య, కవిత, అనూష, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభల్లో విప్లవ ఘనత భాష బోయిన సంతోష్

**రెండోసారి రాష్ట్ర సమితికి ఉట్కూరి ప్రణీత్ గౌడ్ ఎన్నిక**



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి) :** నిజాంబాద్ లో ఘనంగా నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు విద్యార్థి ఉద్యమ చరిత్రలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికాయి. ఫిబ్రవరి 18, 19, 20, తేదీలలో జరిగిన ఈ మహాసభల్లో ఎల్కతుర్తి మండలానికి చెందిన యువ విద్యార్థి ఉద్యమ నాయకులు భాష బోయిన సంతోష్, ప్రణీత్ గౌడ్ రెండోసారి రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నిక కావడం మండలానికి జిల్లా విద్యార్థి ఉద్యమానికి గర్వకారణంగా నిలిచింది

**విద్య హక్కు కోసం నిరంతర పోరాటం భాష బోయిన సంతోష్ :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన భాషబోయిన సంతోష్ గత కొన్నేళ్లుగా విద్యార్థి ఉద్యమంలో అహర్నిశలు శ్రమిస్తూ విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతున్నారు గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు విద్యార్థి సమస్యలపై గలమెత్తి ఉద్యమాన్ని బలోపేతం చేశారు. మండల కమిటీ సభ్యునిగా ప్రారంభమైన ఆయన ప్రయాణం జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ రాష్ట్రస్థాయికి ఎదగడం ఆయన అంకితభావానికి నిదర్శనం.

హాస్టల్ సమస్యలు ఫీజు బకాయిలు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కార్పోరేట్ విద్యాసంస్థల అక్రమాలపై నిరంతరంగా పోరాటాలు నిర్వహించారు. విద్యార్థి సమస్యలపై పోరాడినందుకు ఆయన పై పలు అక్రమ కేసులు నిర్బంధం ఒక క్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు సైతం తనపై ప్రయోగించడం ఆయన ఉద్యమ జీవితం ఎంత తీవ్రంగా సాగిందో చూపిస్తుంది. విద్యా హక్కు రాజ్యాంగబద్ధమైన హక్కు అనే అవగాహనతో విద్యార్థుల గొంతుకగా నిలుస్తూ సామాజిక న్యాయం కోసం పోరాటపంతాను కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ రాష్ట్ర స్థాయిలో రెండోసారి ఎన్నిక కావడం విశేషం. అలాగే ఆయన తండ్రి భాషబోయిన వీరప్ప తాడిత, పీడిత, వర్గాల సమసమాజ స్థాపన కోసం పోరాడుతూ అమరుడైన ఉద్యమకారుడు. ఆ ఉద్యమ వారసత్వాన్ని పూర్తిగా తీసుకొని సంతోష్ విద్యార్థి ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తున్నారు

**సిద్ధాంత నిబద్ధతకు ప్రతీక ఉట్కూరి ప్రణీత్ గౌడ్ :** మండల కేంద్రంలోని గోపాల్పూర్ గ్రామానికి చెందిన ఉట్కూరి ప్రణీత్ గౌడ్ గత 12 సంవత్సరాలుగా విద్యార్థి ఉద్యమంలో సక్రియంగా పాల్గొంటూ గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎదిగారు.

విద్యార్థి హక్కులు సమాన విద్యా అవకాశాలు సామాజిక న్యాయం కోసం ఆయన నిర్వహించిన పోరాటాలు విశేష గుర్తింపు పొందాయి. సిద్ధాంతాల పట్ల అంకితభావంతో ఉద్యమంలోనే జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకొని ఆదర్శ వివాహం చేసుకోవడం ఆయన జీవన విధానానికి నిదర్శనం ప్రస్తుతం ఆయన ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు ఆయన తండ్రి ఉట్కూరి రాములు ఉద్యమకారుడిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యునిగా మరియు రైతు సంఘం రాష్ట్ర నాయకుడిగా పనిచేస్తుండడం కుటుంబం ఉద్యమ పూర్వపరాలను తెలియజేస్తుంది

**ఎల్కతుర్తి మండలానికి గర్వకారణం విప్లవస్ఫూర్తికి నాంది :** మండలానికి చెందిన ఇద్దరు యువ నాయకులు రాష్ట్ర సమితిలో రెండోసారి ఎన్నిక కావడం యువతలో సామాజిక చైతన్యాన్ని ప్రతిబింబిస్తుంది ఇది కేవలం వ్యక్తిగత విజయమే కాకుండా గ్రామీణ ప్రాంతాల నుండి విప్లవ భావజాలంతో ఎదుగుతున్న విద్యార్థి ఉద్యమానికి గుర్తింపు విద్యను వ్యాపార వస్తువుగా మార్చే శక్తులపై సామాజిక సమానతలను పెంపొందించే విధానాలపై మరింత దృఢంగా పోరాడుతూ విద్యార్థి యువజన శక్తిని సమీకరించి రాష్ట్రవ్యాప్తంగా ప్రభావవంతమైన ఉద్యమాలు చేపట్టాలని మహాసభలు పిలుపునిచ్చాయి. వీరి నాయకత్వంలో విద్యార్థి ఉద్యమం మరింత బలపడాలని సమాన విద్యా హక్కు సాధన దిశగా విప్లవ పోరాట పంత కొనసాగాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# అంధ పాఠశాల విద్యార్థులకు విజ్ డమ్ హై స్కూల్ విద్యార్థుల లక్ష రూపాయల విరాళం






**నర్సంపేట ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట హైదరాబాదులోని సోచ్ ఫౌండేషన్ వారి ఇట్రాడో అంధుల పాఠశాలకు విజ్ డమ్ హై స్కూల్ విద్యార్థులు1లక్ష 13 వేల విరాళాన్ని అందజేసినట్లు పాఠశాల డైరెక్టర్ జావేద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సోచ్ ఫౌండేషన్ ప్రతినిధి మాట్లాడుతూ తాము గుడ్డి వారిని ఆదరిస్తూ తమ పాఠశాలలో వారికి బ్రెయిలీలిపి తో పాటు, క్రీడలు, సంగీతం, నాట్య కళల్లో శిక్షణను అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించడం గర్వనీయం. సమాజంలో పుట్టు గుడ్డి వారు నిరాదరణకు గురవడం మనకు తెలిసిందే. కానీ వారిని మేము అక్కున చేర్చుకుని వారిలోని నైపుణ్యతను గుర్తించి వారికి తర్ఫీదును ఇస్తున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధి తెలిపారు. ప్రస్తుతం దేవుడిచ్చిన అందమైన కళ్ళు గలవారు ముఖ్యంగా విద్యార్థులు చూపును కోల్పోవడం బాధ కలిగిస్తుందని వారు ఆవేదనను వెలుబుచ్చారు. దీనికి కారణం తల్లిదండ్రులు తమ ఐదుసంవత్సరాల లోపు చిన్నారులకు భోజనం చేస్తున్న సమయంలో ఏడవకుండా మొబైల్ ఫోన్లను అత్యధికంగా ఇవ్వడమే ప్రధాన కారణంగా తెలియజేశారు. తర్వాత 6 నుండి 15 సంవత్సరాలలోపు విద్యార్థులు ఆటపాటల్లో కాకుండా ఫోన్లతో కాలక్షేపం చేయడం, వాటిలో క్రీడలు తదితర విషయాలను అధికంగా చూడడం ప్రధాన కారణంగా తెలియజేశారు. ఫోన్లను, టీవీలను పిల్లలు అధికంగా చూడడం వలన కంటిలోని రెటీనా క్షీణించి, కంటి నరాలు పాడయిపోయి శాశ్వతంగా చూపు కోల్పోతుందని వారు తెలిపారు. బంగారు భవిష్యత్తు గల ఇలాంటి పిల్లలు తమ అంధ పాఠశాలలో చేరడం బాధ కలిగిస్తుందని తమ ఆవేదనను వ్యక్తపరిచారు. ఇలాంటి విషయాలు పిల్లలకు తెలియజేయాల్సిన తల్లిదండ్రులు సైతం మొబైల్ ఫోన్లతో గడపడం బాధాకరమని వారు తెలిపారు. దయచేసి తల్లిదండ్రులు తమ పిల్లలకు మొబైల్ ఫోన్ల నుంచి దూరంగా ఉంచాలని, వారితో స్నేహం చేస్తూ ఫోన్, టీవీ తదితర వాటిని అధికంగా చూడడం వలన జరుగు నష్టాలను వివరించి చెప్పాలని, తద్వారా మన అందమైన కళ్ళను కాపాడుకోవచ్చని,కళ్ళు లేనిదే ఈ అందమైన సృష్టిని మనం వీక్షించలేమని,తమ తల్లిదండ్రులను సైతం కళ్ళతో చూడలేరని తమ తమ పిల్లలకు విడమరిచి చెప్పాలని విన్నవించుకున్నారు. ఆ భగవంతుడు కల్పించిన చూపును కాపాడుకోవాలన్నారు. మొబైల్ ఫోన్లను అత్యధికంగా వాడడం వల్ల రేడియేషన్ తో మెదడులోని నరాలు క్షీణించి,మెదడు మొద్దుబారిపోయి అనేకమంది మానసిక రుగ్మతలకు గురవుతున్నారని వారు తెలియజేశారు. తమ పాఠశాలకు విజ్ డమ్ విద్యార్థులు 1 లక్ష 13 వేల విరాళాన్ని సేకరించి అందించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పాఠశాల విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, సేవా గుణం లో సైతం ముందు ఉండడం గర్వనీయమని వారు తెలియజేశారు. ప్రతీ సంవత్సరం మా అంధ పాఠశాలకు విరాళాలు అందిస్తూ మీలాంటి వారికి మేమున్నామనే భరోసాను కల్పించడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. ఆ భగవంతుడు పిల్లలకి, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, బంగారు భవిష్యత్తునిస్తున్న ఉపాధ్యాయులకు,బోధనేతర సిబ్బందికి ఎల్లవేళలా ఆయురారోగ్యాలు కల్పించాలని ఇట్రాడో పాఠశాల విద్యార్థులు మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, అకాడమిక్ ఇంచార్జి నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్,ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తాన, వీరభద్రయ్య,హారిక, ప్రశాంత్ కుమార్, రియాజ్,రాజేష్, పృధ్వి, అరుణ,యాస్మిన్ లతోపాటు ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21,(ప్రజా జ్యోతి) :** హనుమకొండ 11వ డివిజన్ పరిధిలో నిర్మాణంలో ఉన్న మున్నూరు కాపు సంఘ భవన పనులను శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని అధికారులకు ఆయన స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎక్కడ కూడా నాణ్యతలో రాజీ పడకుండా, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని సూచించారు. భవన నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్న తీరుపై కాపు సంఘ ముఖ్య నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. గ్రౌండ్ లెవల్ పనులు పూర్తయిన నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణాన్ని ప్రణాళికాబద్ధంగా కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు భవన కమిటీ కన్వీనర్ ఇ.వి. శ్రీనివాస్ రావు, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ విజయలక్ష్మి సురేందర్, కాపు నాయకులు కట్కం పెంటయ్య, గైనెని రాజన్, ఏనుగుల రాంప్రసాద్, కనుకుంట్ల రవికుమార్, వెంకటేశ్వర్లు, పాటి శ్రీనివాస్ మాడిశెట్టి రమేష్, రాజకుమార్, మహేందర్, ఆర్ ఒ బి ఏఈ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవము

**ఇంచార్జ్ హెచ్ఎం బాబురావు**



**రాయపర్తి ఫిబ్రవరి 21 ప్రజాజ్యోతి :** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయపర్తి మండలంలోని జడ్పీహెచ్ఎస్ కొత్తూరు పాఠశాలలో త్రిభాషా నిలయాన్ని శనివారం పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం బాబురావు ప్రారంభించడం జరిగింది. దీనిని విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అందరూ సందర్శించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బాబురావు మాట్లాడుతూ భాషా నిలయము విద్యార్థుల ప్రతిభను, సృజనాత్మకతను వెలికి తీసే విధంగా ఉందని అభినందించారు.

**బాధిత కుటుంబనికి అండగా ఫౌండేషన్ చైర్మన్**


# పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**– 50 కేజీల బియ్యం 5 కేజీల నూనె అందజేత**



**రాయపర్తి ఫిబ్రవరి 21 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిర్మలాయాపల్లి గ్రామంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు మేడ మారయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఈ రోజు వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రవెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో'50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుల పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన స్థానిక సర్పంచ్ బరిగేలా బాబు, మాజీ సర్పంచ్ గజావెల్లి ప్రసాద్ పార్టీ ముఖ్య నాయకులు పరుపాటి రవీందర్ రెడ్డి, గాడిపెల్లి రాములు, తాటికాయల కేతమ్మ, పార్టీ ముఖ్య నాయకులు వశపాక మారయ్య, వశపాక కుమారస్వామి,దొంతారాబోయిన యాదగిరి, గుడి మహేందర్ రెడ్డి, బక్క ఎల్లయ్య, దోకుడు సొమెందర్, చిన్న యాకయ్య, వశపాక బాబు, విజయ్, రాజు స్థానిక నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి



**రాయపర్తి ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సూర్య తండా గ్రామంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు బానోత్ బిక్షపతి సోదరుని కూతురు మాధురి – సురేష్ వివాహ వేడుకలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్,సోషల్ మీడియా అధ్యక్షులు అశ్రఫ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి

## – మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి

హాలియా,ఫిబ్రవరి20(ప్రజా జ్యోతి)
నూతనంగా గెలిచిన మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు మున్సిపాలిటీ అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలని మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి సూచించారు.శుక్రవారం మున్సిపల్ నూతన పాలకవర్గ సభ్యులు



హైదరాబాదులో మాజీ సిఎల్పీ నేత జానారెడ్డి ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారిని శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా సమస్యలు పరిష్కారంలో కౌన్సిలర్లు ముందుండి పని చేయాలని సూచించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి,వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,కూన్ రెడ్డి కృష్ణారెడ్డి,మందా నర్సిరెడ్డి, కుకడాల ఆంజనేయులు,మంద నరేందర్ రెడ్డి, కొమ్మనబోయిన చంద్రశేఖర్,పెద్దిరెడ్డి ఉపేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు తదితరులు ఉన్నారు.

# హెచ్చరికలేని మోరీల తవ్వకం

## నడిరోడ్డుపై కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, గుంతల్లో పడి వాహనదారులకు తీవ్ర గాయాలు

## ఒకరి పరిస్థితి విషమం

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రోడ్డు ప్రమాదం జరిగిందంటూ స్థానిక ప్రజల ఆగ్రహం

తుంగతుర్తి, ఫిబ్రవరి 20,(ప్రజా జ్యోతి):
మండల కేంద్రంలో నీ ప్రధాన రహదారిపై సిరి ఫంక్షన్ హాల్ వద్ద మోరీల నిర్మాణం కోసం కాంట్రాక్టర్ తవ్వకాలు చేపట్టాడు. అయితే





పనుల సమయంలో ఎలాంటి హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టర్లు లేదా భద్రతా సూచనలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదం చోటుచేసుకుంది. అందులో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా మారిన ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసు కుంది. మొదటగా మండల పరిధిలోని రామన్నగూడెం తండాకి చెందిన గుగులోతు లచ్చిరాం, కొత్తగూడెం కు వెళ్తుండగా గుంతలో పడగా పరిస్థితి విషమంగా మారింది. స్థానికులు చూసి వెంటనే ప్రభుత్వాస్పత్రికి చికిత్స నిమిత్తం 108లో తీసుకువచ్చారు. విషయాన్ని ఎస్ఐ క్రాంతికుమార్ కు తెలియడంతో ఆస్పత్రికి వచ్చి పరిస్థితి విషమంగా ఉండడంతో 108 అంబులెన్స్ లో సూర్యాపేటకు తరలించారు. మరో వ్యక్తి వెంపటికి చెందిన సన్నాయిల శ్రీను గుంతలో పడి స్వల్ప గాయాలయ్యాయి. రోడ్డు కాంట్రాక్టర్ ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందంటూ స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

# వెంకటేశ్వర కాలనీ ఆధ్వర్యంలో కౌన్సిలర్ ప్రమీల రాములు సన్మానం

మోత్కూరు ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ పట్టణంలోని వెంకటేశ్వర కాలనీ



వారి ఆధ్వర్యంలో కొత్తగా ఎన్నికైన కురుమిళ్ళ ప్రమీల రాములు, ని ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో రెండో వార్డు కౌన్సిలర్‌గా విజయం సాధించిన ఆమెను కాలనీ ప్రజలు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రమీల రాములు కృషి చేయాలని ఆకాంక్షించారు. వార్డు అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యల పరిష్కా రానికి తమ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. కౌన్సిలర్ ప్రమీల రాములు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి గెలిపించిన వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఇంటి సమస్య తన సమస్యగా భావించి పరిష్కారం కోసం కృషి చేస్తానని, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం ఉండేలా ముందుకు సాగుతాననీ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండగోని రామచంద్ర గౌడ్, జయపాల్ రెడ్డి, మొగుళ్ళపల్లి సోమయ్య, వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాలనీ మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం

## నాగార్జునసాగర్‌లో జిల్లా ప్యానెల్ టీం తనిఖీలు

## పాఠశాలల్లో అభ్యసన సామర్థ్యాల పెంపునకు

## జిల్లా స్థాయి బృందం పర్యవేక్షణ

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి:
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా నాణ్యతను పెంచడం మరియు మౌలిక వసతులను మెరుగుపరచడమే ధ్యేయంగా జిల్లా స్థాయి ప్యానెల్ ఇన్స్పెక్షన్ బృందం శుక్రవారం నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ అభిరామేశ్వర ఉన్నత పాఠశాల మోడల్ హై స్కూల్ లో కాంప్లెక్స్ సమావేశాలను నిర్వహించారు.ఈ సమావేశాల్లో భాగంగా పాఠశాలల్లో అకడమిక్ మరియు నాన్–అకడమిక్ అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి





సారించారు,ఈ కాంప్లెక్స్ సమావేశాల్లో భాగంగా విద్యార్థుల్లో చదవడం, రాయడం మరియు గణిత సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు అమలు చేస్తున్న కార్యక్రమంపై ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు, గ్రంథాలయాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచి చదివే అలవాటు పెంచాలని సూచించారు.పాఠ శాలలోని ఫర్నిచర్ నిర్వహణ మరియు మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును బృందం సభ్యులు స్వయంగా పరిశీలించి,నాణ్యత విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తరి రాము మాట్లాడుతూ,ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి అభ్యసన లోపాలను అధిగమించేలా చూడాలని కోరారు.జిల్లా పర్యవేక్షణ సభ్యులు వెంకట్ రామ్ నాయక్,ఇరుమాది పాపిరెడ్డి పాఠశాలల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శేషు,శ్రీనివాస్,వివిధ పాఠశాలల హెచ్.ఎంలు,ఉపాధ్యాయులు సి.ఆర్.పిలు పాల్గొన్నారు.

# దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్న దాత

తుంగతుర్తి, ఫిబ్రవరి 21,(ప్రజా జ్యోతి):
గ్రామానికి చెందిన ఓ పేద వ్యక్తి



మరణించడంతో కుటుంబ సభ్యులు దహన సంస్కారాలు నిర్వహించడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గమనించిన ఓ దాత పెద్దమన సుతో ముందుకు వచ్చారు. తనవంతు ఆర్థిక సహాయం అందించి దహన కార్యక్రమాలు సజావుగా జరగేలా సహక రించారు. మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన కొండగడుపుల లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి మృతి చెందగా మడిపెద్ది మధు దహన సంస్కారాలకు రూ.5000 వేలు ఆర్థిక సహాయం చేసి తన మానవత్వాన్ని చాటుకోగా.. వెంపటి వాట్సప్ గ్రూపులో సమాచారం ఇవ్వగా గ్రామ యువత తమ ఎవరికి తోచినంతగా వారు ఆర్థిక సహాయం చేసి మానవత్వా నికి నిలువెత్తు నిదర్శనంగా పెద్ద మనసు చాటుకున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శమని కొనియాడారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం నిజమైన మానవత్వమని పేర్కొన్నారు.
గ్రామంలో ఐక్యతకు నిదర్శనంగా నిలిచిన ఈ ఘటన అందరికీ స్ఫూర్తిదా యకంగా మారింది.

# ఎన్‌ఎస్‌యుఐ ఆధ్వర్యంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు


కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):
శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర అధ్యక్షులు యడవెల్లి వెంకటస్వామి, లీగల్ సెల్ జాతీయ కన్వీనర్ అక్బర్ గార్ల సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు.మండల కేంద్రంలోని శ్రీ క్రాంతి జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ నాయకులు గుర్రపుతండ సర్పంచ్ రామావత్ సేవ నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామావత్ సేవ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ అహింసా మార్గాన్ని అనుసరించి సమాజానికి మార్గదర్శకులయ్యారని అన్నారు. లంబాడీ, గిరిజన సమాజ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు.ముఖ్య అతిథిగా




హాజరైన కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ హింస పాపమని, మత్తు, ధూమపానం శాపమని బోధించి బంజారా జాతికే కాక సమాజంలోని అన్ని వర్గాలకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. బంజారా జాతి పరువు ప్రతిష్టల కోసం అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపిన మహనీ యుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ నాయకులు పసుపులేటి శివ, గుండాల రాజేష్ యాదవ్, విద్యార్థులు, లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్ మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న సోమనర్సయ్యకు హార్దిక శుభాకాంక్షలు

మోత్కూరు ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన గడ్డం స్వప్న సోమనర్సయ్య కి పలువురు ప్రజాప్రతి నిధులు, నాయకులు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణ అభివృద్ధి దిశగా ఆమె నాయకత్వం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా 10వ వార్డ్ కౌన్సిలర్ నల్ల మధు యాదవ్ మాట్లాడుతూ, ప్రజల



విశ్వాసాన్ని గెలుచుకుని చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన స్వప్న సోమనర్సయ్య పట్టణానికి అభివృద్ధి పరంగా కొత్త దిశానిర్దేశం చేస్తారని అన్నారు. మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, రహదారుల మెరుగుదల వంటి అంశాల్లో సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్రీ రాములు, జటంగి పరశురాములు, ఎర్రోజు యశ్వంత చారి, జటంగి అశోకు, నల్ల మహేష్ తదితరులు పాల్గొని చైర్మన్‌కు అభినందనలు తెలిపారు. పట్టణ ప్రజల ఆశయాలను నెరవేర్చే విధంగా ఆమె కృషి చేయాలని కోరారు. చైర్మన్ స్వప్న సోమనర్సయ్య మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచిన ప్రజలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో మోత్కూర్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు.

# గుండాల మండలంలోని చెరువులు కుంటలు గోదావరి జలాలతో నింపాలి

గుండాల ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి):
గుండాల మండలంలోని చెరువులు,కుంటలు నిర్దిష్ట గడువు లోపల గోదావరి జలాలతో నింపాలని సిపియం జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శని వారం మద్దెపురం రాజు గుండాలలో పత్రికా ప్రకటన విడుదల చేసి విలేకరు లతో మాట్లాడుతూ...గత పది రోజులుగా మండలంలో ఉష్ణోగ్రతలు పెరిగి,భూగర్భ జలాలు అడుగంటినా యని,అప్రకటిత కరెంటు కోతలతో




పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తంచేశారు.దేవాదుల కాల్వల మరమ్మత్తు పనుల కోసం ₹650 కోట్ల నిధులు కేటాయించామంటున్న ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన భూసేకరణ,కాలువల నిర్మాణం,తూములకు షట్టర్లు,కంపచెట్ల తొలగింపు యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.దశాబ్దాలు గడుస్తున్నా పాలకుల నిర్లక్ష్యానికి తోడు అధికారుల అలసత్వం వల్ల సాగునీటి వనరుల్లో గుండాల మండలం అత్యంత వెనుకబాటు గురవు తుందన్నారు.మండలంలోని 20 గ్రామాలు 12 చెరువులు 93కుంటల ద్వారా 32 వేల ఎకరాలు సాగు విస్తీర్ణం కలిగిన మన మండలాన్ని వరుసగా పాలకులు వెనుకబాటుకు గురి చేస్తున్నారని విమర్శించారు.ప్రధాన కాలువలు కంపచెట్లు,పూడి కతో నిండిపోయాయని అన్నారు.ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం మండల రైతాంగానికి పెనుశాపంగా మారిందని ఆరోపించారు.నీటి పారుదల నిర్వహణ పర్యవేక్షణకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.మండ లానికి రావలసిన గోదావరి జలాల వాటా దోపిడికి గురికాకుండా ప్రభుత్వం ప్రత్యేక షెడ్యూల్ ప్రకటించాలన డిమాండ్ చేశారు.చెరువులు నింపే వరకు రైతులు చైతన్యం ప్రదర్శించి రాజకీయాలకతీతంగా పోరాడాలని కోరారు.

# వైభవంగా రాజేష్ జన్మదిన వేడుకలు

## రాజేష్ కు శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్లు

నాగార్జునసాగర్ ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి:
నందికొండ మున్సిపాలిటీ 10వ వార్డు కౌన్సిలర్ సలహాదారుడు రాజేష్ జన్మదిన వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపాలిటీ కౌన్సిలర్లు,వివిధ నాయకులు కేక్ కట్ చేసి ఆయనకు ప్రత్యేకశుభాకాంక్షలు తెలిపారు,శుక్రవారం రాజేష్ పుట్టినరోజు సందర్భంగా నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ పదవ వార్డులో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు,పుట్టినరో





జును పురస్కరించుకుని పలువురు ప్రముఖులు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు.కౌన్సిలర్లు 9వ వార్డు ఈర్ల రామకృష్ణ,11వ వార్డు పగడాల నాగరాజు,రెండవ వార్డు నరేందర్,ఐదో వార్డు సాగర్ బాబు,నందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ ముఖ్య సలహాదారులు సుమన్,ఏదో వార్డు సలహాదారులు వెంకటేష్,ఒకటో వార్డు సలహాదారులు రాజగోపాల్ రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ బిన్నీ,పార్టీ మైనార్టీ నాయకులు ముజీబ్,రోషన్,కాశీం రాజేష్‌ను శాలువాలతో సత్కరించి,పూలమాలలు వేసి సమాజ సేవలో రాజేష్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాట్లాడుతూ రాజేష్ ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ,వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు.రాజేష్ తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షకు ఏర్పాటు పూర్తి

## పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి

తుంగతుర్తి, ఫిబ్రవరి 21,(ప్రజా జ్యోతి):
మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించే 5 వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపల్ సంధ్యారాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తుంగతుర్తి మండల కేంద్రంలోని బండ




రామారం రోడ్డుకు సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో (ఆర్ పి ఆర్ పి) పరీక్ష కేంద్రం ఉంటుందని తెలిపారు. ఆదివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష జరుగుతుందని,పరీక్ష సమయం కంటే ఒక గంట ముందే హాల్ టికెట్ తీసుకొని పరీక్ష కేంద్రానికి చేరుకో వాలని ప్రిన్సిపల్ సూచించారు. మొత్తం 54 మంది విద్యార్థులు హాజరవుతున్నారని, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్, బ్లాక్ లేదా బ్లూ పెన్ తెచ్చుకోవాలని సూచించారు.

# పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఇంటర్ ప్రశ్నాపత్రాలు

తుంగతుర్తి, ఫిబ్రవరి 21,(ప్రజా జ్యోతి):
మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కు ఇంటర్ ప్రశ్నా పత్రాలు శనివారం చేరుకున్నాయి. ఈనెల 25 నుంచి జరగనున్న ఇంటర్ పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మధుకర్, ట్రైబల్ వెల్ఫేర్



ప్రిన్సిపాల్ అరుణ తెలిపారు. మండలంలో రెండు పరీక్ష కేంద్రాలను ఇంటర్మీడియట్ అధికారులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రశ్న పత్రాలను స్టేషన్ ప్రాంగణంలో సరిచూసు కుని ప్రత్యేక పెట్టెల్లో భద్రపరచారు. వారి వెంట ఆయా పరీక్ష కేంద్రాల సీఎస్, డీవోలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్షల సామాగ్రి పంపిణీ



**కమ్మర్‌పల్లి ఫిబ్రవరి 22,ప్రజా జ్యోతి.** బాసర వాస్తవ్యులు శ్రీ సాయినాథ్ ఆధ్వర్యంలో పదవ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది.గత 8 సంవత్సరాలుగా కమ్మర్ పల్లి మండలం బషీరాబాద్ హై స్కూల్ విద్యార్థులకు ప్యాడ్ లు పంపిణి చేస్తున్నారు. ఈ సంవత్సరం కూడా 50 మంది విద్యార్థులకు పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్, ఉ ప సర్పంచ్, గ్రామ పంచాయతీ సెక్రెటరి, హై స్కూల్ హెడ్ మాస్టర్, మరియు నాగుల శ్రీనివాస్, సుంకేటా రాజు, గోవర్ధన్. విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు..

# ముగిసిన వార్డు మెంబర్ల శిక్షణ తరగతులు



**మెండోరా: ఫిబ్రవరి/21 (ప్రజా జ్యోతి)** మెండోరా మండల కేంద్రంలోని రైతు వేదికలో గత ఐదు రోజులుగా కొనసాగిన గ్రామపంచాయతీ వార్డు సభ్యుల శిక్షణ తరగతులు శనివారం విజయవంతంగా ముగిశాయి. ఫిబ్రవరి 17 నుండి 21 వరకు నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వార్డు సభ్యులు పాల్గొన్నారు.శిక్షణలో గ్రామాభివృద్ధి ప్రణాళికలు, పంచాయతీ రాజ్ వ్యవస్థలో వార్డు సభ్యుల పాత్ర, గ్రామసభ నిర్వహణ విధానం, 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం, పారదర్శక పాలన, ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుత వ్యవహారం వంటి అంశాలపై అధికారుల ద్వారా వివరంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో లక్ష్మణ్ మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావాలంటే వార్డు సభ్యుల చురుకైన పాత్ర అత్యంత అవసరమని తెలిపారు. ప్రజల సమస్యలను గ్రామసభల ద్వారా గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.శిక్షణలో పాల్గొన్న సభ్యులు తమకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాల అమలులో తాము బాధ్యతాయుతంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.ఆ తర్వాత శిక్షణ తీసుకున్న వార్డు సభ్యులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది, గ్రామపంచాయతీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కారేపల్లి ప్రాథమిక పాఠశాల
# విద్యార్థులకు జనసేన ఆధ్వర్యంలో విద్యా సామాగ్రి పంపిణీ



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 21** నిజామాబాద్ జిల్లా భీమ్గల్ మండలంలోని కారేపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉచితంగా పుస్తకాలు మరియు పెన్నులు పంపిణీ చేశారు. జనసేన పార్టీ సామాజిక బాధ్యతలో భాగంగా, పేద విద్యార్థులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పార్టీ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా భీమ్గల్ జనసేన కోఆర్డినేటర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. రేపటి తరానికి నాణ్యమైన విద్యను అందించడమే జనసేనాని ఆశయమని, దానికి అనుగుణంగానే ఈ సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. ఆయన ప్రసంగం విద్యార్థులను తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు దామా నవీన్,రామావత్ తిరుపతి, గుగులోత్ ఓం శ్రీనివాస్, అనిల్,కారేపల్లి గ్రామస్థులు ప్రేమ్,రామ్, పరమేష్, సురేష్, నాగరాజు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బుస్సాపూర్ ఎస్సీ వాడలో
# నూతన బోరు వేయించిన సర్పంచ్



**మెండోరా: ఫిబ్రవరి /21 (ప్రజాజ్యోతి):** మండలంలోని బుస్సాపూర్ గ్రామ ఎస్సీ వాడలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు శనివారం నూతన బోరు వేయించే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ నూత్ పల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. గ్రామ ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వాడలో నెలకొన్న నీటి సమస్యపై కాలనీవాసులు తెలుపగా వెంటనే స్పందించి బోరు ఏర్పాటు చేయించామని తెలిపారు. గ్రామంలోని ప్రతి వాడకు సమానంగా అభివృద్ధి పనులు చేపట్టడం తమ బాధ్యత అని తెలిపారు. కాలనీ వాసులు, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు జక్కుల రాజన్న, దాసరి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భాషిత ప్రచార
# పత్రిక ఆవిష్కరణ 26-27




**ఆర్మూర్, పిబ్రవరి 21(ప్రజాజ్యోతి)** ఆర్మూర్ పట్టణం లోని శ్రీ భాషిత పాఠశాల యొక్క నూతన విద్య సంవత్సరం 2026-27సంబందించిన పాఠశాల యొక్క ప్రచారా పత్రిక (బ్రోచర్)ను నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య చేతులు మీదిగా ఆవిష్కరణ చేసారు.వచ్చే విద్య సంవత్సరం పిల్లలకు ఇంకా నాణ్యతతో కూడిన విద్య ను అందిస్తాం అని శ్రీ భాషిత పాఠశాల లో ఆధునిక బోధన విధానాలు డిజిటల్ లేర్నింగ్ సౌకర్యాలు పాఠశాలఅన్నివసతులు ఉన్నాయి అన్ని క్రాస్పాండెంట్ తెలిపారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ సీపీ బస్వ రెడ్డి, స్కూల్ కారస్పాండెట్ సుందర్,శ్రీ భాషిత స్కూల్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## సద్గురు సంత్ సేవాలాల్
# మహారాజ్ 287 వ జయంతి: భోగ భండార్





**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్) ఫిబ్రవరి. 21** డిచ్ పల్లి మండలం లో ఘనంగా శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి. భోగ భండార్ కార్యక్రమం నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలంలో శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287 జయంతి భోగి బందార్ కార్యక్రమం పాల్గొన్న నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ భూపతిరెడ్డి. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ బంజారాలకు తాను ఎల్లవేళలా అండగా ఉ ంటానని ఎలాంటి అవసరంపని ఉన్న కలవాలని నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డాక్టర్ రెడ్డి అన్నారు. డిచ్పల్లి మండల కేంద్రంలోని కమలాపూర్ రోడ్డు నడిపెల్లి శివారు లో శ్రీసంత్ సేవలాల్ 287వ,జయంతి నీ అధికారికంగానిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన నిజామాబాద్ రూరల్ శాసన డాక్టర్ భూపతి రెడ్డి. అనంతరం శ్రీ సంత సేవాలాల్ మహారాజ్ పూజ భోగి బండర్ కార్యక్రమం లో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు.. ఈ సందర్భంగా డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజల సంక్షేమం కొరకు గిరిజనుల సంక్షేమం కొరకు నిరంతరం పాటుపడుతుందని అన్నారు. బంజారాల సౌకర్యార్థం జిల్లాకు సంబంధించి బంజారా భవన్ నిర్మాణం కొరకు సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ స్థలం ను డిచ్పల్లి మండలం నడిపెల్లి శివారు కమలాపూర్ రోడ్డు వద్ద కేటాయించడం జరిగిందని , త్వరలోనే ముఖ్యమంత్రితో మాట్లాడి చూస్తానని మరియు గిరిజన సంక్షేమ మంత్రి అద్లూరి లక్ష్మణ్ సహకారంతో ఫిక్స్ చేస్తానన్నారు. నిజాంబాద్ రూరల్ బంజారా ప్రజలకు తాను ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు జిల్లాబంజారా భవనం నిర్మాణం ఈరోజు స్థలం కేటాయించడం జరిగిందన్నారు. శ్రీ సంతుల సేవాలాల్ చూపిన బాటలో మనమందరం నడవాలని శాంతి అహింసా మార్గంలో సుఖ సంతోషాలతో బంజారాలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఉపాధ్యక్షులు తారాచంద్ నాయక్, జిల్లా బంజారా సేవా సంఘం అధ్యక్షులు బాబురావు నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డిచ్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్, గిరిజన సంక్షేమ అధికారి నాగారావ్ బంజారా నాయకులు జిల్లా కాంగ్రెస్ గిరిజన చైర్మన్ కెతావత్ యాదగిరినాయక్. డిచ్పల్లి బంజారా సంఘం అధ్యక్షులు రాథోడ్ జగదీష్. శంకర్ జనరల్ సెక్రెటరీ. సుధాకర్ బంజారా సేవా సంఘం మహిళా అధ్యక్షురాలు చంగు భాయ్ కైలాస్. నిజాంబాద్ రూలర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొలసాని శ్రీనివాస్ డిచ్చిపల్లి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు గొట్టిపాటి వాసు మాజీ సొసైటీ చైర్మన్ రామచంద్ర గౌడ్ రూలర్ తాండ అనిల్ నాయక్ మండలాల సర్పంచులు ఉప సర్పంచ్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరిజనులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పదవ తరగతి వార్షిక
# పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరగాలి


- చీఫ్ సూపరెండెంట్ల పాత్ర అత్యంత కీలకం - జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్






**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 21. (ప్రజాజ్యోతి)** పదవ తరగతి వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా క్రమబద్ధంగా నిర్వహించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, ముఖ్యంగా పరీక్షా కేంద్రాల్లో చీఫ్ సూపరెండెంట్ల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పేర్కొన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పదవతరగతి పరీక్షల నిర్వహణ పై చీఫ్ సూపరెండెంట్లు, శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు ఒత్తిడిలేకుండ పరీక్షలు రాయడానికి అనుకూల వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు.చీఫ్ సూపరెండెంట్లు నియమావళిని ఖచ్చితంగా పాటిస్తూ, పరీక్షల నిర్వహణలో పారదర్శకతను పాటించాలని సూచించారు. ప్రశ్నపత్రాల భద్రత, సమయపాలన, పర్యవేక్షణ వంటి అంశాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.అలాగే, తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు విద్యార్థులకు మానసికంగా ధైర్యం చెప్పి ప్రోత్సహించాలని జిల్లా పాలనాధికారి విజ్ఞప్తి చేశారు. జిల్లా పరిపాలన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని , అందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షలు వచ్చే నెల మార్చి 14 వ తేదీ నుండి ఎప్రిల్ 16 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లాలో 65 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్‌కు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష ప్రారంభానికి ముందుగానే విద్యార్థులు తమకు కేటాయించిన కేంద్రాలకు చేరుకోవాలని హితవు పలికారు. ఎలాంటి లోటుపాట్లకు అవకాశం లేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రశ్నాపత్రాలను ఆయా రూట్ల వారీగా పోలీస్ ఎస్కార్ట్ మధ్య తరలించాలని, పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేయడంతో పాటు తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షల సమయంలో కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని తెలిపారు.ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, పరిశుభ్రమైన వాతావరణం తప్పనిసరిగా ఉండేలా చూడాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను పరీక్షా కేంద్రాల్లో నియమించి, ప్రథమ చికిత్స సదుపాయం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ,విద్యార్థులకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా సమయాలకు అనుగుణంగా బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రశ్నాపత్రాలు, ఆన్సర్ షీట్లను తగిన భద్రత మధ్య తరలించాలని, పరీక్షా కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లు అనుమతించరాదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతనే కేంద్రంలోకి అనుమతించాలని ఆదేశించారు.విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అంశం కావడంతో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, ముఖ్యంగా చీఫ్ సూపరింటెండెంట్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని పేర్కొన్నారు. గతం లో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండజాగ్రత్త వహించాలని,విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, అసిస్టెంట్ కమిషనర్ బలరాం, డీసీఈబీ సెక్రటరీ ఎన్.లింగం, సంబంధిత శాఖల అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రోజీవాడి ప్రభుత్వ పాఠశాలలో
# ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలు





**కామారెడ్డి రూరల్, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండల పరిధిలోని ఇస్రోజీవాడి ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని ఎంతో ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఈ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రసంగాలు, పోటీలు నిర్వహించి మాతృభాష ప్రాముఖ్యతను చాటి చెప్పారు.కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ మాతృభాష మన వ్యక్తిత్వానికి పునాది వంటిదని, తల్లి పాలలాంటిదని అన్నారు. పిల్లలు తమ మాతృభాషలోనే భావాలను స్పష్టంగా వ్యక్తపరచగలరని, తెలుగు భాషకు గొప్ప చరిత్ర, సాహిత్య సంపద ఉన్నదని వివరించారు. భాషను కాపాడటం అంటే మన సంస్కృతిని కాపాడినట్టేనని ఆయన పేర్కొన్నారు.ఉపాధ్యాయులు రంజిత, మౌనిక, జ్యోతి తమ ప్రసంగాలలో మాతృభాష అవసరం, ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోజువారీ జీవితంలో తెలుగు భాష వినియోగాన్ని పెంచాలని, ఇంట్లో కూడా పిల్లలతో మాతృభాషలోనే మాట్లాడాలని సూచించారు. విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలను పెంపొందించేందుకు పాఠశాల స్థాయిలో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు తెలుగు పద్యపఠనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, క్విజ్ కార్యక్రమాల్లో పాల్గొని తమ ప్రతిభను చాటారు. కొంతమంది విద్యార్థులు ప్రసిద్ధ తెలుగు కవుల పద్యాలను ఆలపించి సభికులను ఆకట్టుకున్నారు. బాలబాలికలు సాంస్కృతిక నృత్యాలు, దేశభక్తి గీతాలు ప్రదర్శించి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.పాఠశాల ప్రాంగణంలో మాతృభాష పరిరక్షణపై నినాదాలతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. “మాతృభాషే మా గర్వం”, “తెలుగు తల్లి మన అస్తిత్వం” వంటి నినాదాలతో గ్రామంలో చైతన్యం కల్పించారు. గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మాతృభాషను ప్రేమించి, పరిరక్షించాలనే సంకల్పంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ వేడుకలు విద్యార్థుల్లో భాషా గౌరవాన్ని పెంపొందించడంతో పాటు పాఠశాలలో సాంస్కృతిక చైతన్యాన్ని నింపాయి.

## బాన్సువాడ బయలుదేరిన ఎండల
# లక్ష్మీనారాయణ ను మార్గమధ్యంలో అరెస్ట్ చేసిన భిక్కనూరు పోలీసులు



**బాన్సువాడ ఆర్ సి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):** బాన్సువాడ పట్టణంలో ఇటీవల శుక్రవారం జరిగిన ఘర్షణల నేపథ్యంలో గాయపడిన కార్యకర్తలను మరియు దాడికి గురైన యువతిని పరామర్శించేందుకు బయలుదేరిన బీజేపీ మాజీ శాసనసభ పక్ష నేత, బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎండల లక్ష్మీనారాయణను భిక్కనూరు పోలీసులు మార్గమధ్యంలో అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసుల సమాచారం ప్రకారం, ప్రాంతంలో శాంతి భద్రతల పరిస్థితి దృష్ట్యా ముందస్తు జాగ్రత్త చర్యగా ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారే అవకాశముండటంతో చట్టం-శాంతి పరిరక్షణ కోసమే ఈ చర్యలు తీసుకున్నామని పోలీసులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, ఘటనకు సంబంధించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని, దాడికి పాల్పడిన వ్యక్తిపై తగిన కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. లేకపోతే నియోజకవర్గ వ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ప్రస్తుతం బాన్సువాడలో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.

# విద్యార్థుల ప్రగతిపై నిరంతర పర్యవేక్షణ అవసరం

– విద్యార్థులు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో సమయాన్ని జాగ్రత్తగా ఉపయోగించుకోవాలి

– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్ చిన్న శంకరం పేట్ (ప్రజాజ్యోతి)** చిన్నశంకరంపేట్ మండలం సూరారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 10వ తరగతి విద్యార్థుల సామర్థ్యాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఏఏ సబ్జెక్టు ను ఏ విధంగా చదవాలో వివరించారు. పలు మోటివేషన్ కథలు చెప్పారు.పదవ తరగతి విద్యార్థులకు మ్యాథ్స్, సైన్స్,వివిధ భాష సామర్థ్యాల ను పరిశీలించి,పలు గణిత సమస్యలను పరిష్కరించా రు. పరీక్షల సమయంలో సమయాన్ని జాగ్రత్తగా ఉపయోగించుకో వాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షల్లో గరిష్ట ఉత్తీర్ణత సాధించడం, గుణాత్మక అభ్యాస ప్రమాణాలు పెంపొందించడం లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో సమయాన్ని జాగ్రత్తగా ఉపయోగించుకోవాలన్నారు. అందరూ ప్రత్యేక తరగతు లకు క్రమం తప్పకుండా హాజరు కావాలని, 100 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లా కు మంచి పేరు తేవాలన్నారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాలులు విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు, వరకట్నాన్ని నిర్మూలిద్దాం

– న్యాయ నిపుణుల పిలుపు – రుస్తుంపేటలో విజ్ఞాన సదస్సు




**నర్సాపూర్ ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి)** సమాజానికి శాపంగా మారిన బాల్య వివాహాలను, వరకట్న వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలని న్యాయ నిపుణులు పిలుపునిచ్చారు. మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయమూర్తి హేమలత ఆదేశాల మేరకు శనివారం రుస్తుంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. లీగల్ సర్వీస్ న్యాయవాది "స్వరూప రాణి, బెంచ్ సభ్యులు మధు శ్రీ శర్మ" మాట్లాడుతూ.. వరకట్నానికి పాల్పడినా, చిన్నపిల్లలకు వివాహాలు చేసినా చట్టరీత్యా కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకుని, తమ గ్రామాల్లో ఇలాంటి అరాచకాలు జరగకుండా చూడాలన్నారు. మండల "విద్యాధికారి తారా సింగ్" మాట్లాడుతూ.. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సరళ కుమారి, మెహతా బేగం, ఏఎస్ఐ శివకుమార్, మాజీ ప్రభుత్వ న్యాయవాది సుధాకర్, ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పెన్షనర్ల

# బకాయిలు వెంటనే చెల్లించాలి




**సిద్దిపేట, ఫిబ్రవరి 21,( ప్రజాజ్యోతి):** ఉద్యోగ విరమణ పొందిన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు రావలసిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పోనమల్ల రాములు, ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ మార్చి 2024 నుంచి రిటైర్ అయిన పెన్షనర్లకు ఇప్పటివరకు 23 నెలలు గడిచినా బకాయిలు చెల్లించలేదని, దీని వల్ల పలువురు తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కొంతమంది కోర్టు ఉత్తర్వులు తెచ్చుకున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని అన్నారు. మార్చి 1లోగా బకాయిలు విడుదల చేయకపోతే, మార్చి 2 నుంచి ఇందిరా పార్క్ వద్ద కుటుంబ సభ్యులతో కలిసి నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు రాజిరెడ్డి, శంకర్రావు, భగవాన్ రెడ్డి, ఎండి కుదరత్ అలీ, సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా యాప్‌లను రద్దు చేయాలి

– రైతులందరికీ యూరియాను అందుబాటులో ఉంచాలి

– సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య



**గజ్వేల్ పిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):** యూరియా యాప్ రద్దు చేయాలని, యూరియాను రైతులకు అందుబాటు లో ఉంచాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలో గజ్వేల్ ఏరియా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులకు ఇస్తున్న సబ్సిడీలు తొలగించడానికి యాపులు తీసుకొని రావడం జరిగింది అని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గం లో రైతులు గత నెల రోజులుగా వ్యవసాయ అవసరాల కోసం ఫోన్ లో యూరియాను బుక్ చేసుకుంటే ఇవ్వడం లేదని, అధికారు ల చుట్టూ తిరగడం జరుగుతుందని, అనేకమంది రైతులకు యాపుల గురించి తెలవక మానసిక వేదనకు గురవుతున్నారన్నారు. రైతులకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. తెలిసినవారికి పెద్ద మొత్తంలో యూరియా పోతుందని, సామాన్య రైతులకు యూరియా దొరకడం లేదని అన్నారు. వ్యవసాయ అధికారులు ఫర్టిలైజర్ షాప్ లపై పర్యవేక్షణ చేసి రైతులందరికీ యూరియా ఆదే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కంపెనీలకు కోట్ల రూపాయల సబ్సిడీలు, రుణాలు అందజేస్తూ దేశానికి అన్నం పెట్టే రైతులను మాత్రం అప్పులో పాలు చేస్తూ రైతులను ఓటర్లుగా మార్చి ఇచ్చే సబ్సిడీలను తొలగించి, యాప్ల పేరుతో మానసిక వేధింపులకు గురి చేస్తుందని అన్నారు. నూతన వాణిజ్య ఒప్పందం లో భాగంగా అమెరికా పంటలను భారత్ లోకి పన్నులు లేకుండా దిగుమతి చేసే విధంగా ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. దీంతో రైతులకు ఇచ్చే వ్యవసాయ సబ్సిడీలు, మద్దతు ధరను, మార్కెట్ సౌకర్యాలను ఎత్తి వేస్తుందని అన్నారు. పత్తి, సోయాబీన్, ఇతర వ్యవసాయ పంటలను అమెరికాను దిగుమతి చేసుకునే విధంగా ఒప్పందం కుదుర్చుకుంది. భారతదేశ సార్వమాధికారాన్ని, భారత రైతాంగాన్ని దేశ ప్రజలను అమెరికాకు తాకట్టు పెట్టడం జరిగిందని తెలిపారు. భారత ప్రజలకు రైతులకు నష్టం చేసే చర్యలకు వ్యతిరేకంగా ప్రతిఘటించాలని ప్రజలు పోరాటాలకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రంగారెడ్డి,స్వామి, మల్లేశం,నాగరాజు ప్రవీణ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అమీన్‌పూర్‌లో 2.7 కిలోల నల్లమందు స్వాధీనం

– అంతర్రాష్ట్ర మాదకద్రవ్య రవాణా ముఠా గుట్టు రట్టు – ముగ్గురు అరెస్టు – రూ.50 వేల నగదు సీజ్




**పటాన్ చెరు/ప్రజాజ్యోతి (ఫిబ్రవరి 21):** సైబరాబాద్ పరిధిలో అంతర్రాష్ట్ర మాదకద్రవ్య రవాణా గుట్టును అమీన్‌పూర్ పోలీసులు ఛేదించారు. శేరిలింగంపల్లి జోన్ ఎస్‌ఓటీ బృందంతో కలిసి సమన్వయంగా దాడులు చేశారు, పోలీసుల దాడులలో 2.7 కిలోల నిషేధిత మాదకద్రవ్యం (నల్లమందు/ఓపియం) స్వాధీనం చేసుకుని, ఒక ప్రధాన సరఫరాదారు సహా ఇద్దరు వినియోగదారులను అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.50 వేల నగదును సీజ్ చేశారు. శేర్ లిగంపల్లి జోన్ డిసిపి శ్రీనివాస్,మరియు ఎస్‌ఓటి.డిసిపి శోభన్ కుమార్ లు అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన విష్ణోయ్ హేతారామ్ (50) అనే వ్యక్తి నల్లమందును విక్రయించేందుకు అమీన్‌పూర్‌లోని మహారాజ్ టైల్స్ షాపు వద్దకు వస్తున్నాడనే విశ్వసనీయ సమాచారం మేరకు ఈ నెల 20వ తేదీ న ఉదయం అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, శేరిలింగంపల్లి జోన్ ఎస్‌ఓటీ బృందంతో కలిసి జాయింట్ ఆపరేషన్ చేశారు ఈ ఆపరేషన్ లో నిందితుడిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు,అతని నుంచి 2.7 కిలోల బరువున్న ఓపియంను స్వాధీనం చేసుకున్నారు. అదే సమయంలో నల్లమందు కొనుగోలు చేసేందుకు అక్కడికి వచ్చిన బగ్దారన్ (56), గోదార సుభాష్ (21)లను కూడా పోలీసులు అరెస్టు చేశారు. వీరంతా రాజస్థాన్ రాష్ట్రానికి చెందినవారిగా గుర్తించారు. అంతర్రాష్ట్రంగా మాదకద్రవ్యాలను రవాణా చేసి.నగరంలో విక్రయించే నెట్‌వర్క్‌పై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. శేరిలింగంపల్లి జోన్ అదనపు డీసీపీ ఉదయ్ రెడ్డి మార్గదర్శకత్వంలో అమీన్‌పూర్ పోలీసులు, ఎస్‌ఓటీ బృందం సంయుక్తంగా కలిసి ఆపరేషన్‌ను విజయవంతం చేసినందుకు,డిసిపి వారిని అభినందించారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద మాదకద్రవ్య కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ 1908, ఈగిల్ టీజీ కంట్రోల్ రూమ్ 8712671111కు సమాచారం ఇవ్వాలని సూచించారు. యువతను మాదకద్రవ్యాల దుర్వినియోగం నుంచి దూరంగా ఉంచేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కమ్యూనిటీ నాయకులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో సిఐ నరేష్ కుమార్,ఎస్సై విజయ రావు, ఎస్‌ఓటి సిబ్బంది పాల్గొన్నారు

# వ్యవసాయంలో నూతన సాంకేతికతతోనే లాభాలు

– వ్యవసాయ అధికారుల సూచన..! – రైతులకు సమగ్ర తెగులు, పోషక నిర్వహణపై అవగాహన




**నర్సాపూర్ ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి)** రైతులు వ్యవసాయంలో నూతన సాంకేతిక పద్ధతులను అవలంబించి, సాగు ఖర్చులను తగ్గించుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు. శనివారం నర్సాపూర్ మండలం చిప్పల్తుర్తి గ్రామంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యులకు, మహిళలకు 'సమగ్ర తెగులు, పోషక నిర్వహణ' మరియు 'పెరటి తోటల పెంపకం' పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ శాఖ, ఆత్మ, డాంగోరియా చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు సంధ్యా రాణి మాట్లాడుతూ.. మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడటం వల్ల భూసారం దెబ్బతింటుందన్నారు. యూరియా వాడకం తగ్గించి, పంట మార్పిడి పద్ధతులను అనుసరించాలన్నారు. కేవీకే శాస్త్రవేత్త డా.రవి కుమార్ పంటల్లో పాటించాల్సిన సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.

**మహిళలు ఉపాధి పొందాలి!**

మహిళలు పెరటి తోటల పెంపకంతో పాటు సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులను తయారు చేసి విక్రయించడం ద్వారా ఆర్థికంగా ఎదగాలని మండల వ్యవసాయ అధికారిని దీపికా పేర్కొన్నారు. సర్పంచ్ సుధాకర్, ఉపసర్పంచ్ కృష్ణ గౌడ్, డాంగోరియా సంస్థ ప్రతినిధులు మూర్తి, లక్ష్మీ, ఏఈఓలు దుర్గా ప్రసాద్, తేజస్విని మరియు రైతులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు స్ఫూర్తిదాయకం

– తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత బిఆర్ఎస్ దే

– బిడిఎల్‌లో సంత్ సేవాలాల్ దేవాలయ నిర్మాణానికి 15 లక్షల రూపాయలు సొంత నిధులు

– ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరులో ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు: భారీ ర్యాలీ







**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని గిరిపుత్రులు, గిరిజనుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని.. బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం భానూరు పరిధిలోని బిడిఎల్ లో సంత్ సేవాలాల్ మహారాజ్ దేవాలయం నిర్మాణానికి 15 లక్షల రూపాయల సొంత నిధులు అందించనున్నట్లు ఆయన ప్రకటించారు..పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి ఉత్సవాలను అధికారికంగా ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానం నుండి జిఎంఆర్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే జిఎంఆర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని అన్నారు. సామాజిక ఆర్థిక రాజకీయ ప్రభుత్వ ఉద్యోగ రంగాల్లో గిరిజనులకు పెద్ద పీట వేయడం జరిగిందని తెలిపారు. గిరిజన విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసం కోసం ప్రత్యేకంగా ఉపకార వేతనాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి రంగంలోనూ గిరిజన బిడ్డలు ఉన్నత స్థాయిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడం గర్వకారణమని అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలోని వెలిమెల, కొల్లూరు, రాళ్లకత్వ, ఐలాపూర్, కొత్తపల్లి తండాల పరిధిలో సొంత నిధులతో శ్రీ భవానీ మాత సేవాలాల్ మహారాజ్ దేవాలయాలను నిర్మించామని గుర్తు చేశారు. జయంతులు, వర్ధంతుల సమయాల్లోనే మహనీయుల సేవలను గుర్తించుకోవడం కాకుండా.. నిరంతరం వారి నుండి స్ఫూర్తి పొంది ముందుకు కొనసాగాలని సూచించారు. భగవంతుడు ఇచ్చిన గొప్ప వరం మానవజన్మ అని.. పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకున్నప్పుడే ఆ జన్మకు పరిపూర్ణత లభిస్తుందన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం ప్రారంభమైందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల విద్యార్థులను నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం ఉత్సవ సమితి ప్రతినిధులు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ని ముత్తమ్మ సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, బంజారా సంక్షేమ సంఘం, బంజారా ఉద్యోగ సంఘం ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వెల్దుర్తి ప్రభుత్వ పాఠశాలలో

# సేవా స్ఫూర్తి చాటిన ఉపాధ్యాయురాలు

– 98 మంది చిన్నారులకు వాటర్ బాటిల్స్ అందజేత




**వెల్దుర్తి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 21** వెల్దుర్తి ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న కే వరలక్ష్మి విద్యార్థుల పట్ల ఉన్న తన మమకారాన్ని మరోసారి నిరూపించారు. శనివారం పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న మొత్తం 98 మంది చిన్నారులకు సొంత ఖర్చుతో సుమారు రు.8,000 విలువైన వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఇప్పటివరకు విద్యార్థులు గ్లాస్ ద్వారా ఒక్కొక్కరుగా నీరు తాగుతూ ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గుర్తించిన ఆమె, ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం విశేషం. ఈ సందర్భంగా వెల్దుర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా మాత్రమే కాకుండా సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తున్న వరలక్ష్మి సేవాభావం అభినందనీయం అని కొనియాడారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యం సృజన కూడా విద్యార్థుల ఇబ్బందులను తొలగించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు ఎన్ రినారాయ్ మరియు కే దివ్య పాల్గొన్నారు.

## యూజీసీ-2026 మార్గదర్శకాలు తక్షణ అమలు చేయాలి : మంచనపల్లి శ్రీనివాస్



**పరిగి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి) :** దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో కులవివక్షత నివారణకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ (యూజీసీ) రూపొందించిన 2026 మార్గదర్శకాలను కేంద్ర ప్రభుత్వం యథావిధిగా అమలు చేయాలని ఉపాధ్యాయుడు మంచనపల్లి శ్రీనివాస్ కోరారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులు, నాయకులు ఈ బిల్లుకు మద్దతుగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యా రంగంలో సామాజిక న్యాయం కోసం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రిజర్వేషన్లను ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. అంతకుముందు మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే వంటి మహనీయులు విద్యా హక్కుల కోసం పోరాటం చేశారని తెలిపారు. విశ్వ విద్యాలయాల్లో జరిగిన వివక్ష ఘటనలను ప్రస్తావిస్తూ రోహిత్ వేముల, పాయల్ చద్వ విద్యార్థుల పై జరిన సంఘటనలు దేశాన్ని కలిచివేశాయని అన్నారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు యూజీసీ 704 విశ్వవిద్యాలయాల్లో సర్వే నిర్వహించి సమానత్వ కమిటీల ఏర్పాటు, 7 రోజుల్లో ఫిర్యాదుల పరిష్కారం వంటి మార్గదర్శకాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. సమానత్వ కమిటీల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మహిళలతో పాటు ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు కూడా ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కులం, మతం, లింగం ఆధారంగా ఎవరూ వివక్షకు గురికాకుండా కఠిన నియమాలు రూపొందించాలని, ప్రాథమిక స్థాయి నుంచే మానవ విలువలపై విద్యా విధానం ఉండాలని కోరారు.

## పరిగి మున్సిపల్‌లో నూతన పాలకవర్గం బాధ్యతల స్వీకరణ





**పరిగి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):** మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం బాధ్యతల స్వీకరణ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్ కుదుముల రజిత, వైస్ చైర్మన్ కె.హనుమంత అదేవిధంగా కౌన్సిలర్లు తమ పదవీ బాధ్యతలను స్వీకరిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ పరిగి మున్సిపల్ అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తామని, ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కరించే బాధ్యత తీసుకుంటామని తెలిపారు. ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్ రెడ్డి సహకారంతో పట్టణ అభివృద్ధికి ప్రణాళికతో ముందుకు వెళ్తామని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికైన కౌన్సిలర్లు ప్రజల అభీష్టం మేరకు పనిచేయాలని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పరిగి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నామని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకటయ్య, మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాలంరాయి లీ ప్యాలెస్‌లో ఆశా వర్కర్లతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకుంటున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

– సమాజ సేవలో ఆశా వర్కర్ల పాత్ర ఎంతో కీలకం:ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 21.(ప్రజా జ్యోతి) :** సమాజ ఆరోగ్య పరిరక్షణలో ఆశా వర్కర్ల సేవలు అత్యంత కీలకమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. నియోజకవర్గంలో ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి పనితీరు, అవసరమైన మౌలిక వసతులపై చర్చించేందుకు బాలంరాయి లోని లీ ప్యాలెస్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా పారితోషికాలు, రవాణా సౌకర్యం, భద్రతా పరికరాలు, అంగన్వాడీ కేంద్రాల కొరత వంటి అంశాలను ప్రస్తావించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఎక్కడ అంగన్వాడీ కేంద్రాలు అవసరమో వివరాలు అందిస్తే వాటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కరోనా మహమ్మారి సమయంలో ఆశా వర్కర్లు చేసిన సేవలు అమోఘమని కొనియాడారు. దేశ సైనికులు దేశానికి ఎంత సేవ చేస్తున్నారో, ఆశా వర్కర్ల సేవలు కూడా అంతే విలువైనవని ప్రశంసించారు. గత ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటించకపోవడంతో వ్యవస్థ దెబ్బతిన్నదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ప్రజాపాలనను గాడిలో పెడుతోందన్నారు. ఆశా వర్కర్లకు ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని ఆర్థిక పరమైన అంశాల్లో తాను అండగా ఉంటానని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం సాధించేలా కృషి చేస్తానని తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అమలు చేస్తున్న పథకాలు కంటోన్మెంట్ మహిళలకు అందించడమే లక్ష్యం

: ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలపరచడానికి అమలు చేస్తున్న పథకాలు కంటోన్మెంట్ నియోజకవర్గ మహిళా సోదరీమణులకు పూర్తి స్థాయిలో అందించడమే తన లక్ష్యమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం పలు అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. శనివారం పికెట్‌లోని తన క్యాంపు కార్యాలయంలో మెప్మా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే, మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలపై సమగ్ర అవగాహన కల్పించాలని సూచించారు. అవసరమైతే బ్యాంకు అధికారులతో తానే స్వయంగా సమన్వయం చేసి రుణాలు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలపై మహిళలకు స్పష్టమైన అవగాహన కల్పించి వారిని స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించాలని, వారిని విజయవంతమైన వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని, తద్వారా రాష్ట్రం కూడా ప్రగతి పథంలో దూసుకెళ్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇందుకు అధికారులు క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో మెప్మా టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ప్రకాష్, కమ్యూనిటీ ఆర్గనైజర్ ఉషారాణి, డేటా ఎంట్రీ ఆపరేటర్ రోజ్ లిన్ తదితరులు పాల్గొన్నారు.

## వాట్సాప్ గ్రూప్‌లో సమస్య తెలిపిన బీసీ కాలనీవాసులు

స్పందించిన 13వ వార్డు కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీ





**పరిగి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు బీసీ కాలనీలో ఉన్న మంచి నీటి బోరు దాదాపు ఆరు నెలలుగా పాడైపోయి కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో నీటి సమస్య మరింత తీవ్రమవుతుందనే ఆందోళన నెలకొంది. ఈ క్రమంలో బీసీ కాలనీ యూత్ సభ్యులు నూతనంగా ఎన్నికైన 13వ వార్డు కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీకి వాట్సాప్ గ్రూప్ ద్వారా సమస్యను వివరించారు. సమాచారం అందుకున్న వెంటనే కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి బోరును మరమ్మతు చేయించి తిరిగి యథావిధిగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నారు. బోరు పునరుద్ధరణతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. "ఆరు నెలలుగా బోరు పాడైపోయినా ఎవరూ పట్టించుకోలేదు. కేవలం ఒక వాట్సాప్ సందేశం పంపగానే కౌన్సిలర్ స్పందించి మా సమస్యను పరిష్కరించడం చాలా ఆనందంగా ఉందని, వారిపై నమ్మకంతోనే సమస్యను తెలియజేశాం," అని బీసీ కాలనీ యూత్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ మాట్లాడుతూ, "ప్రజల సమస్య లను తెలుసుకొని వెంటనే పరిష్కరించడం నా ప్రధాన లక్ష్యం. కాలనీలలో ఏ సమస్య వున్న నాకు తెలియజేస్తే తక్షణమే స్పందించి పరిష్కారం చూపుతాను," అని హామీ ఇచ్చారు. స్థానిక సమస్యల పరిష్కారంలో కౌన్సిలర్ స్పందించిన తీరు పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఐదు రోజుల శిక్షణ పొందిన 102 వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు అందజేత





### మరికల్ రైతు వేదికలో 12 గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులకు అవగాహన సదస్సు



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 21 :** వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్ర పరిధిలోని నూతనగా గెలుపొందిన మరియు ఉప సర్పంచ్ లకు 102 వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం తేదీ 17 ఫిబ్రవరి 2026 నుండి తేదీ 21 ఫిబ్రవరి 2026 వరకు నూతన వార్డు సభ్యులకు మరికల్ రైతు వేదికలో సభాధ్యక్షులు ఎంపీడీవో సోమలింగం అధ్యక్షతన టీఓటి బృందంతో నూతనంగా ఎన్నుకోబడిన వార్డు సభ్యులకు ఐదు రోజులపాటు శిక్షణ కార్యక్రమంలో భాగంగా వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో శిక్షణలో భాగంగా గ్రామాభివృద్ధి పై (1)పరిశుభ్రత(2) మొక్కలు పెంపకం(3) వీధి దీపాలు మరియు (4)పన్నులు గురించి చాలా చక్కగా నేర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ ఇందిరా సత్య కుమార్,ఎస్ గోపాల్ నాయక్ ఉపసర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షులు వికారాబాద్, కొత్తపల్లి సర్పంచ్ జంబుల రజిత నర్సింలు, వివిధ గ్రామాల సర్పంచులు మరికల్ క్లస్టర్ 12 గ్రామపంచాయతీల సెక్రటరీలు మరియు ఉప సర్పంచులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## అనంతగిరిలో డిసిసి అధ్యక్షులకు పది రోజుల శిక్షణా శిబిరం ప్రారంభం

హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర మంత్రులు












**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా అనంతగిరిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షుల కోసం పది రోజుల ప్రత్యేక శిక్షణా శిబిరం ఘనంగా ప్రారంభమైంది. "సంఘటన సృజన్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలకు శిక్షణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లే వారధులని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు సమర్థంగా చేరవేయడంలో ముఖ్యపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. టీపీ సీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ "సంఘటన సృజన్" కార్యక్రమం కాంగ్రెస్ పార్టీకి నూతన దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు. సమన్వయం, క్రమశిక్షణ, స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగితేనే పార్టీ మరింత బలపడుతుందని అన్నారు. ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిల మాట్లాడుతూ రెండు రాష్ట్రాల కాంగ్రెస్ నాయకులు పరస్పర అను భవాలను పంచుకుంటూ బలమైన సంస్థాగత నిర్మాణం దిశగా కృషి చేయాలని సూచించారు. సీడబ్ల్యూసీ సభ్యుడు చల్లా వంశీ చందర్ రెడ్డి, ఏఐ సీసీ ఇంచార్జి కార్యదర్శి సచిన్ సావంత్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేమ్ నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సంఘటన సృజన్ కార్యక్రమ చైర్మన్ ఆధ్వర్యంలో, ఆర్గనైజింగ్ కార్యదర్శి వంశీ చందర్ రెడ్డి, చైర్మన్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నేతృత్వంలో ఈ శిక్షణా శిబిరం కొన సాగుతోంది. పది రోజులపాటు జరిగే ఈ శిబిరంలో నాయకత్వ నైపుణ్యాలు, ప్రజా సమస్యల పరిష్కార విధానాలు, ఎన్నికల వ్యూహాలు, మాధ్యమాల నిర్వహణ తదితర అంశాలపై సమగ్ర శిక్షణ అందించనున్నారు. ఈ శిబిరం ద్వారా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా మరింత బలపడుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## విద్యుత్ శాఖ అధికారు నిర్లక్ష్యం

- సాహసించి ప్రాణాలు రక్షించిన తోటి స్నేహితుడు
- షాక్ తగిలి బాలుడికి తీవ్రగాయాలు
- మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలింపు
- ఆందోళనలో కుటుంబీకులు స్థానికులు





**తాండూరు ఫిబ్రవరి 21 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం అంతారం గ్రామ శివారులోని ఓ పొలంలో వ్రేలాడుతున్న విద్యుత్ తీగలకు ప్రమాదవశత్తు తగలడంతో గ్రామానికి చెందిన బొడ్డే సత్యప్ప, బుజ్జమ్మ కుమారుడు యోహాను (తోసు) 16 సంవత్సరాల బాలుడికి విద్యుత్ షాక్ తగిలి మంటలు అంటుకున్నాయి. శనివారం రోజు అంతారం గ్రామ సమీపంలోని మోడే అంజిలయ్య పొలం వద్ద బర్రెలు మేపుచుండగా అదే పొలంపై నుంచి 33కేవి విద్యుత్ లైన్ ఉంది. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నేలపైకి వేలాడుతున్న కరెంట్ గలను సరి చేయక పోవడంతో అలాగే ఉన్నాయి. ఇది గమనించని బాలుడు అటుగా వెళ్లిన గేదెలను ఆపడం కోసం వెళ్లిన బాలుడు విద్యుత్ తీగలకు తగలడంతో షాక్ తగిలి మంటలు అంటుకొని అక్కడే నేల పైన పడిపోయాడు. ఇది గమనించిన మరో బాలుడు బొడ్డే ప్రేమ్ కుమార్ కరెంట్ తీగలు తగిలి మంటల్లో ఉన్న ఆ బాలుడిని రక్షించడం కోసం మంటలను ఆర్పి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చినట్టు చెప్పారు. ఇదంతా కూడా శనివారం రోజు సాయంత్రం 4 గంటల సమయంలో షాక్ తగిలినట్లు సమాచారం. అక్కడికి చేరుకున్న కుటుంబ సభ్యులు బాలుడిని తాండూర్ జిల్లా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించినట్లు చెప్పారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే బాలుడికి ఇలాంటి గతి పట్టిందని పలువురు ఆరోపిస్తున్నారు. బాలుడికి మెరుగైన చికిత్స అందించడం కోసం ప్రభుత్వం అన్ని విధాలా సహకరించాలని కోరుతున్నారు.

## ప్రజల మధ్యలో ఉన్న ప్రజాజ్యోతి దినపత్రిక క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ



**చౌడాపూర్ మండల (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 21 :** వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్ర పరిధిలోని మరికల్ రైతు వేదికలో ఎంపీడీవో సోమలింగం,12 గ్రామ పంచాయతీల కార్యదర్శిలు చౌడపూర్ మండల స్థానిక ప్రజా జ్యోతి రిపోర్టర్ యోగ శ్రీనయ్య ఆధ్వర్యంలో జాతీయ తెలుగు దినపత్రిక ప్రజా జ్యోతి 2026వ సంవత్సర క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ పత్రికా రంగంలో ప్రజా జ్యోతి ఒక ప్రముఖ పత్రికగా పాఠకులకు మనసులలో నిలబడి రాష్ట్రవ్యాప్తంగా జిల్లా అను బంధాలతో తన విజయ పరంపరను కొనసాగిస్తూ ప్రజలు మా మీద ఉంచిన నమ్మకాన్ని నిలుపుకుంటూ ప్రజల మధ్య ముందు వరుసలో నిలుస్తూ ప్రతి అక్షరం ప్రజల కోసం ముందుకు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సోమలింగం 12 గ్రామ పంచాయతీల కార్యదర్శిలు చౌడాపూర్ మండల ప్రజా జ్యోతి రిపోర్టర్ జోగు శ్రీనయ్య వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు ఉప సర్పంచులు మరియు వార్డ్ మెంబర్లు పాల్గొనడం జరిగింది.

## లార్డ్స్ పాఠశాలలో పోషక ఆహార ప్రదర్శన...



**బాలాపూర్ ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి) :** మనం తినే ఆహారంలో పోషక విలువలు తప్పనిసరి కలిగి ఉండాలని లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం బడంగ్పేట్ లార్డ్స్ పాఠశాలలో ఆరోగ్యకరమైన ఆహార పదార్థాల ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల ఆరోగ్యకరమైన వంటకాలను పాఠశాలలో ప్రదర్శించారు. ఉపాధ్యాయులు వాటిలోని పోషక విలువలను విద్యార్థులకు వివరించారు. వివిధ రకాలైన పండ్లు, కూరగాయలు, డ్రై ఫ్రూట్స్‌తో అందమైన ఆకృతులను తయారుచేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రతి ఆహార పదార్థంలోనూ ఉన్న విటమిన్‌లను ప్రోటీన్లను ఖనిజలవణాలను శరీరానికి ఎలా ఉపయోగపడతాయో వివరించారు. జంక్ ఫుడ్ వల్ల కలిగే నష్టాలు ఇంట్లో తయారు చేసిన ఆహారం వల్ల కలిగే లాభాలు గురించి అవగాహన కల్పించారు. తల్లిదండ్రులకు ఆరోగ్యకరమైన టిఫిన్ బాక్స్ తయారీపై పలు సూచనలు అందించారు. విద్యార్థుల్లో పోటీ భవనతో పాటు ఆరోగ్యం పై బాధ్యత పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రామిడి సంతోష్, ఇంచార్జ్ రేఖ సాగర్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## హోప్ పౌండేషన్ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం

– హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):** హోప్ పౌండేషన్ చైర్మన్ కొండ విజయ్కుమార్ ఆద్వర్యంలో హుడాకాలనీలోని హోప్ ఫౌండేషన్ కార్యాలయం వద్ద ప్రతి శనివారం అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది. హోప్ పౌండేషన్ ఆద్వర్యంలో ప్రతి శనివారం నిర్వహించే అన్న సమారాధన కార్యక్రమంలో భాగంగా ఈ శనివారంతో 172 వారానికి చేరుకుంది. ఈ సంధర్భంగా సుమారు 3100 మంది పేదప్రజలు పాల్గొని అన్నసమారాధన గావించారు. ప్రతి శనివారం ఇక్కడికి వచ్చి కడుపునిండ భోజనం చేస్తున్నామని పలువురు పేద ప్రజలు తెలిపారు. రోజంతా కష్టపడితేగాని పూటగడవదు, కాని ప్రతి వారం ఇక్కడ మాత్రం ఉచితంగా భోజనం లభిస్తుందని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన ఆరెల్లి కనకయ్య స్మారక క్రికెట్ టోర్నమెంట్,

### విజేతలకు ట్రోఫీ ప్రధానం చేసిన ఆరెల్లి ,శ్రీధర్ శ్రీకర్,

ఎండపల్లి,ఫిబ్రవరి 21, ప్రజా జ్యోతి మండలంలోని అంబారిపేటలో స్తానికులు ఆరెల్లి కనకయ్య స్మారకర్థం వారి కుమారులు ఆరెల్లి శ్రీధర్,శ్రీకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీ కీడా అభిమానులు ప్రజల మధ్య గురువారం ముగిసింది,ఈ సందర్భంగా యువకులతో



నిర్వాహకులు,క్రికెట్ ఆడి ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్తానికంగా గ్రామస్తాయిలో ఉన్న క్రికెట్ ఆటగాళ్లను ప్రోత్సహించడానికి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని,తెలిపారు, అలాగే గ్రామ సర్పంచ్,మాట్లాడుతూ క్రీడల వల్ల స్నేహ సంబంధాలు పెరుగుతాయని,ఆరోగ్యంగా ఉంటారని,ఈ సందర్భంగా వారి తండ్రి ఆరెల్లి కనకయ్య స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన శ్రీధర్ శ్రీకర్లను అభినందించారు, అనంతరం నిర్వాహకులు మొదటి విజేత వెంకటేష్ టీంకు ట్రోఫీ 5555 ప్రైజ్ మనీ, ద్వితీయ విజేతకు 3333 ప్రైజ్ మనీ అందజేయడం జరిగింది,కాగా గ్రామంలో వారి నాన్న స్మారకార్థం వారి కుమారులు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం పట్ల అటు గ్రామస్తుల నుండి, ఇటు క్రికెట్ అభిమానుల నుండి అభినందనలు వెలువెత్తుతున్నాయి,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దర్శనాల నరేష్ ,క్రికెట్ ఆటగాళ్లు అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు,

## బాడ్మింటన్ పోటీలకు తాటిపల్లి విద్యార్థుల ఎంపిక ...

జగిత్యాల రూరల్ , ఫిబ్రవరి 21 , (ప్రజా జ్యోతి ,) జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే 11మంది విద్యార్థిని విద్యార్థులు ఖమ్మం



లో జరిగే బాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారు, సీఎం కప్ లో భాగంగా బాల్ బాడ్మింటన్ పోటీలకు విద్యార్థిని విద్యార్థులు ఎంపిక కావటం జరిగిందని పాఠశాలప్రధానోపాధ్యాయులు గంగాధర్, పిఈటి సతీష్, తెలిపారు,ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ , ప్రజాప్రతినిధులు ,గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు...

## లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

రాయికల్, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి). రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామంలో ఆదివారం రోజు నక్కలగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం మహా అన్నదానం రథోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో, గ్రామ ప్రజల సౌజన్యంతో





ఏర్పాట్లు పూర్తి అయ్యాయని అర్చకులు వెంకట కృష్ణ తెలిపారు. ఆదివారం రోజున జరిగే శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం, మహా అన్నదాన కార్యక్రమం,రథోత్సవ కార్యక్రమాలకి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకి పాత్రులు కాగలరని నిర్వాహకులు గ్రామ పంచాయతీ పాలకవర్గం వారు కోరారు.వీరు మాట్లాడుతూ యాచమనేని గంగారావు –రాధమ్మ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు అన్నదాన వితరణకి, బహోత్సవాలు మొదలైన రోజు నుండి భక్తులకి యువ మిత్ర యూత్ వారు త్రాగు నీరు అందించారని తెలిపారు.వీరికి గ్రామ పాలక వర్గం తరుపున, గ్రామ ప్రజల తరుపున సర్పంచ్ గుర్రం మహేందర్ –భావన, ఉప సర్పంచ్ మూగల సంజీవ చారి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యేని సన్మాణించిన నాయకులు

రాయికల్ ఫిబ్రవరి 21, (ప్రజా జ్యోతి), మండలంలోని భూపతీపూర్ గ్రామ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రోజు జగిత్యాల నియోజక వర్గం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్వామివారిని దర్శించుకుని వేములవాడ అర్చకులు వేముగంటి గిరిధరాచార్యులు, ఆలయ




అర్చకులు కాకుస్తం వెంకటకృష్ణ, వెంకటరమణ సమక్షంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉపసర్పంచ్ సంజీవచారి నాయకులు మహేందర్ గౌడ్, చంద్రశేఖర్,శేఖర్ రెడ్డి, లక్ష్మీనారాయణ,ముత్యం రెడ్డి, హరీష్ వార్డ్ మెంబెర్స్ పృథ్వీ, రాము ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని జ్ఞాపిక సాలువాతో సన్మానించారు.

# పేద ప్రజల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### మేడిపల్లి మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్

మేడిపల్లి ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి ) పేద ప్రజల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం మేడిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో 39 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తున్నాయని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా బలహీన వర్గాలకు తోడ్పడే లక్ష్యంతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా పెళ్లి ఖర్చులకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. అలాగే రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా, ఉచిత విద్యుత్ సరఫరా, పంటల బీమా వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించారు.మహిళల సాధికారత కోసం మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం, గృహలక్ష్మి పథకం ద్వారా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించే పథకం వంటి కార్యక్రమాలు ప్రజలకు ఉపశమనం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.మేడిపల్లి మండల కేంద్రంలో సుమారు 45 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని మండల వ్యాప్తంగా 400 పై చిలుకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని వాటి నిర్మాణం శరవేగంగా జరుగుతుందని తెలిపారు.మొన్నటి రోజున ప్రభుత్వం బేస్మెంట్ లెవల్లో నిర్మాణం అయిన ఇండ్లకు వెసులుబాటు కల్పించిందని ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు..

ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, బహుళజాతి సంస్థల ప్రతినిధులతో గ్లోబల్ సమ్మిట్లోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో ఐటీ, ఔషధ తయారీ, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, డేటా సెంటర్లు, తయారీ రంగాల్లో వేల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టేందుకు పలు అవగాహన ఒప్పందాలు (మౌస్ ) కుదుర్చారని తెలిపారు.ఈ పెట్టుబడుల ద్వారా లక్షలాది మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నాయని అన్నారు..సమ్మిట్ ద్వారా వచ్చిన పెట్టుబడులు రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలను పెంచుతాయని రాష్ట్రాన్ని దేశంలోనే పెట్టుబడులకు అత్యంత అనుకూల గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.మేడిపల్లి మండల ప్రజల చిరకాల కోరిక ప్రభుత్వ



జూనియర్ కళాశాల మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.. రానున్న రోజుల్లో మేడిపల్లి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మునీందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ కుమార్, మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ నేతల అబద్ధపు ప్రచారాలు: వైస్ చెర్మన్ కనికరపు రాకేష్.

వేములవాడ, ఫిబ్రవరి, 21:ప్రజా జ్యోతి. దళితుల కోసం పదేళ్లలో చేసిందేమిటి? రాజన్న సాక్షిగా బీఆర్ఎస్‌ను నిలదీసిన కనికరపు రాకేష్.. ప్రాంతంతో సంబంధం లేని నేతలతో రాజకీయాలా? బీఆర్ఎస్ తీరుపై తీవ్ర ఆగ్రహం. ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చి, ఫోటోలకు ఫోజులిచ్చి మాయమయ్యే నాయకులను ఇప్పటికే తిరస్కరించారు.

ఓటమి భయంతోనే బీఆర్ఎస్ నేతల ఆత్మన్యూనతా భావం: వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రకటన..

వేములవాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక, ఉనికి కోసం పాకులాడుతున్న బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదమని వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ తీవ్రంగా ఖండించారు. ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిన ఆ పార్టీ నాయకులు, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి చేస్తున్న రాజకీయం పట్ల ప్రజలు విసుగు చెందారని ఆయన ధ్వజమెత్తారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం ఉన్న నాయకులు, ఏనాడో కాలం చెల్లిన పార్టీలో ఎలా ఉంటారని ప్రశ్నిస్తూ, ప్రజా క్షేత్రంలో ఉండి పని చేయాలనే ఉద్దేశంతోనే ఎందరో నాయకులు కాంగ్రెస్ గూటికి చేరుతున్నారని, దీన్ని పార్టీ మార్పుగా కాకుండా ప్రజల వైపు వేసిన సామాజిక అడుగుగా చూడాలని రాకేష్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ కౌన్సిలర్ల చేరికపై ఆ



పార్టీ నేతలు చేస్తున్న రాద్ధాంతం వారిలోని ఆత్మన్యూనతా భావానికి, ఓటమి భయానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. దళితుల సంక్షేమం గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీకి లేదని, పదేళ్ల కాలంలో దళితులకు మీరు చేసిందేమిటి? మీరు నిర్మించిన దళిత గడపల నాణ్యత ఎంత? దీనిపై రాజన్న గుడి ముందే బహిరంగ చర్చకు సిద్ధమా? అని ఆయన పత్రిక ప్రకటనలో సవాల్ విసిరారు.

ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చి, ఫోటోలకు ఫోజులిచ్చి మాయమయ్యే నాయకులను వేములవాడ ప్రజలు ఇప్పటికే తిరస్కరించారని, అందుకే మొన్నటి ఎన్నికల్లో మూడో స్థానానికి పరిమితం చేశారని గుర్తు చేశారు. వేములవాడ గల్లీ గల్లీ తెలిసిన నాయకులం మేము, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములమవుతుంటే.. కనీసం ఇక్కడి వార్డుల పేర్లు కూడా తెలియని వ్యక్తులను తెచ్చి ప్రెస్ మీట్లు పెట్టించడం బీఆర్ఎస్ రాజకీయ ఖాళీతనానికి పరాకాష్ట అని విమర్శించారు. పదేళ్ల నిర్లక్ష్యానికి గురైన రోడ్లు, బ్రిడ్జులు, డ్రైనేజీ వ్యవస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరిస్తోందని, ప్రజల్లో వస్తున్న మార్పే అభివృద్ధికి నిదర్శనమని రాకేష్ పేర్కొన్నారు. ప్రజల కడుపు నిండితే బీఆర్ఎస్ నాయకులకు కడుపులో మంట ఎందుకని, అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలే మీకు సరైన బుద్ధి చెబుతారని, మాటలతో రాద్ధాంతాలు చేయడం కాదు.. అభివృద్ధి చేసే దమ్ముంటే నిరూపించుకోవాలని ఆయన సవాల్ విసిరారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మరింత వేగంగా, వేములవాడను ఆదర్శవంతమైన పట్టణంగా మారుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు...®T

## వేములవాడ పట్టణం, అభివృద్ధికి కృషి చేస్తా. చైర్మన్, పుల్కమ్. రాజు.

వేములవాడ, ఫిబ్రవరి, 21.ప్రజా జ్యోతి. వేములవాడ పట్టణం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మునిసిపల్ చైర్మన్, పుల్కమ్. రాజు అన్నారు. వేములవాడఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది.శ్రీనివాస్,అండదండలతో, మునిసిపల్ కౌన్సిలర్, అందరం, కలిసి, ప్రజల నమ్మకంను,వమ్ము చేయకుండా,అన్నివేళలా,అందుబాటులోఉండిసేవ చేస్తాముఅన్నారు....

వేములవాడఎమ్మెల్యేఆది.శ్రీనివాస్,వైస్చైర్మన్,నరాల.శేఖర్,మున్సిపల్ కౌన్సిలర్ల సమక్షంలో జరిగిన ఈకార్యక్రమంలోరాజుమాట్లాడుచూ,పారదర్శకముగాపరిపాలనఅందిస్థామని ,పారిశుధ్యనిర్వహణ, త్రాగునీటిసరఫరా,పైన ప్రత్యేక ద్రుష్టి పెడతాము అని అన్నాడు. వేములవాడ ఎమ్మెల్యే,ఆది. శ్రీని వాస్ మాట్లాడుచూ,వేములవాడ అభివృద్ధికొరకు,ప్రజలుకాంగ్రెస్పార్టీకిఅధికారంఇ



చ్చారు,వారినమ్మకంనువమ్ముచేయమనిచెప్పారు.మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల,ప్రమాణస్వీకారముసందర్భంగాఏర్పాటుచేసినసమావేశంలో మాట్లాడారు....



## ఎల్లారెడ్డిపేట కేజీబీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరీమ అగర్వాల్.

### గత ప్రస్తుత పత్రాలు సాధన చేయాలి విద్యార్థులకు సూచన.....

ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 21( ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మాస్పూర్ కేజీవీబీ పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి .పదో తరగతి విద్యార్థుల క్లాస్ రూమ్ లోకి వెళ్లి పర్యవేక్షణ చేసి విద్యార్థుల నుంచి ప్రశ్నల ద్వారా బోర్డు పైన మ్యాపు వేయించి విద్యార్థులు పరీక్షించారు. పదో తరగతి పరీక్షల్లో ప్రతి సబ్జెక్టు చదవాలి రాయాలని పాత క్వశ్చన్ పేపర్లు క్షుణ్ణంగా పరిశీలించి ప్రిపరేషన్ కొనసాగించాలని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. వంటగది, స్టోర్ రూమ్, భోజనానికి వినియోగించే హార పదార్థాల ధాన్యతలు తనిఖీ చేశారు .అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## దమ్మన్నపేటలో ఉచిత వైద్య శిబిరం.

గంభీరావుపేట ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి): గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో దమ్మన్నపేటలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం నాలుగో రోజులో భాగంగా ఎన్ఎస్ఎస్ సెల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పాక ధర్మపురి ఆధ్వర్యంలో ప్రతిమ ఫౌండేషన్ వారి సౌజన్యంతో శనివారం ఈరోజు దమ్మన్నపేట గ్రామ ప్రజలకు మరియు పరిసర ప్రాంతాలలో ఉన్న గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ దుంపల చంద్రశేఖర్ రెడ్డి గారి సమక్షంలో ప్రారంభించడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రతిమ ఫౌండేషన్ వారు జనరల్ మెడిసిన్– డాక్టర్ శ్రీకర్, జనరల్ సర్జన్– డాక్టర్. కే నవ్య, ఆప్తమాలజీ– డాక్టర్. శివాని, ఎముకలకు మరియు కీళ్లనొప్పులకు– డాక్టర్. వరుణ్, స్త్రీలకు సంబంధించిన వ్యాధులకు– డాక్టర్. తేజశ్రీ, తదితర వ్యాధులతో బాధపడుతున్న గ్రామ ప్రజలకు, పరిసర ప్రాంత ప్రజలకు సుమారు 250 మందికిపైగా వైద్య సేవలు నిర్వహించి, ఉచిత మందుల పంపిణీ చేయడం




జరిగింది. తదనంతరం మొక్కలు నాటారు. కళాశాల ప్రిన్సిపాల్ గారికి, ప్రతిమ ఫౌండేషన్ వారికి గ్రామ సర్పంచ్ ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచి అమిత్ ఫాషా, ప్రతి మా ఫౌండేషన్ మేనేజర్ వంగ గీతారెడ్డి , వివిధ విభాగాల కు చెందిన డాక్టర్లు, మరియు , వార్డ్ మెంబర్లు, గ్రామ కార్యదర్శి, కళాశాల అధ్యాపక బృందం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి చేయూత

కొడిమ్యాల, ఫిబ్రవరి 21,(ప్రజాజ్యోతి): మండలం డబ్బుతిమ్మయపల్లి గ్రామానికి చెందిన కొంపల్లి విజయ ఇటీవల రోడ్డుప్రమాదంలో మృతి చెందడం జరిగింది.ఆమె కుటుంబాన్ని ఏలేటి



కమలాకర్ రెడ్డి పరామర్శించి రూ.20 వేల ఆర్థికసాయాన్ని శనివారం అందించారు. కార్యక్రమంలో సురకంటి ముత్యం రెడ్డి, మధు, సంజీవ్, సత్తయ్య పాల్గొన్నారు.

## రాచర్ల బొప్పాపూర్ నుంచి పశ్చిమబెంగాల్ వరకు విజయ యాత్ర......

### జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడలకు డీ శృతిక ఎంపిక.....

ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 21( ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ పీఎం శ్రీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న డి శృతిక తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ అండర్ 16 బాలికల వాలీబాల్ విభాగంలో అత్యంత ప్రతిభ ప్రతిభా కనబరిచిన క్రీడాకారుని ఫిబ్రవరి 12 నుంచి 20 వరకు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలంలోని మగ్గిడి గ్రామంలో జరిగినటువంటి సబ్ జూనియర్ వాలీబాల్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో నుంచి జాతీయ స్థాయికి ఎంపిక జరిగింది వారు




ఈనెల 24 నుంచి మార్చ్ ఒకటి వరకు పశ్చిమ బెంగాల్ లో జరిగే పోటీలకు ఎన్నికైనట్టు పాఠశాల ఫిజికల్ అక్బర్ తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ప్రధానోపాధ్యాయురాలు మధుమాలతి విద్యార్థి స్మృతికలు అభినందించారు.

## ఎల్లారెడ్డిపేటలో మేకల గొర్రె ల అంగడిని (సంత ) ప్రారంభించిన సర్పంచ్....

ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గాయత్రి డిగ్రీ కళాశాల సాధు వెంకటరెడ్డి ఐటిఐ కళాశాల పక్క గల కాళీ మైదానంలో శనివారం రోజున



ఎల్లారెడ్డిపేట గ్రామ సర్పంచ్ ఎలగందుల నరసింహులు ఆధ్వర్యంలో మేకల గొర్రెల అంగడిని ప్రారంభించారు. చుట్టుపక్కల గ్రామాల వారు ఈ సంతని వినియోగించుకోవాల్సిందిగా సర్పంచి పాలకవర్గము విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో గ్రామంలోని అన్ని కుల సంఘాల అధ్యక్షులు పాలకవర్గం పాల్గొన్నారు.

## "అమ్మ ఫౌండేషన్" వారి చే పదిరాలో నిరుపేద కుటుంబానికి 50 కిలోల బియ్యం వితరణ

ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలంలో ని పదిరాగ్రామంలో "అమ్మ ఫౌండేషన్" వారి చే నిరుపేద రజకులు కంచర్ల కిషన్ అనారోగ్యంతో అకాల మరణం చెందడం



ఆయన భార్య పద్మ ముగ్గురు ఆడపిల్లల కుటుంబ పరిస్థితి కృష్ణంగా ఉందని గ్రామస్తుల ద్వారా అమ్మ ఫౌండేషన్ కన్వీనర్ ఆకుల మురళి మోహన్ గౌడ్ తెలుసుకొని వారికి 50 కిలోల బియ్యాన్ని వితరణగా అందించాడు. వారికి ప్రభుత్వం ఉపాధి అందించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశాడు.

## పీఎం శ్రీ బొప్పాపూర్ పాఠశాలలో పేరెంట్స్& ఉపాధ్యాయులు సమావేశం.

### పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి మధుమాలతి....



ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 21( ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ లోని పీఎం శ్రీ పాఠశాలలో శనివారము 10:30 కు పిల్లల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులతో కలిసి సంయుక్తంగా పేరెంట్స్ టీచర్స్ అసోసియేషన్ మీటింగ్ ను ప్రధానోపాధ్యాయురాలు మధుమాలతి అధ్యక్షతన జరిగింది. పాఠశాలల్లోని మౌలిక వసతుల పైన విద్యార్థుల చదువు పైన ఉపస్థితి పైన క్రమశిక్షణ వంటి వాటిపైన ఆసక్తికరమైన చర్చను జరిగింది. ప్రధానోపాధ్యాయురాలు సంపూర్ణ సమాధానాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

### ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం మహోత్సవంలో
## పాల్గొన్న గోవిందపురం ఎల్ కాంగ్రెస్ నాయకులు



**బోనకల్ ఫిబ్రవరి 21 ప్రజాజ్యోతి** మండల పరిధిలోని గోవిందపురం ఎల్ గ్రామంలో ఇందిరమ్మ రాజ్యం, ప్రజాపాలనలో..రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక డవిద్యుత్, ప్రణాళిక శాఖ మంత్రి వర్యులు మల్లు భట్టి కృషితో.. గోవిందపురం గ్రామంలో కాకపోయినా సుబ్బారావు కు మంజూరైన నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటికి రిబ్బన్ కట్ చేసి . గృహప్రవేశం చేసిన గ్రామ శాఖ అధ్యక్షులు ఉమ్మినేని బాబు కార్యక్రమా ప్రారంభించిన గ్రామ నాయకులు కళ్యాణపు నాగేశ్వరరావు యువజన నాయకుడు రమేష్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ధరంపురి స్వరూప మంద రాజమణి సాదం కొండలు ఆదూరి మనోజ్ కుమార్ ఉమ్మినేని ప్రవీణ్ అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. మల్లు భట్టి విక్రమార్క కృషితోలి మధిర నియోజకవర్గంలోని శరవేగంగా ఇందిరమ్మ ఇల్లు పూర్తి అవుతున్నాయని, సకాలంలో బిల్లులు అందుతున్నాయని, ప్రతి ఒక్కరూ సకాలంలో ఇల్లులు పూర్తి చేసుకోవాలని అన్నారు. ప్రజాపాలన ప్రభుత్వంలోని ప్రతి పేదవారు సొంత ఇంటిని నిర్మించుకోవడం చాలా సంతోషంగా ఉందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లయ్య బాలకృష్ణ వెంకటేశ్వర్లు తిరుమలి రామకృష్ణ వీరబాబు కిరణ్ ఎస్ కే పాషా కృష్ణ యాకోబ్ తదితులు పాల్గొన్నారు.

### మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాతను సన్మానించిన
## ఎరుపాలెం సర్పంచ్ నండ్రు అశ్విని ఉపసర్పంచ్ షేక్ షాభాషి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఇల్లందులపాడు నాలుగో వార్డ్ కౌన్సిలర్ గా పోటీ చేసి ఘన విజయం సాధించి మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన సామినేని సుజాత శనివారం జమలాపురం లో మొక్కుబడును తీర్చుకోవడానికి వెళుతుండగా మార్గమధ్యలో మున్సిపల్చైర్మన్ కలిసి చిరు సన్మానం చేసిన ఎర్రుపాలెం సర్పంచ్ నండ్రు అశ్విని,ఉపసర్పంచ్ షేక్ షాభాష, ఎర్రిపాలెం టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు ఆత్మ కమిటీ డైరెక్టర్ ఇస్మాయిల్ , ఆత్మ కమిటీ డైరెక్టర్ కంచర్ల వెంకట నరసయ్య వార్డు సభ్యులు రాజేష్, హుస్సేన్,శివాలయం కమిటీ చైర్మన్ మగినం జయమ్మ షేక్ మైసూర్ తదితరులు

## వర్షిణి-హర్షిణి ప్రతీరూపాలు..!

### – నేడు కవలల దినోత్సవం



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని గోపి ఉపేందర్-నాగలక్ష్మి దంపతులకు వర్షిణీ-హర్షిణీ కవల పిల్లలు ఉన్నారు. వీరి వయుస్సు 13 సంవత్సరాలు...వీరు ఒకరికి ఒకరు ప్రతిరూపంగా కనిపిస్తారు. ఒకరిని వదిలి..ఇంకోకరు ఉండలేరు... అభిప్రాయాలు, ఇష్టాలు, అభిరుచులు అన్నీ ఒకే తీరుగా ఉంటాయి. ఒకరంటే ఒకరు ఆవాజ్యమైన ప్రేమ కనపరిచే వీరిద్దరు చదువులో కూడ పోటీ పడి చదువుతారు...అలాగే చదివి గురుకుల పాఠశాల లోనే సీటు సాధించారు. ప్రస్తుతం నేలకొండపల్లి గురుకుల బాలికల పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నారు. ప్రతీ ఏటా తల్లిదండ్రులు ఫ్రిబవరి 22 కవలల దినోత్సవం ను ఘనంగా నిర్వహిస్తారు.

## 17వ కౌన్సిలర్లే వైస్ చైర్మన్లు

- 2 పర్యాయాలు ఆ వార్డుకే ప్రాధాన్యత
- గత బీఆర్ఎస్ హయాంలో ఎస్డి జానీ, ప్రస్తుతం పెండేల రాజు
- వైస్ చైర్మన్ రాజు తనగైన గుర్తింపు కోసం నిరంతరం కృషి
- నమ్మి ఓట్లు వేసిన వార్డు ప్రజల రుణం తీర్చుకుంటా..
- ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయనంటున్న వైస్ చైర్మన్ పెండేల రాజు





**ఇల్లందు, ఫిబ్రవరి 21, ప్రజాజ్యోతి:** ఇల్లందు మున్సిపల్ పరిధిలో 24 వార్డులకు గాను ఆ ఒక్క వార్డులో గెలిచిన కౌన్సిలర్లే రెండు పర్యాయాలు మున్సిపల్ వైస్ చైర్మన్ లు అవడం జరిగింది. గత మున్సిపల్ ఎన్నికల్లో అప్పటి అధికార బిఆర్ఎస్ పార్టీ తరఫున 17వ వార్డు నుండి పోటీ చేసి గెలుపొందిన ఎస్డి జానీ పాషా తో పాటు ప్రస్తుతం అదే వార్డు నుండి అధికార కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన పెండేల రాజు వైస్ చైర్మన్లు అయ్యారు. వార్డు ప్రజల ఆశీర్వాదాలతో ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి తనను వైస్ చైర్మన్ చేసేందుకు సహకరించిన ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వైస్ చైర్మన్ పెండేల రాజు ముందుకు సాగనున్నారు. అదేవిధంగా తనను ఆదరించిన 17వ వార్డు ప్రజల రుణం తీర్చుకునే అవకాశం కౌన్సిలర్ తో పాటు వైస్ చైర్మన్ రూపంలో వచ్చిందని, వార్డు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వార్డు అభివృద్ధి తన లక్ష్యంగా ముందుకు సాగుతానని స్పష్టం చేస్తున్నారు. వార్డులో ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట మేరకు తన అన్న పెండేల హరికృష్ణ సహకారంతో వార్డులో అర్హులైన ప్రతి పేద ఇంట్లో పెండ్లి ఖర్చులకు రూ. 5వేలు, వార్డులో ఎవరైనా పేదలు మృతి చెందితే వారి దహన సంస్కారాల కోసం వారి కుటుంబ సభ్యులకు రూ. 5వేలు, వార్డులోని పేద కుటుంబాలకు చెందిన గర్భిణి స్త్రీల డెలివరీ ఖర్చులకు రూ. 5వేలు సహాయం చేయనున్నట్లు వైస్ చైర్మన్ పెండేల రాజు తెలిపారు. తన 17వ వార్డుతోపాటు ఇల్లందు మున్సిపల్ పరిధిలోని మిగిలిన వార్డుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆశీస్సులతో మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ ఆధ్వర్యంలో, వార్డు కౌన్సిలర్ల సహకారంతో ఇల్లందు మున్సిపాలిటీని దేశ, రాష్ట్రస్థాయిలో అగ్రభాగాన నిలుపుతామని స్పష్టం చేశారు. ముఖ్యంగా వార్డుతో పాటు మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో మంచినీరు, డ్రైనేజీ, శానిటేషన్, వీధిలైట్లు సమస్య లేకుండా చూస్తానని తెలిపారు. ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చిన నిత్యం అందుబాటులో ఉంటానని, ప్రజలు ఎవ్వరూ అధైర్య పడవద్దు అని భరోసా ఇచ్చారు.

**ఇచ్చిన హామీల అమలుకు శ్రీకారం**

మున్సిపల్ ఎన్నికల సమయంలో తన అన్న పెండేల హరికృష్ణ సహకారంతో వార్డులో అర్హులైన ప్రతి పేద ఇంట్లో పెండ్లి ఖర్చులకు రూ. 5వేలు, వార్డులో ఎవరైనా పేదలు మృతి చెందితే వారి దహన సంస్కారాల కోసం వారి కుటుంబ సభ్యులకు రూ. 5వేలు, వార్డులోని పేద కుటుంబాలకు చెందిన గర్భిణి స్త్రీల డెలివరీ ఖర్చులకు రూ. 5వేల సహాయానికి శనివారం పెండేల హరికృష్ణ, వైస్ చైర్మన్ పెండేల రాజు లు శ్రీకారం చుట్టారు. 17వ వార్డుకు చెందిన ఆలూరి ఆదిలక్ష్మి కుమార్తె జెసిక ఆడబిడ్డకు జన్మనివ్వడం జరిగింది. దింతో వారి ఇంటికి వెళ్లి రూ. 5 వేలు అందజేశారు. ప్రతి పేద కుటుంబానికి ఇదేవిదంగా తమవంతు ఆర్థిక సహాయం చేస్తామని స్పష్టం చేశారు.

## వైరా వైస్ చైర్మన్ కోసం చక్రం తిప్పిన కట్ల రంగారావు

### – నమ్మకానికి దక్కిన గౌరవం



టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు



వైరా వైస్ చైర్మన్ కట్ల సంతోష్

**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 21 ప్రజాజ్యోతి** వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ పదవి కట్ల సంతోష్ కి దక్కటానికి టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు కీలక భూమిక పోషించారు. కాంగ్రెస్ లో గ్రూపు రాజకీయాలు సహజం అయినప్పటికీ, ఖమ్మం జిల్లాలో మరింత బలంగా ఉన్నాయి. వైరాలో మూడు గ్రూపులుగా ఉన్నా కాంగ్రెస్ వర్గాలు భట్టి వర్గం మున్సిపాలిటీ పైన ఆధిపత్యం చాలాయించింది. ఆ వర్గ నేతలు డాక్టర్ కాప చంద్రకళకి చైర్పర్సన్ పదవి విప్పించుకోగా, మంత్రి పొంగలిటి వర్గానికి చెందిన కౌన్సిలర్లకు పదవులు రాలేదు. రేణుక చౌదరి వర్గానికి చెందిన కట్ల సంతోష్ వైస్ చైర్మన్ గా నియమించబడ్డారు. ఈ పదవి కోసం కట్ల రంగారావు రాష్ట్రస్థాయిలో చక్రం తిప్పారు. ఆయన స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ని ఒప్పించారు. రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకా చౌదరి ద్వారా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో మాట్లాడించి పదవి తమ వర్గానికి ఇప్పించుకోవడంలో సఫలీకృతులయ్యారు. గత 40 ఏళ్లుగా కాంగ్రెస్ నే నమ్ముకొని ఉన్న కట్ల రంగారావు వర్గానికి పదవి రావడం కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందం వెల్లివిరిసింది. అధికారం ఉన్న లేకపోయినా నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి పార్టీలోనే కొనసాగటం ఆయన నీతి నిజాయితీకి అద్దం పడుతుంది. కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు కూడా పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన నిబద్ధత కలిగిన నాయకుడిగా ఆయనకు వైరాలో పేరు ఉంది. అవకాశవాద రాజకీయాలకు దూరంగా ఉండే రంగారావు విద్యార్థి దశ నుండి పి డి ఎస్ యు ఉద్యమాలలో చురుగ్గా పాల్గొన్నారు. ఆ రోజుల్లో కాంగ్రెస్ కుటుంబాల్లో పిల్లలు, పి డి ఎస్ యు లో, కమ్యూనిస్టు కుటుంబాల పిల్లలు ఎస్ ఎఫ్ ఐ, ఏ ఎస్ ఎఫ్ ఐ సంఘాలలో పనిచేసేవారు. అభ్యుదయ భావాలను పునికి పుచ్చుకున్న రంగారావు సౌమ్యశీలి అజాత శత్రువు. తర్వాత కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘంమైన ఎన్ ఎస్ యు ఐ లీడర్ గా, పనిచేశారు. చదువు తర్వాత యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా జిల్లా, రాష్ట్రస్థాయిలో యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా , డిసిసి ఫోక్స్ పర్సన్ గా, జౌళి శాఖ టూత్ బోర్డు డైరెక్టర్గా, పిసిసి కార్యదర్శిగా, జిల్లా టెలికాం మెంబర్గా, డి సి సి టాస్క్ ఫోర్స్ యూత్ సెక్రటరీగా, కరీంనగర్ పార్లమెంటరీ కాంగ్రెస్ క్యాంపియన్ ఉపాధ్యక్షుడిగా, పనిచేసిన ఆయన ప్రస్తుతం టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. కాంగ్రెస్ గ్రూపు రాజకీయాల్లో పొంగులేటి సుధాకర్ రెడ్డి అనుచరుడిగా ఉన్న రంగారావు, సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి బిజెపిలోకి వెళ్ళినప్పుడు, కట్ల రంగారావుకి పెద్ద పదవితోపాటు భారీ ఆఫర్ ఇచ్చినప్పటికీ, కాంగ్రెస్ పార్టీని వీడకుండా, సిద్ధాంతాలకు కట్టుబడిన నాయకుడిగా పేరు గడించారు. ఆ తర్వాత కేంద్ర మాజీ మంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి అనుచరుడిగా రాష్ట్రస్థాయిలో రాజకీయ ముద్ర వేశారు. తన తమ్ముడు కట్ల సంతోష్ కి వైస్ చైర్మన్ పదవి ఇప్పించుకోవటంలో కట్ల రంగారావు మార్కు చూపించాడని పురప్రజలు భావిస్తున్నారు.

## పాఠశాల నిర్వహణ ఉపాధ్యాయుల పనితీరు భేష్

### – సర్పంచ్ అంజన్ బాబు, ఏఏపిసి చైర్మన్ మాణిక్యమ్మ

**మధిర ప్రజా జ్యోతి** మండల పరిధిలోని యుపిఎస్ ఖమ్మంపాడు పాఠశాలలో ప్రతి నెల 4 వ శనివారం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన పిటీఎం మీటింగు శనివారం ప్రధానోపాధ్యాయులు ఆర్వి సత్యనారాయణ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన గ్రామ సర్పంచ్ అంజన్ బాబు, ఏఏపిసి చైర్మన్ మాణిక్యమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకై ప్రభుత్వం ఎన్నో రకాల చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వం కల్పించే సదుపాయాలను, తల్లిదండ్రులు వినియోగించుకొని విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించి వారి భవిష్యత్తు అద్భుతంగా ఉండేలా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పరస్పర సహకారంతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించడం, స్కావెంజర్ ల నియామకం వంటి మంచి నిర్ణయాలను ఈ ప్రభుత్వం తీసుకుందని పేర్కొన్నారు గ్రామస్తులు తల్లిదండ్రులు సహకారంతో ఉపాధ్యాయుల కృషితో అన్ని అంశాల్లో ఖమ్మంపాడు పాఠశాల మండలంలోనే ముందుండటం సంతోషదాయకమని పేర్కొన్నారు. పాఠశాల నూతన భవన నిర్మాణానికి ఉపాధ్యాయ బృందం 50 వేల రూపాయలు విరాళాలు ఇవ్వటం హర్షించదగిన పరిణామం అని పేర్కొన్నారు. విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ హాజరు ప్రతిరోజూ 90 శాతం పైగా ఉండటం అభినందనీయమని పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థుల చదువు, పాఠశాల పరిశుభ్రత మధ్యాహ్నం భోజనం ఉపాధ్యాయుల పనితీరు తదితర అంశాలపై గ్రామ సర్పంచ్ ఏఏపిసి చైర్మన్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేస్తూ పాఠశాలను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు.పాఠశాల అభివృద్ధిలో మా సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు జిటి రామచంద్రారెడ్డి, షేక్ మదార్ ఆర్ బ్రహ్మారెడ్డి వి లక్ష్మారెడ్డి వి లక్ష్మీప్రసన్న కె.సునీత విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

### కార్మికులకు ఇచ్చిన హామీలను
## ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో అమలు చేయాలి

### – సీఐటీయూ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు



**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి** ఆశా కార్యకర్తల సమస్య పరిష్కారం కోసం ఫిబ్రవరి 23న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు పిలుపునిచ్చారు. ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు ప్రాథమిక వైద్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రశాంత్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మద్దాల ప్రభాకరరావు మాట్లాడుతూ ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు చెల్లించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం 50 లక్షలు చెల్లించాలని మట్టి ఖర్చుల నిమిత్తం 50 వేల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని గత కొన్ని నెలలుగా పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలతో పాటు అసెంబ్లీ.ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు 18వేలు ఫిక్స్ డ్ వేతనాలు పెంచుతామని,ఉద్యోగ భద్రత, పీఎఫ్,ఈఎస్ఐ రిటైర్మెంట్ బెనిఫిట్స్,ఇన్సూరెన్స్ లను ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో చర్చించి వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేశామనీ నేటికీ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి నేటి వరకు అనేక నిరసనలు చేశామని గుర్తు చేశారు.అయినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో తీవ్రమైన ఆందోళనకు ఆశా వర్కర్లు,ఇతర కార్మికులు ఒత్తిడికి గురవుతున్నారనీ తెలిపారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్ల ల సమస్యలు, సంఘటిత అసంగటిత కార్మికుల సమస్యలు ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో కార్మికులకు ఇచ్చిన హామీలను చర్చించి అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ మండల కార్యదర్శి నండ్రు సుధారాణి, ధనలక్ష్మి, నాగమణి,స్వర్ణ పార్వతి తదితరులు పాల్గొన్నారు

## గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

### – జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్



**పాల్వంచ, ఫిబ్రవరి 21,ప్రజాజ్యోతి** గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి గ్రామపంచాయతీ సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేసే దిశగా సమగ్ర ప్రణాళికతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్ అన్నారు, శనివారం డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇనిస్టూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాత క్యాంపస్ నందు నిర్వహించిన రెండవ విడత నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సర్పంచులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని అశ్వరావుపేట, దమ్మపేట, దుమ్ముగూడెం, ములకలపల్లి, జూలూరుపాడు, టేకులపల్లి, ఇల్లందు, లక్ష్మీదేవిపల్లి మండలాలకు చెందిన మొత్తం 233 మంది నూతన సర్పంచులకు ఈనెల 17 నుండి 21 వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. సర్పంచులు పంచాయతీరాజ్ చట్టంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, గ్రామస్థాయిలో ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు చట్టబద్ధమైన అధికారాలు , బాధ్యతలను సముచితంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. శిక్షణ కార్యక్రమంలో గ్రామపంచాయతీల పరిపాలన విధానం, గ్రామాభివృద్ధి కార్యాచరణ ప్రణాళికల రూపకల్పన, బడ్జెట్ నిర్వహణ, ఆర్థిక పారదర్శకత, ప్రజల భాగస్వామ్యం, సామాజిక బాధ్యత వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించబడినట్లు తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న కుటుంబ సంక్షేమం, విద్య, ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, సామాజికాభివృద్ధి, పేదరిక నిర్మూలన తదితర సంక్షేమ కార్యక్రమాలు గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలవ్వాలంటే సర్పంచులు నాయకత్వ లక్షణాలతో ముందుండాలని ఆయన అన్నారు. గ్రామాల్లో ప్రాథమిక సదుపాయాల కల్పన, శుద్ధి త్రాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, విద్యుత్ సదుపాయం, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం కార్యాచరణలో పెట్టి, ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు సర్పంచులందరూ సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. శిక్షణ పూర్తిచేసుకున్న సర్పంచులకు ఈ సందర్భంగా ధ్రువీకరణ పత్రాలు అందచేశారు .కార్యక్రమం ముగింపు సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు జిల్లా కలెక్టర్‌ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీపీఓ సుధీర్, శిక్షణ డీపీఓ అనూష, డీఎల్పీఓలు ప్రభాకర్, రమణ, టీజీఐఆర్డీ సెంటర్ హెడ్ సుభాష్ చంద్ర గౌడ్, ట్రైనర్లు బన్సింగ్, రవీందర్ రెడ్డి, సునీల్ కుమార్, ముత్యాలరావు, హజ్రత్ వలి, ఏపీవో రంగ, ఎస్‌బీఎం రేవతి, డిటిఎం సందీప్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ రిమ్స్ ఎస్. ఎన్. సి.యు విభాగానికి జాతీయ స్థాయి గుర్తింపు

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 21, (ప్రజా జ్యోతి): పుదుచ్చేరిలోని ప్రతిష్టాత్మక జి ప్మర్ సంస్థ నిర్వహించిన వర్క్ షాప్‌లో ఆదిలాబాద్ రిమ్స్ ఆ సుపత్రిలోని ఎస్.ఎన్.సి.యు విభాగం ప్రథమ బహుమతి తో పాటు 5 వేల రూపాయల రివార్డు



సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ రాజర్షిషా హర్షం వ్యక్తం చేశారు. ఇన్ఫెక్షన్ కంట్రోల్ క్వా లిటీ ఇంప్రూవ్‌మెంట్ ఇనిషి యేటివ్ ప్రాజెక్టులో భాగంగా రిమ్స్ బృందం ప్రదర్శించిన ప్ర తిభకు ఈ జాతీయ స్థాయి గు ర్తింపు లభించిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ పర్య వేక్షణలో, హాస్పిటల్ ఇన్ఫెక్షన్ కంట్రోల్ టీం సభ్యురాలు డాక్ట ర్ పద్మవల్లి, సిమ్మి కుమారి, డాక్టర్లు తంగాయి నాథన్, అ నంత్ రావు, ఎస్. ఎన్. సి. యు బృందం సమష్టిగా కృషి చేసి శిశు ఆరోగ్య విభాగంలో ఇన్ఫెక్షన్ల రేటును గణనీయం గా తగ్గించడంలో అద్భుతమై న ఫలితాలను సాధించారని కొనియాడారు. ఈ వర్క్‌షాప్ లో ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్సింగ్ ఆఫీసర్ సీంనీ కుమారి సమ ర్పించిన పోస్టర్ ప్రదర్శన అం దరినీ ఆకట్టుకుని మొదటి బ హుమతికి ఎంపికైందని ఆయ న తెలిపారు. ఇదే స్ఫూర్తితో జిల్లాలో వైద్య సేవలను మరిం త మెరుగుపరిచి, సామాన్యు లకు నాణ్యమైన చికిత్స అం దించాలని రిమ్స్ బృందాన్ని కలెక్టర్ అభినందించారు.

# ఇక నుంచి కలెక్టరేట్ తో పాటు మండల కేంద్రాల్లో ప్రజావాణి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 21,( ప్రజా జ్యోతి): ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రతి సోమవారం కలెక్టరేట్ స మావేశ మందిరంలో నిర్వహిం చే ప్రజావాణితో పాటు అన్ని మండల కేంద్రాల్లోని ఎం. పి. డి.ఓ కార్యాలయాల్లో 'ప్రజావా ణి' కార్యక్రమం యథావిధిగా నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ఒ క ప్రకటనలో తెలిపారు. ప్రజ లు తమ ఫిర్యాదుల కోసం జి ల్లా కేంద్రానికి రావాల్సిన అవ సరం లేకుండా, మండల కేం ద్రాల్లోని సమాచార సహాయక కేంద్రం ద్వారా డిజిటల్ పద్ధతి లో ఫిర్యాదులను నమోదు చే సి రసీదు పొందవచ్చని, సం బంధిత అధికారులను నేరుగా కలిసి సమస్యలను వివరించ వచ్చని ఆయన పేర్కొన్నారు. నమోదైన ప్రతి ఫిర్యాదుపై అ ధికారులు 30 రోజుల్లోగా పరి ష్కార నివేదిక సమర్పించడం తప్పనిసరి అని స్పష్టం చేశా రు. కార్యాలయాలకు వెళ్లలేని వారుhttps://prajavani. cgg.gov.in/ వెబ్‌సైట్‌లోని 'Adilabad Pilot' లింక్ ద్వా రా ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు నమోదు చేసుకునే సదుపా యం ఉందని తెలిపారు. పెన్ష న్లు, రేషన్ కార్డులు, భూమి, తాగునీరు వంటి ఇతర సమ స్యల పరిష్కారానికి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# ఫలించిన ఎంపీ నగేష్ ప్రయ త్నం

**జిల్లాలో ఫిబ్రవరి 27 వరకు సీసీఐ ద్వారా పత్తి కొనుగోళ్లు**

ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి ): ఆదిలాబాద్ జిల్లాలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు నిలిపి వేసిన





విషయం తెలుసుకొని ఆదిలాబాద్ పార్లిమెంట్ స భ్యులు గోడం నగేష్ శుక్రవా రం కేంద్ర టెక్స్టైల్ మంత్రాల యం జాయింట్ కార్యదర్శి కి విజ్ఞప్తి చేస్తూ జిల్లాలో రైతుల పత్తి పంట ఇంకా నిల్వలు ఉ న్నాయని వాటిని కొనుగోలు కొరకు సమయాన్ని పొడిగిం చాలని చేసిన విజ్ఞప్తి మేరకు కొనుగోలు తేదీని 27 ఫిబ్రవరి 2026 వరకు పొడిగిస్తూ కాట న్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఉత్తర్వులు జారీ చేసింది.

# స్వావలంబనతోనే అభివృద్ధి సాధ్యం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి21(ప్రజాజ్యోతి): భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే స్వావలంబన సాధించడం అవసరమని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దీనికోసం సెమీకండక్టర్ చిప్‌ల తయారీ సామర్థ్యాన్ని కలిగి ఉండటం ఎంతో ముఖ్యమని తెలిపారు. హెచ్‌సీఎల్ గ్రూప్, ఫాక్స్‌కాన్ కలిసి ఉత్తర్‌ప్రదేశ్‌లోని జేవర్‌లో ఏర్పాటు చేయనున్న సెమీకండక్టర్ పరిశ్రమకు ప్రధాని మోదీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. 'వికసిత భారతానికి 'మేడ్ ఇన్ ఇండియా' చిప్‌లు ఎంతో ముఖ్యం. కరోనా సమయంలో చిప్‌ల సరఫరా వ్యవస్థ దెబ్బతినడంతో.. అనేక ఆర్థిక వ్యవస్థల అభివృద్ధి నిలిచిపోయింది.

# అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు

మొదటిపేజీ తరువాయి..

వైట్‌హౌస్ వెల్లడించింది. ఇవి 150 రోజుల పాటు అమల్లో ఉంటాయని తెలిపింది.అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు విధించేందుకు ఓవల్ ఆఫీస్ నుంచి సంతకం చేయడం తనకు చాలా గౌరవంగా ఉందని ట్రూత్ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇవి దాదాపు వెంటనే అమల్లోకి వస్తాయని తెలిపారు. ఈ విషయంపై అందిరికి ధన్యవాదాలు అని రాసుకొచ్చారు. చట్టపరమైన మరో అధికారాన్ని అమలు చేసే వరకు ఈ కొత్త సుంకం అమల్లో ఉంటుందని వైట్ హౌస్ అధికారి ఒకరు పేర్కొన్నారు. వాణిజ్య భాగస్వాములు అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందాలు ప్రకారం టారిఫ్‌లు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. భారత్ 10 శాతం టారిఫ్ చెల్లించాలా? అలాగే ఇది గతంలో ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకానమీక్ పవర్ యాక్ట్(ఐఈఈపీఏ) కింద విధించిన టారిఫ్‌లను భర్తీ చేస్తారా అని ప్రశ్నకు వైట్‌హౌస్ అధికారి ఈ మేరకు స్పందించారు. ఈ 10 శాతం గ్లోబల్ టారిఫ్ అనేది అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేపట్టిన రక్షణాత్మక వాణిజ్య విధానంలో భాగమని పేర్కొన్నారు. చెల్లింపుల సమతుల్యత లోటును తగ్గించడం, అన్యాయ వాణిజ్య విధానాలను పరిష్కరించే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. మరోవైపు రష్యా నుంచి దిగుమతి చేసుకుంటున్న చమురు కొనుగోళ్లను భారత్ తన అభ్యర్థన మేరకు గణనీయంగా తగ్గించిందని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. భారత్‌తో తనకు అద్భుతమైన సంబంధం ఉందని తెలిపారు. వైట్‌హౌస్‌లో అమెరికా సుప్రీంకోర్టు తను విధించిన టారిఫ్‌లను రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక భారత్‌తో ట్రేడ్ డీల్ కొనసాగుతుందని ట్రంప్ స్పష్టం చేశారు. పరస్పర టారిఫ్‌లను 18 శాతానికి తగ్గించిన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు కొత్త చట్టపరమైన మార్గాల ద్వారా కొనసాగుతాయని సంకేతాలు ఇచ్చారు.

ఇదిలా ఉండగా, సుంకాలతో భారత్-పాక్ యుద్ధాన్ని పరిష్కరించినట్లు డొనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటించారు. 'నేను పరిష్కరించిన 8 యుద్ధాల్లో 5 యుద్ధాలను టారిఫ్‌ల ద్వారా ముగించాను. మీకు నచ్చినా, నచ్చకపోయినా నేను 8 యుద్ధాలను ముగించాను. అందులో భారత్-పాకిస్థాన్ వంటి అణు యుద్ధానికి దారితీసే పెద్ద వివాదాలు కూడా ఉన్నాయి. గురువారం జరిగిన పీస్ బోర్డ్ సమావేశంలో పాకిస్థాన్



ప్రధానమంత్రి మాట్లాడుతూ, అధ్యక్షుడు ట్రంప్ జోక్యం వల్ల 3.5 కోట్ల ప్రాణాలు కాపాడారని అన్నారు. వారు చాలా ప్రమాదకర చర్యలకు సిద్ధమవుతున్నారు' అని ట్రంప్ వ్యాఖ్యానించారు.భారత్-పాక్ ఘర్షణ సమయంలో 10 యుద్ధవిమానాలు కూల్చివేసినట్లు ట్రంప్ తెలిపారు. గురువారం 11 విమానాలు కూల్చివేశారని చెప్పిన ఆయన, ఇప్పుడు సంఖ్యను 10కి తగ్గించారు. ఆ యుద్ధం అణు యుద్ధానికి దారితీసేలా సాగుతోందని అన్నారు. దానిని టారిఫ్‌ల ద్వారానే ఆపినట్లు చెప్పారు. ఇరు దేశాలకు యుద్ధం చేయాలనుకుంటే చేయండని, కానీ అమెరికాతో వ్యాపారం చేయలేరు తేల్చి చెప్పాను. ప్రతి దేశంపై 200 శాతం టారిఫ్ విధిస్తాను హెచ్చరించాను. దీంతో ఇరుదేశాలు ఫోన్ చేసి విరమణ ఒప్పందానికి వచ్చినట్లు చెప్పారని ట్రంప్ పేర్కొన్నారు.

మరోవైపు తన పన్నుల విధింపు అధికారాన్ని కట్టడి చేస్తూ అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు. శ్వేతసౌధంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన న్యాయవ్యవస్థపై ధ్వజమెత్తారు. ఈ తీర్పు దేశానికి తీరని అవమానమని, కొందరు న్యాయమూర్తులకు దేశం కోసం సరైన నిర్ణయం తీసుకునే ధైర్యం లేదని విమర్శించారు. అంతటితో ఆగకుండా, ఈ తీర్పు వెనుక 'విదేశీ ప్రయోజనాలు' ఉన్నాయని, న్యాయమూర్తులు బయటి వ్యక్తుల ప్రభావానికి లోనయ్యారని సంచలన ఆరోపణలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పు తనను ఆపలేదని ట్రంప్ స్పష్టం చేశారు. పాత చట్టం కింద వేసిన పన్నులను కోర్టు కొట్టివేస్తే, తక్షణమే 'సెక్షన్ 122' కింద 10 శాతం గ్లోబల్ టారిఫ్ విధిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. "నేను ఎంత పన్ను వేయాలనుకుంటే అంత వేస్తాను. పాత చట్టాల కంటే ఇప్పుడు మా దగ్గర ఉ న్నవి చాలా శక్తిమంతమైనవి. అవసరమైతే ఏ దేశంపైనైనా వాణిజ్య దిగ్బంధం విధిస్తాను, ఇతర దేశాల వాణిజ్యాన్ని దెబ్బతీసే అధికారం నాకుంది" అంటూ ఆయన తన దూకుడును ప్రదర్శించారు. సుంకాల విధింపు వల్ల అమెరికాలో పరిశ్రమలు కళకళలాడుతున్నాయని ట్రంప్ చెప్పుకొచ్చారు. జార్జియాలోని ఒక స్టీల్ ప్లాంట్ యజమాని తనను కలిసి "సార్, మిమ్మల్ని ముద్దు పెట్టుకోవాలని ఉ ంది" అని అన్నారని ఆయన గుర్తు చేసుకున్నారు. విదేశీ వస్తువుల దిగుమతి ఆగిపోవడంతో అమెరికాలో నిరుద్యోగం తగ్గిందని, స్టాక్ మార్కెట్ 50 వేల మార్కును దాటిందని ఆయన గర్వంగా ప్రకటించారు. సుప్రీంకోర్టు తీర్పుతో గతంలో వసూలు చేసిన సుమారు 175 బిలియన్ డాలర్ల పన్ను ఆదాయం ఇప్పుడు అనిశ్చితిలో పడింది. ఆ డబ్బును వెనక్కి ఇవ్వాల్సి ఉంటుందా? అన్న ప్రశ్నకు.. "కోర్టు ఆ విషయం గురించి చర్చించలేదు, దీనిపై మరో ఐదేళ్ల పాటు కోర్టులో పోరాటం సాగుతుంది" అని ట్రంప్ దాటవేశారు.

# 1,100 ఫైల్స్ దగ్ధం ..

మొదటిపేజీ తరువాయి..

తాజాగా ఈ ఫైల్స్‌లోని డేటా రికవరీ చేయడం కష్టమని ప్రత్యేక బృందం తేల్చి చెప్పింది. ఈ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో వివిధ కేసుల దర్యాప్తులో ఎఫ్ఎస్ఎల్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇందులో వెంట్రుకలు, ఎలక్ట్రానిక్ డివైజ్‌ల విశ్లేషణ, రక్తం, వేలిముద్రలు, బుల్లెట్లు, లేదా డీఎన్ఏ నమూనాలు, ఆయుధాలు, డాక్యుమెంట్లు ఫోర్జరీ జరిగాయా లేదా ప్రతీది ఇతర అన్ని ఆధారాలను ల్యాబ్ లోనే పరిశీలించి నివేదికలు సిద్ధం చేస్తారు. ఈ ఆధారాలు ఎన్నో కోర్టు తీర్పుల్లో కీలకంగా ఉంటాయి. కానీ ఈ ప్రమాద ప్రభావం వల్ల కేసుల దర్యాప్తుపై ఎంత వరకు పడనుందనేది ఆందోళనకరమైన విషయం.

# ఢిల్లీ నుంచి మీరట్‌కు కేవలం 58 నిమిషాల్లోనే

**అందుబాటులోకి ఢిల్లీ-మీరట్ నమో భారత్ కారిడార్**

**కారిడార్‌ను జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి): ఢిల్లీ, పశ్చిమ ఉత్తరప్రదేశ్ మధ్య ప్రయాణాన్ని సులభతరం చేస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం మీరట్‌లో పర్యటించి సుమారు రూ.12,930 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ పర్యటనలో భాగంగా 82 కిలోమీటర్ల



పొడవైన ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ 'నమో భారత్' రీజనల్ రాపిడ్ ట్రాన్సిట్ ని స్ట వ ర్కా రి డా ర్ న ు పూర్తిస్థాయిలో జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ 'మీరట్ మెట్రో' సేవలను కూడా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం శతాబ్ది నగర్ స్టేషన్ నుంచి మీరట్ సౌత్ స్టేషన్ వరకు మెట్రోలో ప్రయాణించారు. తాజా ప్రారంభోత్సవంతో ఢిల్లీలోని సారాయ్ కాలే ఖాన్ నుంచి మీరట్‌లోని మోదీపురం వరకు ప్రయాణ సమయం కేవలం 58 నిమిషాలకు తగ్గనుంది. ఇంతకుముందు ఈ ప్రయాణానికి దాదాపు మూడు గంటల సమయం పట్టేది. గంటకు 120 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే మీరట్ మెట్రో, దేశంలోనే అత్యంత వేగవంతమైన మెట్రో వ్యవస్థగా నిలవనుంది. మరో విశేషమేమిటంటే, ఒకే రైల్వే ట్రాక్‌పై రీజనల్ రైలు (నమో భారత్), లోకల్ మెట్రో (మీరట్ మెట్రో) నడవడం దేశంలో ఇదే తొలిసారి. ఈ కొత్త విధానం పట్టణ రవాణా వ్యవస్థలో ఒక మైలురాయిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రద్దీ తగ్గడంతో పాటు పర్యావరణ హితమైన రవాణాకు మార్గం సుగమం అవుతుందని ప్రభుత్వం తెలిపింది.

# యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలు

యాదగిరిగుట్ట,ఫిబ్రవరి21(ప్రజాజ్యోతి): శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. 11 రోజుల పాటు జరిగే ఉ త్సవాల్లో భాగంగా నాలుగో రోజు శనివారం ఉదయం వటపత్రశాయి అలంకారంలో లక్ష్మీనరసింహస్వామి దర్శనమిచ్చారు. రాత్రి హంస వాహనంపై స్వామివారు ఊరేగారు. బ్రహ్మోత్సవాలు, వారాంతం కావడంతో యాదగిరిగుట్టకు భారీగా భక్తులు తరలివచ్చారు. కాగా, లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ఈ నెల 28 వ తేదీ వరకు జరుగనున్నాయి. 24న స్వామివారి ఎదుర్కోలు, 25న తిరుకల్యాణం, 28న అష్టోత్తర శతఘటాభిషేకం నిర్వహించి ఉత్సవాలకు ముగింపు పలుకనున్నారు. ఉత్సవాల సందర్భంగా నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, సుదర్శన నారసింహ హోమం, జోడు సేవలు, ఏకాదశి లక్ష పుష్పార్చనలను అధికారు రద్దు చేశారు.

# మహిళల ఆర్థిక సాధికారతే తెలంగాణ ప్రగతి

**జాతీయ ఆర్థిక సాక్షరత సదస్సులో మంత్రి సీతక్క**

హైదరాబాద్,ఫిబ్రవరి21(ప్రజాజ్యోతి): మహిళల ఆర్థిక సాధికారతే తెలంగాణ ప్రగతి అని మంత్రి సీతక్క అన్నారు. వారిని ఆర్థికంగా స్థితిమంతులుగా చేయడానికి ఇందిరా మహిళా శక్తి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. జాతీయ ఆర్థిక సాక్షరత సదస్సులో మహిళా సాధికారతలో తెలంగాణ సాధించిన ఆర్థిక ప్రగతిని ఆవిష్కరించారు. 46.68 లక్షల మంది మహిళలు 4.37 లక్షల స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా ఎదుగుతున్నారని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళా సా ధికారతకు పెద్దపీట వేస్తోందని చెప్పారు. గడిచిన రెండేండ్లలో మహిళా సంఘాలకు రూ.35.435 కోట్ల బ్యాంకింగ్ రుణాల మంజూరు చేశామన్నారు.ఇందిరా మహిళా శక్తితో 2.05 లక్షల సూక్ష్మ వ్యాపారాలను మహిళా సంఘాలు స్థాపించాయని చెప్పారు. సమ్మక్క, సారలమ్మ జాతరలో ప్రభుత్వ ప్రోత్సాహంతో మహిళా సంఘాలకు రూ.3.5 కోట్లు లాభాలు వచ్చాయన్నారు. వారికి స్థిరమైన ఆదాయం కల్పించేందుకు ఆర్టీసీ అ÷-దదె బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ ఎ÷-లాంట్లు మహిళా సంఘాలతో ఏర్పాటు చేయిస్తున్నామని తెలిపారు. జీడీపీలో మన దేశ మహిళల భాగస్వా మ్యం 18 శాతమే నమోదైందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే అభివృద్ధి చెందిన దేశాల్లో ఇది 40 శాతంగా ఉ ందన్నారు. మంత్రి సీతక్క ప్రసంగాన్ని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రశంసించారు.

# ట్రైన్ ఎక్కుతూ కిందపడ్డ ప్రయాణికుడు

హైదరాబాద్,ఫిబ్రవరి21(ప్రజాజ్యోతి): సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో శనివారం విషాద ఘటన చోటుచేసుకుంది. ట్రైన్ ఎక్కే సమయంలో ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడిన వ్యక్తి.. తీవ్ర గాయాలతో మృతిచెందాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపగా, రైల్వే ప్రయాణికుల్లో భయాందోళనలు కలిగించింది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు.

# మండలిలో ఫొటోలతో శ్రీవారికి అపచారం

- లడడూలో వాడింది నెయ్యే కాదని సిట్ చెప్పింది
- లడ్డూ గురించి మాట్లాడితే హెరిటేజ్‌ను ముందుకు తెచ్చారు
- తప్పు చేసిన ఎవ్వరినీ వదలబోనన్న సిఎం చంద్రబాబు
- పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నాం
- పాతవస్తువులు ఇస్తే నిత్యాసవర వస్తువులు ఇస్తున్నాం
- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం కూడా బాధ్యతే
- స్వచ్ఛాంద్ర-స్వర్ణాంధ్రతో చెత్త ఏరివేత చేపట్టాం
- వినుకొండ సభలో సిఎం చంద్రబాబు వెల్లడి




పల్నాడు,ఫిబ్రవరి21: చెప్పులు వేసుకుని వేంకటేశ్వరస్వామి ఫొటోలను మండలిలో వైకాపా సభ్యులు విసిరేశారని సిఎం చంద్రబాబు మండిపడ్డారు. శ్రీవారి విషయం బయట మాట్లాడకూడదని రెండు రోజులుగా ఆగానన్నారు. వేంకటేశ్వరస్వామి స్వయంగా తనను కాపాడారని.. వేంకటేశ్వరస్వామిని అపవిత్రం చేస్తే ఊరుకోనని హెచ్చరించారు. ఏపీ శాసనమండలిలో వేంకటేశ్వర స్వామి ఫొటోలతో వైసీపీ సభ్యులు చేసిన నిరసనలపై సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ అంశంపై వినుకొండ సభలో సీఎం మాట్లాడుతూ.. శ్రీవారి లడ్డూను అపవిత్రం చేశారని చెబితే హెరిటేజ్‌ను తెరపైకి తీసుకొచ్చారన్నారు. 'నేను ప్రాణం పోయినా తప్పు చేయను' అని స్పష్టం చేశారు. లడ్డూ ప్రసాదానికి వాడింది నెయ్యే కాదని సిట్ చెప్పిందన్నారు. తప్పు చేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారన్గి ÷ర్ అయ్యారు. తప్పును పక్క వాళ్లపై నెట్టే నీచులు కూడా ఉ న్నారన్నారు. అలాంటి కరుడుగట్టిన నేరస్థుడితో రాజకీయం చేయాలా అని విమర్శించారు. తాను కూడా జైలుకు వెళ్తానని ఊహించలేదని.. నోటీసు ఇస్తే సమాధానం చెప్పేవాడినని సీఎం చంద్రబాబు అన్నారు. 'నా ప్రాణం పోయినా పరవాలేదు... రాష్ట్రం కోసం పోరాడతాను' అని చెప్పుకొచ్చారు. చాలా మంది తాను జైల్లో నుంచి ప్రాణాలతో బయటకురారని అనుకున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కొందరు అధికారంలో ఉ న్నా, ప్రతిపక్షంలో ఉన్నా బూతులు మట్లాడుతున్నారని.. రెచ్చగొట్టే పనులు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. డ్రగ్స్ మత్తులో ఆడబిడ్డల జోలికొస్తే వారికదే చివరిరోజు అని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వివేకా హత్యను గుండె పోటు అని నమ్మించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. నారాసుర రక్త చరిత్ర అంటూ తనపై నెపం నెట్టారని.. వివేకా హత్య చుట్టూ నాటకాల రాయుడు నాటకాలు ఆడారంటూ ముఖ్యమంత్రి విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో జరుగుతున్న ఏఐ సదస్సులో కాంగ్రెస్ తీరు ఆవేదన కలిగించిందన్నారు. కాంగ్రెస్ తీరు దేశానికి మంచిది కాదన్నారు. దేశానికి, రాష్ట్రానికి ఎవరు మంచి చేస్తున్నారో ప్రజలు గమనించాలని తెలిపారు. దేశానికి మేలు చేసే కార్యక్రమాలకు అండగా నిలవాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు గ్రామీణ ప్రాంతాల్లో మార్చి 31 నాటికి చెత్త సేకరించే బాధ్యత ప్రభుత్వానిదని సీఎం చంద్రబాబు అన్నారు. మండలానికి ఒక స్వచ్ఛరథం ఏర్పాటు చేస్తున్నామని, వారానికి ఒకసారి గ్రామానికి స్వచ్ఛరథం వస్తుందని చెప్పారు. పల్నాడు జిల్లా వినుకొండలో నిర్వహించిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. స్వచ్ఛరథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలను అందజేశారు. ప్రజావేదిక వద్ద స్టాళ్లను పరిశీలించారు. స్వచ్ఛ రథం వచ్చినప్పుడు పాత వస్తువులు ఇస్తే బదులుగా నిత్యావసరాలు ఇస్తారు. పరిసరాల పరిశుభ్రతతోపాటు మీకు ఆదాయం వస్తుందని చంద్రబాబు అన్నారు. సరిసరాల పరిశుభ్రతతోనే మన ఆరోగ్యం పదిలంగా ఉ ంటుందన్నారు. పరిశుభ్రత కోసం మనమంతా కంకణబద్ధులం కావాలన్నారు. 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని 2025 జనవరిలో ప్రారంభించాను. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమాలు సాగుతున్నాయి. పచ్చదనం- పరిశు భ్రత, నీరు-మీరుతో ప్రజల వద్దకు వస్తున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉ ంటే ఆరోగ్యంగా ఉంటాం. నేను సీఎంగా వచ్చేనాటికి 108 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. దానిని క్రమంగా తొలగిస్తున్నాం. వర్షాలు పడినప్పుడు భూగర్భ జలాలు కలుషితమయ్యే పరిస్థితి ఏర్పడింది. కలుషిత నీళ్లు తాగితే డయేరియా వంటి అనేక సమస్యలు వస్తాయి. ప్రజలకు స్వచ్ఛమైన నీరు ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టాం అని వివరించారు.

ప్రతి నెల మూడో శనివారం ఎక్కడ ఉ న్నా కార్యక్రమానికి హాజరవుతున్నా. మున్సిపాలిటీల్లో ఇంటింటికి వెళ్లి చెత్తను వంద శాతం సేకరిస్తున్నారు. మార్చి 31 నాటికి గ్రామీణ ప్రాంతాల్లోనూ చెత్త సేకరించే బాధ్యత ప్రభుత్వానిది. రాబోయే రోజుల్లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అనేక మార్పులు తీసుకొస్తుంది. ఇప్పటికే 'సూపర్ సిక్స్' హిట్ అయ్యింది. 'పేదల సేవలో' కార్యక్రమం కింద మొదటి తేదీనే ఇంటింటికి వస్తున్నాం. ఎంతమంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం కింద డబ్బులు ఇస్తున్నాం.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967